www.velthuru.com RNI TEL TEL/ 2019 / 78609 గురువారం

# వెలుతురు

తెలుగు దిన పత్రిక

రంగారెడ్డి। 14, మార్చి 2024

సంపుటి: 5 సంచిక: 294, పేజీలు: 12, వెల: రూ.5/-

బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు
కావలెను
తెలంగాణ రాష్ట్రంలో వెలుతురు తెలుగు దిన పత్రిక,
యందు పని చేయుటకు బ్యూరోలు,
స్టాఫ్ రిపోర్టర్లు కావలెను
86398 40328
రంగారెడ్డి, వికారబాద్, మేడ్చల్, హైదరాబాద్, నల్లగొండ,
సూర్యపేట, యాదాద్రి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట.
జిల్లా కేంద్రాల్లో ఉండి పనిచేసేవారికి ప్రాధాన్యత

## వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య

# చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్..!

- మరో రెండు సీట్లకు కెసిఆర్ అభ్యర్థుల ప్రకటన
- చేవెళ్ల నుంచి కాసాని జ్ఞానేశ్వర్‌కు అవకాశం
- వరంగల్ స్థానంలో కడియం తనయ డాక్టర్ కావ్యకు ఛాన్స్
- పార్టీ ముఖ్యనేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్న అధినేత





**హైదరాబాద్,మార్చి13(వెలుతురు):** వచ్చే లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మరో రెండు లోక్‌సభ స్థానాలకు అభ్యర్థులను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్యను, చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ పేర్లను ప్రకటించారు. బీఆర్ఎస్ ముఖ్య నేతలు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులతో చర్చించి వారి అభిప్రాయాలకు అనుగుణంగా కేసీఆర్ అభ్యర్థులను ఎంపిక చేశారు. తొలి జాబితాలో బీఆర్ఎస్ పార్టీ నలుగురు అభ్యర్థులను ప్రకటించింది. ఖమ్మం లోక్‌సభ స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ, బీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వర్‌రావు, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్) స్థానం నుంచి సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవిత, కరీంనగర్ నుంచి మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్, పెద్దపల్లి (ఎస్సీ రిజర్వ్) స్థానం నుంచి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను ఇప్పటికే ఖరారుచేశారు. లోక్‌సభ ఎన్నికల కార్యాచరణపై భారాస అధినేత కేసీఆర్ కసరత్తు చేస్తున్నారు. వరంగల్ నియోజకవర్గ పరిధిలోని నేతలతో బుధవారం సమావేశమయ్యారు. ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎమ్మెల్సీ మధుసూదనాచారి తదితర నేతలు సమావేశానికి హాజరయ్యారు. ఎన్నికల్లో అనుసరించాల్సిన కార్యాచరణతో పాటు అభ్యర్థిత్వంపై

మిగతా.. 2లో

## సమాజం ఛీత్కరించినా కెసిఆర్‌కు బుద్ధిరాలే

- అబద్దాలు, అభూత కల్పనలతో మభ్యపెట్టే యత్నం
- కరీంనగర్ సభలో కెసిఆర్ పచ్చి అబద్దాలు చెప్పారు
- కేంద్రం నిధులిస్తే పక్కదారి పట్టించిన ఘనుడు
- మండిపడ్డ బిజెపి ఎంపి బండి సంజయ్



**కరీంనగర్,మార్చి13(వెలుతురు):** కేసీఆర్‌ను తెలంగాణ సమాజం ఛీత్కరించిన బుద్ధి రాలేదని బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. పచ్చి అబద్దాలు, అభూతకల్పనలతో మళ్లీ ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారని మండిపడ్డారు. కరీంనగర్ కదనభేరి సభలోకేసీఆర్ మాట్లాడిన వ్యాఖ్యలకు సంజయ్ కౌంటర్ ఇచ్చారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడారు. కేంద్రం నిధులు ఇచ్చినా బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ మ్యాచింగ్ గ్రాంట్ ఎందుకు ఇవ్వలేదని బిజెపి ఎంపి బండి సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం నిధులను కెసిఆర్ ఇతర కార్యక్రమాలకు మళ్లించారని, నిధుల మళ్లింపుపై గతంలో కేంద్రం లేఖలు రాసిందని, కేంద్రం రాసిన లేఖలకు అప్పటి ప్రభుత్వం ఎందుకు బదులివ్వలేదని బండి సంజయ్ నిలదీశారు. కరీంనగర్‌కు స్మార్ట్ సిటీ హోదా ఇచ్చిందని బిజెపి అని తెలియజేశారు. కేంద్రం మూడు సార్లు లేఖలు రాసినా కెసిఆర్ ప్రభుత్వం ఎందుకు స్పందించ లేదని అడిగారు. కేంద్రం స్మార్ట్ సిటీ ఇస్తే తామే తెచ్చామని కెసిఆర్ అబద్దాలు చెబుతున్నారని బండి సంజయ్ దుయ్యబట్టారు.

మిగతా.. 2లో



## ఆరూరి రమేశ్ ఇంటివద్ద హైడ్రామా..

- రమేశ్ మీడియా సమావేశాన్ని అడ్డగింత
- పార్టీ మారవద్దంటూ ఎర్రబెల్లి, సారయ్యల వినతి
- బలవంతంగా ఆరూరిని కారులో ఎక్కించుకుని వెళ్లిన ఎర్రబెల్లి
- పెంబర్తి వద్ద ఎర్రబెల్లి కారును అడ్డుకున్న బిజెపి కార్యకర్తలు

**హన్మకొండ,మార్చి13(వెలుతురు):** బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్ ఇంటి వద్ద హైడ్రామా చోటుచేసుకుంది. బిజెపీలో చేరేందుకు నిర్ణయించుకుని, ప్రెస్ మీట్ పెట్టిన ఆరూరిని బిఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి దయాకరరావు, ఎమ్మెల్సీ సారయ్య తమ కారులో ఎక్కించుకుని తీసుకువెళ్లిపోవడంతో ఆరూరి అనుచరులు నిశ్చేష్టులయ్యారు. ఆరూరి బిజెపీలో చేరతారని కొంతకాలంగా వార్తలు వెలువడుతున్నాయి. వీటిని నిజం చేస్తూ మంగళవారం ఆయన హైదరాబాద్ లో అమిత్ షాను కలుసుకుని, పార్టీలో చేరేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈమేరకు తాను పార్టీలో చేరుతున్న విషయాన్ని మీడియాకు చెప్పేందుకు బుధవారం ఉదయం విలేఖరులను ఆహ్వానించారు. మరికాసేపట్లో సమావేశం మొదలవుతుందనగా, బిఆర్ఎస్ నేతలు ఎర్రబెల్లి, సారయ్య రంగంలోకి దిగారు. పార్టీలోనే ఉండాలంటూ ఆరూరికి నచ్చజెప్పేం దుకు ప్రయత్నించారు. ఆరూరి ససేమిరా అనడంతో ఆయనను తమతోపాటు తీసుకువెళ్లేందుకు ప్రయత్నించారు. దీంతో ఆరూరి అనుచరులు వారి కారుకు అడ్డంపడ్డారు. కొంతసేపు ఇరువర్గాల మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. ఇరువైపులా పోటాపోటీ నినాదాలు కొనసాగాయి. చివరకు ఆరూరితో సహా ఎర్రబెల్లి, సారయ్య సంఘటన స్థలంనుంచి నిష్క్రమించారు. ఆరూరిని జనగామలో ఉన్న హరీశ్ రావు వద్దకు తీసుకువెళ్తున్నట్లు తెలుస్తోంది. పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఆరూరిని బుజ్జగించి పార్టీలోనే కొనసాగించే బాధ్యతను హరీశ్ రావు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జనగామ జిల్లా పెంబర్తి దగ్గర ఉద్రిక్తత నెలకొంది. ఆరూరి రమేష్ ను ఎర్రబెల్లి హైదరాబాద్‌కు తీసుకెళ్తుండగా వాహనాన్ని బీజేపీ కార్యకర్తలు అడ్డుకున్నారు. కారులోంచి ఆరూరిని లాగేందుకు ప్రయత్నించారు. దీంతో బీజేపీ, బీఆర్ఎస్ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. ఈ తోపులాటలో ఆరూరి రమేష్ చొక్కా చినిగిపోయింది. ఇరు పార్టీల కార్యకర్తలు పోటాపోటీ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డితో ఆరూరి రమేశ్ ఫోన్లో మాట్లాడారు. తనను ఎవరూ బలవంతంగా తీసుకెళ్లడు లేదని..

మిగతా.. 2లో

## దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో


# కాంగ్రెస్ విఫలం

- సెమీ కండక్టర్ తయారీ పరిశ్రమ ఏర్పాటులో జాప్యం
- రానున్న రోజుల్లో అగ్రగామిగా నిలవనున్న భారత్
- సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ శంకుస్థాపన

**న్యూఢిల్లీ,మార్చి13(వెలుతురు):** దేశ భవిష్యత్తు అవసరాలు, ప్రాధాన్యాలను గుర్తించడంలో

మిగతా.. 2లో








## ఇకనుంచి వాహన రిజిస్ట్రేషన్‌లలో టిజి

### కేంద్ర ఉపరితల రవాణాశాఖ నోటిఫికేషన్ జారీ

**న్యూఢిల్లీ,మార్చి13(వెలుతురు):** వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్ లపై తెలంగాణ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీకి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది.

తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వం ÷ూ పేరును ÷ఉగా మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయించార. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని.. కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్‌ను టిఎస్ నుంచి 'టిజిగా మార్పుచేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ మంగళవారం రాత్రి విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు సైతం ఇదే తరహాలో మార్పులు జరిగాయి. అప్పటివరకూ ఉన్న ఏపీ రిజిస్ట్రేషన్లను యథావిధిగా కొనసాగిస్తామని అప్పటి ప్రభుత్వం స్పష్టం చేసింది. రాష్ట్ర విభజన అనంతరం ఏపీ నెంబర్ ప్లేట్స్ తోనే 30 లక్షల వాహనాలు ఉన్నాయని అధికారులు తెలిపారు. వాహనదారులపై భారం పడకుండా రవాణాశాఖ ఆ విధంగా వ్యవహరించింది. తెలంగాణలో ఇప్పటికే 1.50 కోట్లకు పైగా వాహనాలు ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రోజుకు 10 వేల కొత్త వాహనాలు రిజిస్ట్రేషన్ జరుగుతున్నాయి. ఇప్పటివరకూ టీఎస్ పేరిట రిజిస్ట్రేషన్ జరగగా.. ఇకనుంచి కొత్తగా రిజిస్ట్రేషన్ అయ్యే వాహనాల నెంబర్ ప్లేట్లపై 'టిజి'గా మార్చనున్నారు. ఈ మేరకు రాష్ట్ర రవాణా శాఖ గైడ్ లైన్స్ సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. వాహన రిజిస్ట్రేషన్లో టిఎస్ బదులు టిజి ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# విపరీతంగా ఎండలు...

- పంటచేలకు నీరు అందక ఆందోళన
- నాటి కరెంట్ వైఫల్యాలను పక్కన పెట్టిన కెసిఆర్
- అదేపనిగా విమర్శలు చేసి అభాసుపాలు

**హైదరాబాద్,మార్చి13(వెలుతురు):** ఈ యేడు వేసవి ఎండలు విపరీతంగానే ఉంటాయని అంటున్నారు. వేసవి ఎండ, ఉక్కపోతతో జనం అల్లాడడం ఖాయమని తాజా ఎండలు చెబుతున్నాయి. ఏటా రాష్ట్రంలోనే అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యుత్ వినియోగం భారీగా ఉంటుంది. అన్ని వర్గాల ప్రజలు వేసవి ఉపశమనం కోసం అనేక రకాల గృహోపకరాలను వినియోగిస్తుంటారు. ఈ నేపథ్యం లో విద్యుత్ చార్జీల భారీగానే ఉండనుంది. తాజా అంచనాల ప్రకారం కనీసం 10శాతం ఛార్జీలు ఒక్కో ఇంటిపై పడనున్నాయి. దారిద్ర్య రేఖకు దిగువనున్న కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. వ్యవసాయ రంగానికి 24గంటలు ఉచితంగా విద్యుత్‌ను అందజేస్తున్నారు. ఒక్కో కుటుంబం ప్రస్తుతం సగటున ప్రతి ఇంటికి రూ.300ల నుంచి రూ.3వేల వరకు విద్యుత్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. వ్యవసాయ రంగానికి 24 గంటలపాటు ఉచిత విద్యుత్‌ను అందించడంతో విద్యుత్ శాఖపై భారం పడుతోంది. ఇది గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనూ ఉన్నదే. కానీ ఇవన్నీ మరచిపోయిన మాజీ సిఎం కెసిఆర్ కరీంనగర్ వేదికగా తన వైఫల్యాన్ని కప్పిపుచ్చి కాంగ్రెస్‌పై దాడి చేశారు. మేడిగడ్డ పిల్లర్ల కుంగుబాటుపైనా చిన్నతనంగా మాట్లాడారు. తనదంతా బ్రహ్మాండమైన పాలన అని,



కాంగ్రెస్ దివాళా తీసిన పాలన అన్న చందంగా విమర్శలకు దిగారు. అయితే డిమాండ్ పెరగడంతో అనేక చోట్ల నీరు అందక పంటలు ఎండిన ఘటనలు నాడూ ఉన్నాయి. చిన్నపాటి మరమత్తులకే గంటల తరబడి విద్యుత్ సరఫరాను నిలిపివేయడం ఏమిటని ప్రశ్నించిన ఘటనలు అనేకం. వ్యవసాయ రంగానికి

మిగతా.. 2లో

## హుస్నాబాద్‌లో తాగునీటి కోసం

# రూ.5 కోట్లు

- గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందిస్తాం
- హుస్నాబాద్ పర్యటనలో మంత్రి పొన్నం వెల్లడి

**సిద్దిపేట,మార్చి13(వెలుతురు):** హుస్నాబాద్‌లో తాగునీటి కోసం రూ.5 కోట్లు కేటాయించామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హుస్నాబాద్‌లో పలు అభివృద్ధి పనులకు మంత్రి పొన్నం ప్రభాకర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పొన్నం మాట్లాడారు. గౌరవెల్లి ప్రాజెక్టును పూర్తి చేసి సాగునీరు అందించాలనేది తమ లక్ష్యమని స్పష్టం చేశారు. 90 రోజుల్లోనే ఇచ్చిన హామీలను నెరవేర్తున్న ప్రభుత్వం తమది అని పేర్కొన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినులను అడిగి వారి సమస్యలను పొన్నం అడిగి తెలుసుకోవడం జరిగింది. తమకు కాంపౌండ్ వాల్ తో పాటు, త్రాగునీరు, వీధి దీపాలు సమస్యలను ఉన్నాయని మంత్రి దృష్టికి విద్యార్థులు తీసుకొచ్చారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనం



పూర్తయినప్పటికీ కాలేజీ ఎందుకు అందులోకి షిఫ్ట్ చేయలేదని అడిగారు. రేపే కాలేజీని డిగ్రీ కాలేజీ నూతన భవనం లోకి షిఫ్ట్ చేయాలని అధికారులకు, ప్రిన్సిపల్ కి ఆదేశాలు జారీ చేశారు. నూతన భవనంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. హుస్నాబాద్ రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో అనివేటి మండపం శంఖుస్థాపన చేశారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఆలయ ప్రాంగణంలో అనివేటి మండపం శంఖుస్థాపన శిలన్యాస భూమి పూజ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

జిల్లాలోని హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు. ఇందులో భాగంగా ప్రభుత్వ గిరిజన బాలికల కళాశాల వసతి గృహాన్ని మంత్రి సందర్శించారు.

మిగతా.. 2లో

# బీజేపీ రెండో జాబితా విడుదల

- జాబితాలో 72 మందికి చోటు
- తెలంగాణ నుంచి మరో ఆరుగురికి స్థానం
- ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపి సోమం బాపూరావుకు చేయి
- మాజీ ఎంపి గోడం నగేశ్‌కు అవకాశం
- మహబూబ్‌నగర్‌లో డికె అరుణ, మెదక్‌లో రఘునందన్
- మహబూబాబాద్‌లో సీతారాం నాయక్...నల్లగొండలో సైదిరెడ్డి
- పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్
- జితేందర్ రెడ్డిని పక్కన పెట్టిన బిజెపి అధిష్టానం

**న్యూఢిల్లీ, (వెలుతురు):** బీజేపీ రెండో జాబితా విడుదలైంది. 72 మందితో కూడిన సెకండ్ లిస్టును ప్రకటించగా తెలంగాణ నుంచి ఆరుగురికి చోటు లభించింది. మెదక్ నుంచి రఘునందన్ రావు, నల్గొండ నుంచి

మిగతా.. 2లో






## వైద్యశాఖ పోస్టుల భర్తీకి

# ఆర్థిక శాఖ అనుమతి

- ఖాళీగా ఉన్న 4,356 పోస్టులకు గ్రీన్ సిగ్నల్
- కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ

**హైదరాబాద్,మార్చి13(వెలుతురు):** తెలంగాణ రాష్ట్రం వైద్య శాఖలో ఖాళీలను భర్తీకి చేయడానికి ఆర్థిక శాఖ అనుమతిస్తూ మార్చి 12న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో ఉన్న 26 ప్రభుత్వ మెడికల్ కాలేజీలలో 2021 అక్టోబరు నుంచి ఖాళీగా ఉన్న 4,356 పోస్టులను కాంట్రాక్ట్ , ఔట్ సోర్సింగ్ ప్రతిపాదికన భర్తీ చేయాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ సూచనల మేరకు ఈ నోటిఫికేషన్

మిగతా.. 2లో

## వరంగల్ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా కాసాని జ్ఞానేశ్వర్..!

మొదటిపేజీ తరువాయి..

చర్చించారు. మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్‌ను మాజీ మంత్రులు దయాకర్‌రావు, సారయ్య.. కేసీఆర్ నివాసానికి తీసుకొచ్చారు. అభ్యర్థి ఎంపికను కేసీఆర్ నిర్ణయానికే నేతలు వదిలిపెట్టినట్లు తెలుస్తోంది. అందరితో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటానని అధినేత వారితో చెప్పినట్లు సమాచారం. వరంగల్ ఎంపీగా పోటీ చేసేందుకు ఆరూరి రమేశ్ విముఖత చూపినట్లు తెలుస్తోంది. అభ్యర్థి ఎవరైనా గెలిపించుకుంటామని ఆయన స్పష్టం చేశారు. అనవసర నిర్ణయాలతో భవిష్యత్ పాడు చేసుకోవద్దని రమేశ్‌కు కేసీఆర్ సూచించినట్లు సమాచారం. అవకాశమిస్తే మరోసారి పోటీ చేస్తానని ఎంపీ పసునూరి దయాకర్ వెల్లడించారు. మరోవైపు పొత్తులకు సంబంధించి కేసీఆర్‌తో బీఎస్పీ నేతలు సమావేశమయ్యారు. ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, ఎంపీ రాంజీ గౌతమ్ భేటీ అయ్యారు. లోక్‌సభ ఎన్నికల్లో పొత్తు, సీట్ల సర్దుబాటుపై నేతలు చర్చిస్తున్నారు. మాయావతి రాయబారిగా చర్చల్లో రాంజీగౌతమ్ పాల్గొన్నారు.

## బీజేపీ రెండో జాబితా విడుదల

మొదటిపేజీ తరువాయి..

సైదిరెడ్డి, పెద్దపల్లి నుంచి గోమాస శ్రీనివాస్, ఆదిలాబాద్ నుంచి గోడం నగేశ్, మహబూబాబాద్ సీతారం నాయక్, మహబూబ్ నగర్ నుంచి డీకే ఆరుణ పేర్లను బీజేపీ ప్రకటించింది. ఇప్పటికే ఫస్ట్ లిస్టులో 9 సీట్లకు అభ్యర్థులను ప్రకటించిన బీజేపీ తాజా జాబితాతో తెలంగాణలో మొత్తం 15 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. వరంగల్, ఖమ్మం స్థానాలను పెండింగ్ లో పెట్టింది. వరంగల్ నుంచి ఆరూరి రమేష్ పేరు ఖరారు అయినప్పటికీ చివరి నిమిషంలో ఆయన కేసీఆర్ తో భేటీ అయ్యారు. ఇక ఖమ్మం నుంచి జలగం వెంకట్రావ్ పేరును పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఆదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావు, మహబూబ్ నగర్ సీటు ఆశించిన జితేందర్ రెడ్డిలకు అధిష్టానం బిగ్ షాకిచ్చింది. మొత్తం 10 రాష్ట్రాలతో పాటు దాద్రా నగర్ హవేలికి సంబంధించిన అభ్యర్థులనూ బీజేపీ ప్రకటించింది. ఢిల్లీ(2), గుజరాత్(7), హరియాణా(6), హిమాచల్ ప్రదేశ్(2), కర్ణాటక(20), మధ్యప్రదేశ్(5), మహారాష్ట్ర(20), త్రిపుర(1), ఉత్తరాఖండ్(2), దాద్రా నగర్ హవేలి(1) స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. బీజేపీ ఇప్పటికే ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల తొలి జాబితాని విడుదల చేసిన విషయం తెలిసిందే. మొత్తం 195 మంది అభ్యర్థులతో కూడిన ఆ తొలి జాబితాలో తెలంగాణ నుంచి మొత్తం 9 మంది చోటు సంపాదించారు. ఇప్పుడు తాజాగా ఆ పార్టీ 72 మంది అభ్యర్థులతో కూడిన రెండో జాబితాని విడుదల చేసింది. ఇందులో ఆరుగురు తెలంగాణ అభ్యర్థులు స్థానం దక్కించుకున్నారు. ఆదిలాబాద్‌లో సిట్టింగ్ ఎంపిని కాదని బిఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన మాజీ ఎంపి గోడం నగేశ్‌కు స్థానం కల్పించారు. అలాగే మహబూబాబాద్‌లో కూడా మాజీ ఎంపి సీతారాం నాయక్ ఇటీవలే బిజెపిలో చేరగా ఆయనకు కూడా టిక్కెట్ కేటాయించారు. నల్లగొండలో మాజీ ఎమ్మెల్యే శానం సైదిరెడ్డికి టిక్కెట్ ఇవ్వడం గమనార్హం. ఇతర పార్టీల నుంచి వచ్చి చేరిన వారికే టిక్కెట్లు కేటాయించారు. అందరూ ఊహించినట్లుగానే మెదక్ ఎంపి సీటును రఘునందన్ రావుకు కేటాయించారు. ఇప్పటికే మల్కాజిగిరి స్థానాన్ని ఈటెల రాజేందర్‌కు కేటాయించారు.

## వైద్యశాఖ పోస్టుల భర్తీకి ఆర్థిక శాఖ అనుమతి

మొదటిపేజీ తరువాయి..

విడుదల కానుంది. జిల్లాకో మెడికల్ కళాశాల ఏర్పాటు చేశాక.. వాటిలో బోధనా సిబ్బందిని నిమించేందుకు రాష్ట్రం వైద్య ఆరోగ్య శాఖ సిద్ధమైంది. మెడికల్ కాలేజ్ ల్లోని ప్రొఫెసర్లు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, సీనియర్ రెసిడెండ్లు అన్ని కలిపి 4,356 పోస్టులకు త్వరలో భర్తీ చేయనున్నారు. 3,155 పోస్టులు కాంట్రాక్ట్, 1,201 మందిని గౌరవ వేతనంతో భర్తీ చేసేందుకు అనుమతులిచ్చినట్లు ఆర్థికశాఖ ప్రత్యేక కార్యదర్శి తెలిపారు. అందులో ప్రొఫెసర్ పోస్టులు 498, అసోసియేట్ ప్రొఫెసర్ 786, అసిస్టెంట్ ప్రొఫెసర్ 1,459, ట్యూటర్లు 412, సీనియర్ రెసిడెంట్ పోస్టులు 1,201 ఉన్నాయి. కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా సెలక్షన్ కమిటీ ద్వారా సత్వరమే నియామకాలు చేపట్టాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## హుస్నాబాద్‌లో తాగునీటి కోసం రూ.5 కోట్లు

మొదటిపేజీ తరువాయి..

విద్యార్థినులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కాంపౌండ్ వాల్‌తో పాటు, వాటర్ ఫెసిలిటీ, స్ట్రీట్ లైట్స్ సమస్యలను మంత్రి దృష్టికి విద్యార్థినులు తీసుకెళ్లారు. వెంటనే అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించాలని మంత్రి పొన్నం ఆదేశాలు జారీ చేశారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ డిగ్రీ కాలేజీ భవనం పూర్తయినప్పటికీ కాలేజీ ఎందుకు అందులోకి షిఫ్ట్ చేయలేదని ప్రశ్నించారు. అంతే కాకుండా రేపే కాలేజీని డిగ్రీ కాలేజీ నూతన భవనంలోకి షిఫ్ట్ చేయాలని అధికారులకు, ప్రిన్సిపల్‌ను ఆదేశించారు. నూతన భవనంలో ఏమైనా సమస్యలు ఉంటే పరిష్కరించాలని అధికారులకు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మనుదీప్ చౌదరి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆరూరి రమేశ్ ఇంటివద్ద హైడ్రామా..

మొదటిపేజీ తరువాయి..

వ్యక్తిగత పనిమీద వెళుతున్న మాట్లాడి వస్తానని కిషన్ రెడ్డికి రమేశ్ సమాధానం ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి ఎర్రబెల్లి దయాకర్ వాహనం ఎక్కి రమేష్ వెళ్లిపోయారు. మంగళవారం హైదరాబాద్ లో కేంద్ర హోమంత్రి అమిత్ షాను కలిసిన ఆరూరి..ఇవాళ పార్టీకీ రాజీనామా చేసేందుకు సిద్ధమై ప్రెస్ మీట్ పెట్టారు. ఈలోపు అక్కడికి చేరుకున్న ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి పార్టీలోని ఉండాలని నచ్చజెప్పేందుకు ప్రయత్నించడంతో డ్రామాకు తెరతీసారు. మాజీ మంత్రి హరీశ్ రావు ఆరూరికి ఫోన్ చేసి పార్టీలోనే ఉండాలని కోరారు. మరోవైపు అక్కడ ఉన్న బీఆర్ఎస్, బీజేపీ నేతలు పోటాపోటీగా నినాదాలు చేశారు. 2014, 2018 ఎన్నికల్లో బీఆర్ఎస్ నుంచి వర్ధన్నపేట ఎమ్మెల్యే గా గెలిచిన ఆరూరి రమేశ్ మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కేఆర్ నాగరాజు చేతిలో ఓడిపోయారు. ఉమ్మడి వరంగల్ రాజకీయాలను ప్రభావితం చేయగలిగిన ఎస్సీ నేతగా రమేశ్‌కు గుర్తింపు ఉంది. ప్రస్తుతం బీఆర్ఎస్ వరంగల్ జిల్లా పార్టీ అధ్యక్షుడిగానూ కొనసాగుతున్నారు. ఓటమి తర్వాత రాష్ట్రంలో బీఆర్ఎస్ బలహీనపడుతుండటంతో పార్టీ మారాలని నిర్ణయించుకున్నారు.

## జ్యూడిషియల్ విచారణతో కెసిఆర్ పరేషాన్

### ఏం మాట్లాడాలో తెలియడం లేదు
### మూడు పిల్లర్లు కుంగితే డ్యామ్ ఉంటుందా
### మిషన్ భగీరథ ఓ ఫెయిల్యూర్ స్టోరీ
### కెసిఆర్ తీరుపై మండిపడ్డ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**హైదరాబాద్,మార్చి13(వెలుతురు):** కాళేశ్వరం, యాదాద్రి పవర్ ప్రాజెక్టుపై పవర్ కొనుగోలుపై జ్యూడిషరీ ఎంక్వయిరీ వేయడంతో కేసీఆర్ పరేషాన్లో పడ్డారని కాంగ్రెస్ ఎమెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. మూడు పిల్లర్లు దెబ్బతింటే అయిపోయిందా అని కేసీఆర్ అంటుండు అని.. గుండె పోయిన తర్వాత మనిషి బతుకుతాడా ? అని ప్రశ్నించారు. సభకు రాకుండా టీవీ ముందుకు వస్తా అంటుండు. నిన్ను ఎవరైనా అవుతున్నారా? బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఏం మాట్లడుతుండో ఆయనకే తెలియాలని ఎమెల్సీ జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. ఖరీఫ్ సాగు నీరు అందకపోవడానికి కేసీఆరే కారణమని అన్నారు. కరువుకు కేసీఆరే కారణమని విమర్శించారు. మిషన్ భగీరథ ఫెయిల్యూర్ ప్రాజెక్టని అన్నారు. కమిషన్ల కక్కుర్తితోనే మిషన్ భగీరథ ప్రాజెక్టు తీసుకొచ్చారని ఆరోపించారు. ఆ సలహా ఇచ్చిన అధికారిని ఉరి తీయాలని తాను సభలోనే చెప్పానన్నారు. పంటలు తడి ఆరకుండా చూడాలన్నారు. నా 40 ఏళ్ల రాజకీయ జీవితంలో ఏ ప్రభుత్వమైన ఏర్పడిన 100 రోజుల్లో హామీలను అమలు చేసిన సందర్భం లేదు. బీఆర్ఎస్ 10 ఏళ్లల్లో చెయ్యలేనివి రేవంత్ రెడ్డి మూడు నెలల్లో చేసి చూపారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీజేపీ కూడా కనుమరుగవుతుంది. భాష గురించి కేసీఆరే మాట్లాడాలి. బీఆర్ఎస్ నేతలకు ఇన్ని రోజులు కేసీఆర్ మాట్లాడితే వినసొంపుగా ఉంది. ఇప్పుడు రేవంత్ రెడ్డి మాట్లాడితే సీసం పోసినట్లు ఉందా? మా పార్టీ సెంట్రల్ ఆఫీస్ ఢిల్లీ లో ఉంది. సమావేశాలకు వెల్లాల్సిన అవసరం మాకు ఉంటుంది. మహారాష్ట్ర బీఆర్ఎస్ నాయకులు హైదరాబాద్ ఎందుకు వస్తున్నారుని జీవన్ రెడ్డి నిలదీశారు.

## సమాజం ఛీత్కరించినా కెసిఆర్‌కు బుద్ధిరాలే

మొదటిపేజీ తరువాయి..

పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులే కరువయ్యారని... ఆ పార్టీలోని నేతలంతా ఇతర పార్టీలవైపు చూస్తున్నారని విమర్శించారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ నిజాయితీపరుడైతే రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూముల స్వాధీనంపై నోరెందుకు మెదపలేదని కేసీఆర్‌ను సంజయ్ ప్రశ్నించారు. కేసీఆరే పెద్ద అవినీతిపరుడంటూ సంజయ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాత అంశాలను తోడి సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కుట్ర చేస్తున్నారని ÷రైయ్యారు. భద్రాచలంలోని 7 మండలాలను ఏపీలో విలీనానికి ఓకే చెప్పిందే కేసీఆర్ అంటూ సంజయ్ ఆరోపించారు. అప్టాల్ 7 మండలాలు పోతే పోనీ... తెలంగాణ వస్తుంది కదా అన్నదే కేసీఆర్ అని అన్నారు. కరీంనగర్ కు స్మార్ట్ సిటీ నిధులు కేసీఆర్ ఇచ్చిండా?... కేంద్రం కదా మంజూరు చేసిందా అని సంజయ్ ప్రశ్నించారు. కేంద్రం స్మార్ట్ సిటీ కింద కేంద్రం రూ.196 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కింద అదనంగా రూ.196 కోట్లు ఆనాడు ఎందుకు విడుదల చేయలేదని నిలదీశారు. స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే తాను కేంద్రానికి ఫిర్యాదు చేశానని చెప్పారు.లక్ష ఓట్లతో లక్షణంగా ఓడిపోయిన చరిత్ర వినోద్ కుమార్ ది అని విమర్శించారు బండి సంజయ్. కేసీఆర్ ముఖాన్ని జనం ఛీత్కరించారు.. వినోద్ ముఖానికి ఓట్లు పడే పరిస్థితి లేదన్నారు. పార్లమెంట్ లో 106 సార్లు మాట్లాడి వినోద్ కుమార్ సాధించేదేమిటని ప్రశ్నించారు. కరీంనగర్ -వరంగల్, కరీంనగర్-జగిత్యాల, ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణకు నిధులెందుకు తీసుకురాలేదన్నారు. ఆ రోడ్ల విస్తరణ కోసం కేంద్రాన్ని ఒప్పించి దాదాపు రూ.5 వేల కోట్ల నిధులను తాను తీసుకొచ్చినని బండి తెలిపారు.

## దేశ ప్రాధాన్యాలు గుర్తించడంలో కాంగ్రెస్ విఫలం

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ప్రధాని మోదీ విమర్శించారు. అందువల్లే దేశంలో సెమీకండక్టర్ తయారీ పరిశ్రమలు నెలకొల్పడంలో జాప్యం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ రంగంలో భారత్ ప్రపంచంలోనే అగ్రగామిగా నిలుస్తుంద న్నారు. బుధవారం రూ.1.25 లక్షల కోట్లు విలువైన సెమీకండక్టర్ ప్లాంట్‌లకు ప్రధాని మోడీ వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. ఇందులోభాగంగా గుజరాత్‌లో రెండు, అస్సాంలో ఒకటి ఏర్పాటు కానున్నాయి. తొలిసారిగా 1960లో సెమీ కండక్టర్ల తయారీ కోసం భారత్ కలలు కన్నది. అప్పటినుంచి దేశాన్ని పాలించిన ప్రభుత్వాలు వాటి ప్రాధాన్యాన్ని గుర్తించలేకపోయాయి.

భవిష్యత్తు అవసరాలకు తగినట్లు పెట్టుబడులు పెట్టలేకపోవడంతో ఈ రంగంలో భారత్ చాలా వెనకబడింది. కానీ, మా ప్రభుత్వం అభివృద్ధి చెందిన దేశాలతో సమానంగా సెమీకండక్టర్ల తయారీకి సిద్ధమైంది. ప్రపంచవ్యాప్తంగా కొన్ని



దేశాలు మాత్రమే వీటిని తయారుచేస్తున్నాయి. 21వ శతాబ్దం సాంకేతికత ఆధారంగా పనిచేస్తుంది.

ఎలక్ట్రానిక్ చిప్ లేని గ్యాడెట్స్‌ను ఊహించడం కష్టం. మేడిన్ ఇన్ ఇండియా, డిజైన్ ఇన్ ఇండియా చిప్ ఎంతో దూరంలో లేదు. ఇతరులపై ఆధారపడకుండా భారత్ స్వయంసమృద్ధిగా ఎదగడంలో ఇది కీలకపాత్ర పోషిస్తుందని ప్రధాని తెలిపారు. భాజపా అధికారంలోకి వచ్చాక.. రక్షణ, బీమా, టెలికాం రంగంలో ఎఫ్‌డీఐలను ఆకర్షించేందుకు సరళతరమైన విధివిధానాలు రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. ప్రస్తుతం మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద దేశంగా నిలిచేందుకు ఇవి ఎంతో దోహదం చేశాయన్నారు.

సెమీ కండక్టర్ పరిశ్రమల ద్వారా దేశ యువత అధికంగా లబ్ది పొందుతారని తెలిపారు. ఏఐ మిషన్‌లో భాగంగా సరికొత్త ఆవిష్కరణల కోసం భారత్ పనిచేస్తోందని, సాంకేతిక అభివృద్ధితోపాటు దాన్ని అమలుచేయడంపైనా కేంద్రం దృష్టి సారించిందన్నారు.

2029 కల్లా ప్రపంచవ్యాప్తంగా సెమీకండక్టర్లు తయారుచేస్తున్న తొలి ఐదు దేశాల్లో భారత్ ఉంటుందని కేంద్ర టెలికాం, ఐటీశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. గుజరాత్‌లోని ధోలేలో జరిగిన సెమీకండక్టర్ ఎలాంట్ శంకుస్థాపన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా 2026 కల్లా తొలి దేశీయ చిప్ టాటా ఎలక్ట్రానిక్స్ లాంట్ నుంచి ఉత్పత్తి అవుతుందని వెల్లడించారు. ఈ ప్లాంట్ ద్వారా 27 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి లభిస్తుందని తెలిపారు.

## విపరీతంగా ఎండలు...

24 గంటల కరెంట్ సరఫరా చేస్తున్నామని ప్రభుత్వం చెప్పుకొస్తున్నప్పటికీ జిల్లాల్లో మాత్రం విద్యుత్‌శాఖ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తున్నారనే వాదన అన్నదాతల నుంచి వినిపించింది. ఇది ఇప్పటికిప్పుడు వచ్చిన సమస్య కాదు. గత పదేళ్లలోనూ ఇదే సమస్య కొనసాగింది. విద్యుత్ కోతలను విధిస్తుండడంతో పంటలు ఎండు ముఖం పడుతున్నాయని కెసిఆర్ హయాంలో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తూ రోడ్డెక్కారు. కానీ ఈ వార్తలను అణచివేశారు. తొక్కిపెట్టారు. ఇప్పుడేమో ఎక్కడ చిన్నవార్త జరిగినా బిఆర్ఎస్ బాకా మీడియా దానిని కొండంతలు చేసిచూపుతోంది. వ్యవసాయరంగానికే కాకుండా గృహ అవసరాలకు సైతం నిరంతరం నాణ్యమైన విద్యుత్‌ను సరఫరా చేస్తున్నామని నాటి బిఆర్ఎస్ అధికార పార్టీ ప్రతినిధులు,గొప్పలు చెప్పుకున్నప్పటికీ జిల్లా విద్యుత్‌శాఖ మాత్రం ఆ స్థాయి విద్యుత్‌ను సరఫరా చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఎన్నోసార్లు కాంగ్రెస్ నేతలు సబ్‌స్టేషన్లకు వెళ్లి ధర్నాలు చేశారు. కానీ కెసిఆర్ కరీంనగర్‌లో తన పాలన కాలం నాటి వైఫల్యాలను మరచిపోయి విమర్శలు చేసి రాజకీయ చేశారు. జిల్లాలలో విచ్చలవిడిగా అప్రకటిత కరెంట్ కోతలను విధించిన విషయం మరచిపోలేం. విద్యుత్ శాఖధికారులు కోతలు విధిస్తూ అన్ని వర్గాల ప్రజలను ఇబ్బందు లకు గురి చేసారు. వ్యవ సాయరంగానికి సైతం విద్యుత్ కోతలు తప్పలేదని రైతులు మండిపడ్డారు. విద్యుత్‌శాఖలో అధికారులు, సిబ్బంది మధ్య స మన్వయలోపం, మరమతుల్లో టెక్నికల్ అవగాహన లేకపోవడమే కారణమని ఆ శాఖలోని కొందరు చెప్పుకురావడం గమనార్హం. ఏకంగా అధికారుల, ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశంల్లోనూ విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు వచ్చిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ కూడా బయటకు పొక్కకుండా నాటి కెసిఆర్ సర్కార్ నానా తంటాలు పడింది. ఇప్పుడేమో మూడు నెలలకే విద్యుత్ లేదు..నీళ్లు రావు అంటూ కెసిఆర్ గగ్గోలు పెట్టారు. ఆనాడు సంబంధిత విద్యుత్ శాఖధికారుల్లో మాత్రం చలనం లేదంటు మంత్రులు, ఎమ్మెల్యేలు మండిపడ్డ ఘటనలు ఉన్నాయి. అయినప్పటికీ ఆ శాఖ అధికారుల్లో



మాత్రం చలనం రాలేదు. జిల్లాలో రోజువారీగా విద్యుత్ వినియోగం ప్రస్తుతం గరిష్టంగా 5న్నర మిలియన్ల యూనిట్లుగా ఉంది. డిమాండ్ ఎక్కువగా ఉండడంతో విద్యుత్ వినియోగం పెరుగు తుందని, విద్యుత్ వినియోగం పెరగడంతో సబ్‌స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ అధికంగా పడటంతో మరమ్మతులు అవుతున్నాయని గతంలో సెలవిచ్చారు. దీనిని నాటి సిఎం కెసిఆర్ సమర్థించారు. రెప్పపాటు కరెంట్ పోలేదని ఇప్పుడేమో మేకపోతు గాంభీర్యం ప్రకటించారు. బిఆర్ఎస్ పాలనలో విద్యుత్‌శాఖ అధికారులు మరమతుల పేరిట సంబంధిత ఏరియానే కాకుండా ఆ ప్రాంతం మొత్తం ఇష్టానుసరంగా విద్యుత్ సరఫరాను నిలిపివేయడంతో ప్రజల నుంచి విమర్శలు ఎదుర్కొన్నారు. అయితే పాలకులుగా ఎవురున్నా వేసవి, వర్షకాలం వచ్చాయంటే చాలు విద్యుత్‌శాఖ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవరిస్తూ ఇష్టారాజ్యంగా కోతలు విధిస్తున్నారని ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి. విద్యుత్ శాఖ అధికారులు సమయం, సందర్భం లేకుండా పవర్‌ను కట్ చేయడంపై ప్రజలు అప్పుడూ, ఇప్పుడూ ఇబ్బందులు పడుతుండటం గమనించవచ్చు. రాత్రి సమయంలోను ఇష్టానుసరంగా పవర్ కట్ చేయడం ఏమిటని పట్టణవాసులు ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పశ్నించిన ఘటనలు అనేకం ఉన్నాయి. పట్టణ ప్రగతిలో భాగంగా మరమత్తులు చేపడుతున్నామని శాఖ అధికారులు, సిబ్బంది చెప్పుకొచ్చారు. గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోతుండడంతో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఓ వైపు ఎండలు ముదరడంతో ఉక్కపోతలతో పగలంతా విద్యుత్ లేక ప్రజలు సతమత మవుతుండగా రాత్రి సమయంలోనూ వేళాపాల లేకుండా కోతలు విధించడంతో దోమలతో నిద్రలేక ఇబ్బందులు పడ్డట్లు పట్టణ ప్రజలు ఆ వేదన వ్యక్తం చేసిన రోజలను పఅ÷-పుడే మరచిపోలేం. జిల్లాల్లో ఎక్కడైనా మరమతులు చేయాలన్నా, విద్యుత్ కొత్తలైన్ వేయాలన్నా, టాన్స్ ఫార్మర్లు బిగించాలన్నా ఆ ప్రాంతంలో విద్యుత్ సరఫరాను నిలిపివేసేవారు. ఎలాంటి ముందస్తు ప్రకటనలు చేయ కుండానే ఇష్టానుసారంగా విద్యుత్ కోతలను విధించేవారు. ఇవన్నీ కెసిఆర్ మరచి పోయారు. ఎక్కడో ఒక్కచోట ఘటన అంటూ ఎదురుదాడి చేసేవారు. ఇప్పుడు కూడా అదే శైలిలో విద్యుత్ కోతలు మొదలయ్యాయని గగ్గోలు పెట్టి కెసిఆర్ అభాసు పాలయ్యారు. విద్యుత్ కోతలు ఎదుర్కొన్న ప్రజలకు కెసిఆర్ మాటలు మంటలు తెప్పించాయి.

## కెసిఆర్ అత్యాశకు కాళేశ్వరం బలి

### అవినీతి అన్నారం,సుందిళ్లకు కూడా పాకింది
### వెన్నముకలాంటి మేడిగడ్డ కుంగితే పన్నుతో పోలికా
### సమస్యను చిన్నదిగా చేయడం దుర్మార్గం
### కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రి పొంగులేటి

**హైదరాబాద్,మార్చి13(వెలుతురు):** ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు అని తెలంగాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ అని అన్నారు. మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వెన్నెముక విరిగిపోతే శరీరం ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని పొంగులేటి అన్నారు. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎత్తిపోతల, తిప్పిపోతల అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగిపోయాయని అన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్డీఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు, మేధావులు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్ట్ లు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతున్నారని అన్నారు. ప్రజలు అత్యాశకు పోయారని ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచివారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూర్ఖులు అన్నట్లుగా కేసిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోది స్తున్నామని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజసం అన్నారు.కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను కాపీ చేసి 400కు సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. మేడిగడ్డ తర్వాత అన్నారం సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని పొంగులేటి అన్నారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదని.. అన్నారం సుందిళ్ళకు కూడా పాకిందని అన్నారు. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారని కాళేశ్వరం కెసిఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం అని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ తర్వాత రూపశిల్పి ఇప్పుడు టీవీల ముందుకు వచ్చి మాట్లాడుతారంట అని ఎద్దేవా చేశారు. భూమి ఆకాశం ఉన్నన్నిరోజులు బీఆర్ఎస్ ఉంటుందన్న కేసీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు. టీఆర్ఎస్ స్థానంలో కెసిఆర్ ఏర్పాటు చేసిన భారత రాష్ట్ర సమితి పరిస్థితి ఏమైందో అందరికీ తెలుసని, దేశంలో గత్తెర లేప్త భూకంపం సృష్టిస్తా అని చెప్పిన వ్యక్తి దేశంలో ఏ ఒక్క రాష్ట్రంలో పోటీ చేయలేక చేతులెత్తేయగా, ఉన్న రాష్ట్రంలో ప్రజలు కెసిఆర్ కుర్చీ



అన్నారం బ్యారేజీ, సుందిళ్ల ప్రాజెక్టుల పరిస్థితి కూడా చాలా ఆందోళనకరంగా ఉంది. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదు. ఆ జబ్బు అన్నారం సుందిళ్ళకు కూడా పాకింది. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారు. కాళేశ్వరం కేసీఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం' అని పొంగులేటి విమర్శించారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలు పాల్గొనకుండా పారిపోయిన పెద్దమనిషి 80వేల పుస్తకాలు చదివిన మేధావి కాళేశ్వరం మడత పెట్టారని, రాబోయే రోజుల్లో ఎన్నికల్లో పోటీ చేయడానికి కూడా బీఆర్ఎస్ కు అభ్యర్థులు దొరకలేని పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. కేసిఆర్ పాలనలో జరిగిన పాలనపరమైన తప్పిదాలను కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్దే ప్రయత్నం చేస్తున్నారని దుయ్యబట్టారు. కరువుకు కాంగ్రెస్ పార్టీకి ఏమైనా సంబంధం ఉందా ? మా ప్రభుత్వం డిసెంబర్ 7వ తేదీన ఏర్పడిందని, అప్పటికే వర్షాకాలం సీజన్ ముగిసిందనే విషయాన్ని కేసిఆర్ గుర్తుంచుకోవాలని పొంగులేటి అన్నారు.

# ప్రపంచంలో స్ట్రాంగెస్ట్ లీడర్ మోదీ

- యువతే బీజేపీ బలం, బలగం.
- యువతే దేశచరిత్రను మార్చగలిగేవారు.
- 70 సంవత్సరాల మోడీ గారు 20 సంవత్సరాల యువకుడిగా ఆలోచన చేస్తున్నారు.
- రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతుంటే యుద్ధాన్ని ఆరుగంటల పాటు ఆపి మన విద్యార్థులను కాపాడిన చరిత్ర మోదీ గారిది.
- యుద్ధం జరిగేటప్పుడు దాన్ని ఆపిన నాయకుడు ప్రపంచ చరిత్రలో ఇంకొకరు లేరు.
- భారత్ విశ్వగురువుగా చేయడమే మోదీ లక్ష్యం.
- దేశరక్షణ, భవిష్యత్తు, పురోగమనం మోదీ తోనే సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారు.
- మోదీ గారు విమర్శలకు మాటలతో సమాధానం చెప్పరు..చేతలతో చెప్తారు.
- ఆ చేతలే మాట్లాడతాయి, అవే గెలిపిస్తాయి.
- ఈటల రాజేందర్, మల్కాజిగిరి బీజేపీ ఎంపీ అభ్యర్థి.
- కొంపల్లిలో యూత్ మీటింగ్ కి హాజరైన ఈటల రాజేందర్.

**కొంపల్లి, వెలుతురు మార్చి 13:**
దేశం మొత్తం ఎన్నో భాషలు, సంస్కృతులు, వైవిధ్యాలు ఉన్న అందరూ మా మోదీ అంటున్నారు.

దేశంలో మోదీ గారికి ఎక్కువ ఆకర్షితులు అయిన వారు యువత. యువతే బీజేపీ బలం, బలగం. యువతే దేశచరిత్రను మార్చగలిగేవారు. 70 సంవత్సరాల మోడీ గారు 20 సంవత్సరాల యువకుడిగా ఆలోచన చేస్తున్నారు.

గత ప్రభుత్వాల హయాంలో టెర్రరిస్టుల అఘాయిత్యాలకు అమాయకులు, అభం,శుభం తెలియనివారు అనేకమంది చనిపోయారు. కాని మోదీ వచ్చాక బాంబు పేలుళ్ళు ఆగిపోయాయి. ఇప్పుడు షాపుల దగ్గర మెటల్ డిటెక్టర్స్ అవసరం లేకుండా పోయింది.

ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ టెర్రరిస్టులు ఉన్నా సహించేది లేదు అని హెచ్చరక చేస్తున్న ప్రధాని మన మోడీ. పుల్వామ దాడి జరిగితే బదులుగా పాకిస్తాన్ గడ్డమీద ఉన్న టెర్రరిస్టులపై సర్జికల్ స్ట్రైక్ చేసి భారత సత్తా చాటారు.

ఆ దాడిలో అభినందన్ పాకిస్తాన్ ల్లో చిక్కుకుపోతే 24 గంటల్లో అప్పచెప్పకపోతే ఎక్కుపెడతాం అని హెచ్చరించి ఆయన్ని తిరిగి తీసుకువచ్చారు.

దేశ ప్రజల ఆత్మాభిమానం నిలబెట్టారు.

రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతుంటే యుద్ధాన్ని ఆరుగంటల పాటు ఆపి మన విద్యార్థులను కాపాడిన చరిత్ర మోదీ గారిది. యుద్ధం జరిగేటప్పుడు దాన్ని ఆపిన నాయకుడు ప్రపంచచరిత్రలో ఇంకొకరు లేరు. నావీలో శిక్షపడిన సైనికులను తిరిగి తీసుకొచ్చుకున్నాం. మోదీ గారు వచ్చాక భారత్ జోలికి వస్తే ఖబర్దార్ అనే భయం కలిపించారు.

### ప్రపంచంలో స్ట్రాంగెస్ట్ లీడర్ మోదీ.

మనం అభిమానించే అబ్దుల్ కలాం అమెరికాకు పోతే బూట్లు విప్పి చెక్ చేసి అవమానించారు. కాని ఈ రోజు మనకు అదే దేశం రెడ్ కార్పెట్ పరుస్తున్నారు.

ప్రపంచ బ్యాంక్, ఏషియన్ బ్యాంక్ దయదలిస్తే తప్ప అప్పట్లో మనకు అప్పు పుట్టేది కాదు. కాని ఇపుడు సొంత కాళ్లమీద నిలబడ్డ దేశం మనది. మూడవ ఆర్థిక శక్తిగా ఎదగడం మోదీ లక్ష్యం.





మన దేశంలో ఉన్న యువశక్తి ప్రపంచంలో ఎక్కడా లేదు అని గర్వంగా మోదీ చెప్పారు.

మీ యువకులమీద ఆయనకి అంత నమ్మకం ఉంది.

మోదీ గారి పాలనలో విమానాశ్రయాల సంఖ్య డబుల్ అయ్యింది. అప్పుడు రోజుకు 11 కిలోమీటర్ల నేషనల్ హైవేలు నిర్మిస్తే ఇప్పుడు 28 కిలోమీటర్లు వేస్తున్నారు.

మౌలికవసతుల మీద ఎక్కువ ఖర్చుపెడుతున్న దేశం మనది.

ఒకప్పుడు మేడ్ ఇన్ చైనా, జపాన్ కానీ ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియా. ప్రపంచంలో సెల్ ఫోన్ తయారీలో రెండవ దేశం భారత్.

విదేశీయులు ధ్వసం చేసి వాటిలో అయోధ్యరామ మందిరం ఒకటి. ఆ మందిరం కోసం ఎంతోమంది ప్రాణత్యాగం చేశారు. సుప్రింకోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా అందరి ఆమోదయోగ్యంతో రామమందిరం నిర్మించి భరత జాతికి అంకిత చేశారు.

మొదటిసారి 214 సీట్లు వస్తే, రెండవసారి 303 వచ్చాయి.. మూడవ సారి 370 ఇవ్వాలని అన్ని పార్టీలు కలిపి అబ్ కి బార్ చార్ సౌ పార్ అనేదే మోదీ నినాదం.

140 కోట్ల మంది భారతీయులు మోడీ పరివార్.

పదేళ్లలో నో స్కామ్, మంత్రుల మీద ఐఏఎస్ అధికారుల మీద ఆరోపణలు లేకుండా దేశ చరిత్రను తిరగరాశారు.

అభివృద్ధి జరగాలంటే, ప్రశాంతత కావాలంటే మళ్ళీ మోడీ గారే రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.

మోదీ పేదరికం నుండి వచ్చిన బిడ్డ కాబట్టే పేదల కష్టాలు తీరుస్తున్నారు.

రాకెట్ యుగంలో మహిళలకు టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతుంటే టాయిలెట్ కట్టి ఆత్మగౌరవం కాపాడరు.

ఒకే దేశం ఒకే చట్టం అని 370 ఆర్టికల్ రద్దు చేసి కాశ్మీర్ ను స్విట్జర్లాండ్ చేస్తున్నారు.

పాకిస్తాన్లోని బలూచిస్తాన్ కూడా భారత్ లో కలవాలని కోరుకుంటున్నారు.

మహిళలకు చట్టసభలో రిజర్వేషన్లు కలిపించి వారి స్థాయిని పెంచారు.

భారత్ విశ్వగురువుగా చేయడమే మోదీ లక్ష్యం.

జీఎస్టీ అమలు అవుతుందా అనుకున్నారు. కానీ అమలుచేసి చూపించిన ఘనత మోదీ గారిది.

దేశంలో నెలకు 75 వేల కోట్ల ఆదాయం వచ్చే స్థాయి నుండి 1 లక్ష 80 వేల కోట్ల ఆదాయంకి చేరుకుంది.

దేశరక్షణ, భవిష్యత్తు, పురోగమనం మోదీ తోనే సాధ్యం అని ప్రజలు నమ్ముతున్నారు.

మోదీ గారు విమర్శలకు మాటలతో సమాధానం చెప్పరు.. చేతలతో చెప్తారు.

ఆ చేతలే మాట్లాడతాయి, అవే గెలిపిస్తాయి.

ధర్మానికి డబ్బులకు మధ్య యుద్ధం జరుగుతుంది యువకులకుగా ధర్మం గెలిపించేందుకు మీ వంతు సహకారం అందించండి.

కొంపల్లిలో జరిగిన సమావేశంలో మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు విక్రంరెడ్డి, జిల్లా నాయకులు రాజిరెడ్డి, గిరివర్ధన్ రెడ్డి, కుమార్, శేఖర్ తదితరులు హాజరయ్యారు.

---

## టీఎఫ్‌డబ్ల్యూజే-2024 డైరీని ఆవిష్కరించిన రీజినల్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి.శ్రీనివాస్ రెడ్డికు కృతజ్ఞతలు తెలిపిన టీఎఫ్ డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్



**హైదరాబాద్, వెలుతురు, మార్చి 12:** తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్(టీఎఫ్ డబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని పి.శ్రీనివాస్ రెడ్డి రీజినల్ డైరెక్టర్. కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సగరపు ప్రసాద్ కృషి అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా రీజనల్ డైరెక్టర్ కమిషనర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పి శ్రీనివాస్ రెడ్డి కు సగరపు ప్రసాద్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఈనెల 15 న మల్కాజిగిరిలో ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో

### ఈటల రాజేందర్, బిజెపి అభ్యర్థి మల్కాజిగిరి లోక్ సభ



**మల్కాజిగిరి వెలుతురు మార్చి 13:**
ప్రధాని నరేంద్రమోదీ రోడ్ షో ఈనెల 15న మల్కాజిగిరి పార్లమెంట్ పరిదిలో మల్కాజిగిరిలో సాయంత్రం నాలుగు గంటలకు ఉంటుంది.
ఈ నియోజకవర్గంలో ఉన్న పార్టీ కార్యకర్తలు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్న.
మల్కాజిగిరి నియోజకవర్గ చరిత్ర డబ్బులకు, ప్రలోభాలకులొంగేది కాదు.
ఈ ప్రజలది ఆత్మగౌరవ బావుటా ఎగురవేసే చరిత్ర.
ఆపదలో ఉన్నప్పుడు ధర్మాన్ని కాపాడుకునే చరిత్ర.
ఈ ఎన్నిక మాది అని అని ప్రజలు భావిస్తున్నారు.
మోదీ గారిని మళ్ళీ ప్రధానిగా చేయాలని కోరుకుంటున్న భావన స్పష్టంగా కనిపిస్తుంది.
ఈ నియోజకవర్గంలో కమలం వికసించబోతుంది.
మోదీ గారికి వచ్చే 370 సీట్లలో మల్కాజ్గిరి ఒకటి కాబోతుంది.

## కేసీఆర్, బీఆర్ఎస్ నేతలపై బండి సంజయ్ ఫైర్

**కరీంనగర్ వెలుతురు మార్చి 13:**
కేసీఆర్ ను తెలంగాణ సమాజం ఛీత్కరించినా బుద్ధిరాలేదు.. పచ్చి అబద్దాలు, అభూతకల్పనలతో మళ్లీ ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారు.
బీఆర్ఎస్ కు అభ్యర్థులే కరువయ్యారు. ఆ పార్టీలోని నేతలంతా ఇతర పార్టీలవైపు చూస్తున్నారు...
భద్రాచలంలోని 7 మండలాలను ఏపీలో విలీనానికి ఒకే చెప్పిందే కేసీఆర్...
అఫ్ట్రాల్ 7 మండలాలు పోతేపోనీ... తెలంగాణ వస్తుంది కదా అన్నదే కేసీఆర్
పాత అంశాలను తోడి సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కు కుట్ర
వినోద్ కుమార్ నిజాయితీపరుడైతే రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూముల స్వాధీనంపై కేసీఆర్ నోరెందుకు మెదపలేదు?
బోయినిపల్లిలో భూముల కొనుగోలు వ్యవహారంపై ఎందుకు నోరు మెదపలేదు?
కేసీఆరే పెద్ద అవినీతిపరుడు...కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహార కుంభకోణాల్లో భాగస్వామి
ఇదిగో ఈఎస్ఐ, సహారా స్కాంలపై కేసీఆర్ పాత్రపై మీడియాలో వచ్చిన వార్తలివే.
నీ అవినీతి నాటి ప్రధానికి తెలియడంతో నిన్ను రాజీనామా చేయాలని నాడు మన్మోహన్ సింగ్ చెప్పింది నిజం కాదా?
ఆనాడు 2 రోజుల గడువు కోరి కేబినెట్ నుండి బయటకొచ్చి తెలంగాణ కోసం రాజీనామా చేశానని డ్రామాలాడింది నిజం కాదా?
నీ పాలనలో కరీంనగర్‌లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూకబ్జాల భాగోతం తెలియదా?
నేడు వారి భూభాగోతాలు వెలుగులోకి రావడంతో 6గురు కార్పొరేటర్లను జైలుకు పంపింది నిజం కాదా?
స్మార్ట్ సిటీ నిధులు కేసీఆర్ ఇచ్చిండా?... కేంద్రం కదా మంజూరు చేసింది
కేంద్రం స్మార్ట్ సిటీ కింద కేంద్రం రూ.196 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కింద అదనంగా రూ.196 కోట్లు ఆనాడు ఎందుకు విడుదల చేయలేదు?
స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే నేనే కేంద్రానికి ఫిర్యాదు చేసిన వెంటనే కేంద్రం స్మార్ట్ సిటీ నిధులను ఎందుకు డైవర్ట్ చేశారంటూ 2019, 2020 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది
కేంద్ర ప్రభుత్వం నాడు రాష్ట్రానికి లేఖలను మీడియాకు విడుదల చేసిన బండి సంజయ్
తక్షణమే ఆ నిధులను జమ చేయకపోతే వడ్డీతోసహా వసూలు చేస్తామని కేంద్రం హెచ్చరించిన మాట వాస్తవం కాదా?
పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో ఇదే విషయంపై నాటి మున్సిపల్ శాఖ అధికారులను నేనే నిలదీసిన వారం రోజుల్లో ఆ నిధులను జమ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరిస్తే రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి కేంద్ర నిధులను విడుదల చేయడంతోపాటు రాష్ట్ర వాటాను జమ చేసింది నిజం కాదా?
బండి సంజయ్ పక్కా లోకల్... నాకే మాట్లాడే హక్కుంది. పోటీ చేసే హక్కుంది. అపర మేధావి(వినోద్ కుమార్) వలస పక్షి... కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టడం, దోచుకోవడమే ఆయన పని లక్ష ఓట్లతో లక్షణంగా ఓడిపోయిన చరిత్ర వినోద్ కుమార్‌ది.
కేసీఆర్ ముఖాన్ని జనం ఛీత్కరించారు.. వినోద్ ముఖానికి ఓట్లు పడే పరిస్థితి లేదు
పార్లమెంట్‌లో 106 సార్లు మాట్లాడి వినోద్ కుమార్ సాధించేదేమిటి?
కరీంనగర్ -వరంగల్, కరీంనగర్-జగిత్యాల, ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణకు నిధులెందుకు తీసుకురాలేదు?
ఆ రోడ్ల విస్తరణ కోసం కేంద్రాన్ని ఒప్పించి దాదాపు రూ.5 వేల కోట్ల నిధులను నేను తీసుకొచ్చిన తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణానికి కూడా నిధులెందుకు తీసుకురాలేకపోయావ్?



కరీంనగర్‌లోని మైత్రి హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ కేసీఆర్‌తోపాటు బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు..

నేను ఎంపీగా గెలిచిన వెంటనే తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం ప్రతిపాదనలు పంపితే కేసీఆర్ తొక్కిపెట్టింది నిజం కాదా?
నేను లోకల్ కాబట్టే కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి సంబంధించిన నేషనల్ హైవే ఫైల్స్ అన్నీ ఆపించిన.
తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ ప్రతిపాదనలకు కేసీఆర్ ఆమోదం తెలిపిన తరువాతే ఫైల్స్ అన్నీ క్లియర్ చేయించిన
ఆ తరువాత కూడా తీగలగుట్టపల్లి ఆర్వోబీకి నిధుల మంజూరులో ఏళ్ల తరబడి బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసింది నిజం కాదా?
పార్లమెంట్‌లో మాట్లాడినట్లు గప్పాలు కొడుతున్న వినోద్ శాతవాహన వర్శిటీకి 12బీ హోదా, ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హోదా ఎందుకు తీసుకురాలేదు?
బండి సంజయ్ ఎంపీ అయ్యాక ఎన్ని పోరాటాలు చేసిండో తెలంగాణ ప్రజలను అడుగు వినోద్ కుమార్
మీలెక్క ఏనాడూ కన్పించకుండా పోలే.. కేసీఆర్ లెక్క ఫాంహౌజ్ లో పడుకోలేదు.. మీ లెక్క దోచుకోలేదు
ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ కేసీఆర్ సర్కార్ ను గజగజలాడించిన చరిత్ర బండి సంజయ్ ది
పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు పెడితే హాజరుకాకుండా తాగి పండి దొంగ సంతకాలు పెట్టించిన నీచ చరిత్ర కేసీఆర్ ది
పార్లమెంట్‌లో ఎంపీగా కేసీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో... నేను ఎన్నిసార్లు వెళ్లానో చర్చించే దమ్ముందా?
తెలంగాణలో 21 మెడికల్ కాలేజీలకు అనుమతి ఇచ్చిందే కేంద్రం కాదా?
కరీంనగర్ లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకుండా అడ్డుకున్నది మీరే కదా? కరీంనగర్ లో ఉన్న ప్రైవేట్ మెడికల్ కాలేజీ మీ కుటుంబానిది కాదా?
కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చింది నిజం కాదా?
అంత పెద్ద సమస్యను చిన్న సమస్యగా చిత్రీకరిస్తారా?
రూ.లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్ కు ప్రతీది చిన్న సమస్యగానే కన్పిస్తుంది
కాళేశ్వరం బాధ్యుడైన కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్నడూ బూతులు మాట్లాడలేదని పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నడు
కేసీఆర్ బూత పురాణం ఇదిగో...అంటూ వీడియో విడుదల చేసిన బండి సంజయ్
రాజకీయాల్లో బూతుకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్
కేసీఆర్ అబద్దాలను, మోసాలను జనం ఇక నమ్మరు
ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే
బీఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులు కూడా కేసీఆర్ ను అసహ్యించుకుంటున్నరు
బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులంతా బీజేపీయే గెలవాలని కోరుకుంటున్నరు
మోదీ ప్రభుత్వం మంజూరు చేసిన ఉపాధి హామీ నిధులను కేసీఆర్ దారి మళ్లించింది నిజం కాదా?
పేదలకు అందించే ఉపాధి నిధులను కూడా ఇవ్వకుండా వేధించిన మాట వాస్తవం కాదా?
మీకు దమ్ముంటే... గ్రామాల వారీగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ది ఏమిటో వివరించే దమ్ముందా?
ఎంపీగా నేనేం చేశానో బుక్ లెట్ ఇంటింటికీ పంపిన... కేసీఆర్ కు కూడా పంపిన.. చదువుకోవాలి
నిన్నటి కేబినెట్ మీటింగ్‌లో 6 గ్యారంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటు... 6 గ్యారంటీల అమలుకయ్యే నిధులను ఎందుకు విడుదల చేయలేదు?
కేబినెట్ భేటీ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది
మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వలేదు?
రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఎందుకివ్వలేదు?
15 లక్షల మంది కౌలు రైతులకు రైతు భరోసా ఎందుకివ్వడం లేదు?
ఉజ్వల పథకం లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్ పై కేంద్రం రూ.300 సబ్సిడీ ఇస్తోంది
రాష్ర ప్రభుత్వం ఆ లబ్దిదారులకు అదనంగా రూ.500లు ఎందుకు ఇవ్వడం లేదు?
కేంద్ర, రాష్ట్రాల సబ్సిడీ కలిపి సిలిండర్ పై రూ.800 నగదు సబ్సిడీ ఇవ్వాల్సిందే
ఎన్నికల కోడ్ తో 6 గ్యారంటీలపై వంద రోజుల గడువు ముగియబోతోంది. ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?
6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బీఆర్ఎస్ కు పట్టిన గతే పడుతుంది
మోదీ ప్రధానిగా లేని భారత్ ను ప్రజలు ఊహించుకోవడం లేదు
తెలంగాణలో 12 నుండి 17 ఎంపీ సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం
సాగునీటి విడుదలలో జాప్యం వల్ల రైతుల పంటలు ఎండిపోతున్నాయి
కొంత మంది సాగునీటి అధికారుల తీరువల్లే రైతులు నష్టపోతున్నారు
కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి
రసమయి బాలకిషన్ వ్యాఖ్యలపై మాట్లాడి నా స్థాయిని తగ్గించుకోలేను..
కేసీఆర్ కుటుంబాన్ని తూలనాడుతూ, బీఆర్ఎస్ ను తిడుతూ రసమయి పాడిన పాటను నిన్నటి సభలో ప్లే చేస్తే బాగుండేది?
రసమయి రాసలీలలు, ఇద్దరు భార్యల భాగోతం, అవినీతి, అక్రమాలపై మా పార్టీ నేతలు వివరాలు సేకరిస్తున్నారు
రసమయి వ్యవహారంపై మా పార్టీ నేతలు చూసుకుంటారు.

# సంపాదకీయం..

## మార్మోగుతున్న మోడీ గ్యారెంటీలు!

పార్లమెంట్ ఎన్నికల ముందు ప్రధాని మోడీ సుడిగాలి పర్యటనలు చేపట్టారు. మోడీ గ్యారెంటీ అంటూ లక్షల కోట్ల పనులకు శంకుస్థాపనలు చేస్తున్నారు. ప్రారంభోత్సవాలు చేస్తున్నారు. ఎన్నికల కోసం కాదు..అభివృద్ధి కోసం అంటూ ప్రజలను నమ్మిస్తున్నారు. పత్రికలు, టీవీల్లో వ్యాపార ప్రకటనలు కోకొల్లలుగా వస్తున్నాయి. గతంలో 2004లో భారత్ వెలిగిపోతోందన్న తరహాలో..ఇప్పుడు మోడీ గ్యారెంటీ మార్మోగుతోంది. నిజానికి పార్లమెంటులో ఏ ఒక్క సమస్యపైనా మాట్లాడని మోడీ పార్లమెంట్ వెలుపల మాత్రం మోత మోగిస్తున్నారు. కొత్తగా కట్టిన పార్లమెంట్ కేవలం చూడ్డానికే అన్నట్లుగా మొన్నటి శీతాకా, బడ్జెట్ సమావేశాలు ముగిసాయి. ఇప్పుడేమో మోడీ, అమిత్ షాలు ఇద్దరూ భారతదేశ దశ మొత్తం మారిందని, గత పదేళ్లలో మార్చేశామన్న రీతిలో సాగుతున్నారు. మంత్రులు ఎవరు కూడా దేశంలో ఎక్కడా ఒక్క ప్రారంభోత్సవం చేయడం లేదు. చివరకు వందేభారత్ రైలుకు కూడా మోడీ జెండా ఊపాల్సిందే. హైదరాబాద్ వచ్చిన అమిత్ షా కెసిఆర్, బిఆర్ఎస్ అక్రమాలు, అవినీతి గురించి మాట్లాడారు. పదేళ్లలో ఒక్కటంటే ఒక్క చర్య తీసుకోలేదు. అలా తీసుకోలేనందుకు కారణాలు చెప్పకుండా అవినీతి గురించి మాట్లాడారు. కొత్తగా వచ్చిన రేవంత్ సర్కార్‌కు సవాళ్లు విసిరారు. ఊకదంపుడు ఉపన్యాసాలు, ఆరోపణల్లో బిజెపి ఆరితేరింది. అయోధ్య రామాలయ నిర్మాణం, 370 ఆర్టికల్, ట్రిపుల్ తల్లాక్ వంటివి చూపి దేశాన్ని అద్భుతం చేశామని ప్రచారం చేసుకుంటున్నారు. అవినీతి లేదని చెప్పుకుంటున్న నేతలు కర్నాటకలో బిజెపి పాలనలో జరిగిన అవినీతి గురించి చర్యలు తీసుకోలేదు. ఎపిలో జగన్ అవినీతిపై చర్యలు లేవు. కెసిఆర్ అవినీతిపైనా చర్యలు లేవు. కేవలం కేజ్రీవాల్, హేమంత్ సోరెన్‌ల అవినీతి మాత్రమే వారికి కనిపిస్తోంది. నిజానికి జిఎస్టీ వల్ల ఎంతగా భారం పడుతుందో చర్చించరు. నిరుద్యోగం, ఉపాధి లేమి, ధరల పెరుగుదల గురించి మాట్లాడరు. ఇవన్నీ చెప్పకుండా అయోధ్య, కాశ్మీర్, ట్రిపుల్ తల్లాక్ చెప్పి తప్పించుకుంటున్నారు. ఇంతకన్నా దారుణం మరోటి ఉండదు. భారతదేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడుతోందంటూ కాంగ్రెస్ గురించి ఆరోపణలు చేస్తారు. వారసత్వ రాజకీయాలతో కాంగ్రెస్‌పై దాడి చేస్తారు. దక్షిణాదిలో పాగా వేయాలనకున్న నేతలకు కనీసం పోటీ చేసే నాయకులను కూడా తయారు చేసుకోలేక పోయారు. ఇతర పార్టీల నుంచి వస్తే తప్ప పోటీకి అభ్యర్థులు లేరు. గత ఎన్నికల ముందు పార్టీలో చేరిన వారంతా బయటకు వెళుతున్నా చేవ చచ్చినట్లుగా మిన్నకున్నారు. తాము చెబుతున్న మాటలు, నీతులు ప్రజలు ఎలా స్పందిస్తారన్న ఆలోచన కూడా వారిలో కానరావడం లేదు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పాగా వేస్తామని మాత్రం ప్రకటించు కుంటున్నారు. ఎపిలో పొత్తులు లేకుంటే దిక్కులేదు. ఒక్క అసెంబ్లీ కూడా ఒంటరిగా సాధించలేని దుస్థితిలో బిజెపి ఉంది. టిడిపి, జనసేనలతో పొత్తు కారణంగా బిజెపికి ఒకటి రెండయినా సీట్లు దక్కగలవు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల బరిలో 8 స్థానాలను సాధించి బలం పెంచుకున్న బీజేపీ.. పార్లమెంటు ఎన్నికల్లోనూ సత్తా చాటాలని భావిస్తోంది. ఎంపీ ఎన్నికల్లో వీలైనన్ని ఎక్కువ సీట్లు గెలుచుకుని మరింత బలపడాలని వ్యూహం రచిస్తోంది. ఈ ఎన్నికల్లో మెజారిటీ స్థానాల్లో విజయం సాధించడం ద్వారా తమ ఓటు బ్యాంకును మరింత పెంచుకుని రాష్ట్రంలో బీఆర్ఎస్ను వెనక్కి నెట్టేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకే మరోమారు బిఆర్ఎస్, కాంగ్రెస్ అవినీతిపై విమర్శలు ఎక్కుపెడుతున్నారు. ఇటీవల అమిత్ షా పర్యటనలో జరిగిన సభలో చేసిన విమర్శలే ఇందుకు నిదర్శనంగా చూడాలి. అందులో భాగంగానే ఎంపీ అభ్యర్థుల విషయం లో కాషాయ పార్టీ దూకుడుగా వ్యవహరిస్తోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా కమల దళంలోకి వలస వచ్చే నేతలకు అగ్ర తాంబూలం ఇస్తోంది. వారినే అభ్యర్థులుగా ప్రకటించుకుంటోంది. జహీరాబాద్‌లో బిబి పాటిల్, నాగర్ కర్నూలులో ఎంపి రాములు తనయుడికి టిక్కెట్లు ఇచ్చారు. ఇప్పుడు మహబూబాబాద్ లో సీతరామ్ నాయక్‌కు సీటు ఇవ్వబోతున్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా ఉండే కాషాయ పార్టీలో వలస నేతలకు టికెట్లు కేటాయించడంపై అసంతృప్తి జ్వాలలు భగ్గుమంటున్నాయి. మల్కాజ్‌గిరి నుంచి టికెట్ ఆశించి భంగపడ్డ మురళీధర్‌రావు తన భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తానని ఇటీవల ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. పార్టీలో సభ్యత్వం లేని వ్యక్తికి హైదరాబాద్ టికెట్ ఇవ్వడమేంటని బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. నిజామాబాద్ టికెట్ దక్కిన ధర్మపురి అర్వింద్‌పై స్థానిక నేతలు ఢిల్లీలో మీడియా సమావేశం తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇలా ఎన్నడూ లేనివిధంగా పార్టీ ప్రకటించిన అభ్యర్థులకు వ్యతిరేకంగా అసంతృప్త జ్వాలలు చెలరేగడం కమల దళంలో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. రెండో జాబితా ప్రకటించిన తర్వాత పార్టీలో అసమ్మతి సెగలు మరింత ఎక్కువగా ఉంటాయనే చర్చ జరుగుతోంది. అయితే సొంతంగా బలం ఉన్న నేతలు లేకపోవడంతో ..రాష్ట్రంలో పాగా వేసేందుకు వలసతపై ఆధారపడుతోంది. లోక్‌సభ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో వారే స్వయంగా ఇతర పార్టీల నేతల దగ్గరికి వెళ్లి మంతనాలు జరుపుతున్నారు. పార్టీలో చేరితే టికెట్ పక్కా అంటూ హామీ ఇస్తున్నారు. బీఆర్ఎస్‌కు భవిష్యత్తులో లేదని వివరిస్తూ.. తామే ప్రధాన ప్రత్యర్థి అని నమ్మకం కలిగిస్తూ నేతల చేరికలను ప్రోత్సహిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల తొలి జాబితాలో రాష్ట్రంలోని తొమ్మిది సీట్లకు పోటీ చేయబోయే వారి పేర్లను ప్రకటించింది. అందులో జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, నాగర్‌కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు కుమారుడు భరత్‌కు పార్టీలో చేరిన వెంటనే టికెట్లను ఖరారు చేసింది. దీంతో ఆయా స్థానాలపై ఆశలు పెట్టుకుని పార్టీని నమ్ముకున్న వారు ఆగ్రహంగా ఉన్నారు.

బీజేపీ నేడో రేపో విడుదల చేసే రెండో జాబితాలో రాష్ట్రంలోని మిగిలిన సీట్లకూ అభ్యర్థులను ప్రకటించ నుంది. మొత్తం 17 స్థానాల్లో మిగిలిన మహబూబ్‌నగర్, మహబూబాబాద్, ఖమ్మం, ఆదిలాబాద్, వరంగల్, నల్లగొండ, పెద్దపల్లి, మెదక్ సీట్లకు అభ్యర్థులను ప్రకటిస్తారు. ఈ సీట్లలో అభ్యర్థిత్వం గురించి వినిపించే పేర్లలో ఏ ఒక్కరూ కూడా ఏళ్లకుఏళ్లుగా పార్టీని నమ్ముకుని ఉన్నవారు లేకపోవడం గమనార్హం. మహబూబా బాద్ నుంచి సీతారాం నాయక్, ఖమ్మం నుంచి జలగం వెంకట్రావు, ఆదిలాబాద్ నుంచి నగేశ్, నల్లగొండ నుంచి శానంపూడి సైదిరెడ్డి అభ్యర్థిత్వాలు ఖరారైనట్లు బీజేపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నలుగురూ ఇటీవలే బీఆర్ఎస్ నుంచి కమలం పార్టీలో చేరారు. వరంగల్ టికెట్ బీఆర్ఎస్‌కు చెందిన మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేశ్, పెద్దపల్లి టికెట్‌ను బీఆర్ఎస్‌తో అత్యంత సన్నిహితంగా ఉంటున్న మిట్టపల్లి సురేందర్‌కు ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. మెదక్ సీటుకు రఘునందన్‌రావు.. మహబూబ్‌నగర్ స్థానం కోసం డీకే అరుణ, జితేందర్‌రెడ్డి పోటీపడుతుండగా.. వీరెవరూ బీజేపీలో కింది స్థాయి నుంచి పనిచేసుకుంటూ వచ్చిన వారు కాదు. ఇలాంటి పరిస్థితితో బిజెపి బ్రహ్మాండంగా దేశాన్ని అభివృద్ధి చేసిందని అంటే ఎవరు మాత్రం నమ్మగలరు. నిజంగానే అభివృద్ధి చేసివుంటే ..పార్టీ ఎంతగా ప్రజల్లోకి దూసుకోపోవాలి.

## కాలోహి దురతి క్రమః (ఆధ్యాత్మిక చింతన)

కాలం భగవత్ స్వరూపం. ఈ సృష్టిలో అత్యంత బలమైనది కాలమే. కాలానికి సమస్త జీవరాశీ వశపడవలసిందే. కాలానికి లొంగకుండా బతకగలిగినది ఈ సృష్టిలో ఏదీ లేదు. అందుకే శ్రీ రామాయణంలో కాలం గురించి చెబుతూ...'కాలోహి దురతి క్రమః' అంటారు మహర్షి వాల్మీకి. అంటే ..కాలాన్ని దాటడం, తనకు వశం చేసుకోవడం, దాన్ని కదలకుండా చేయగలగడం...లోకంలోఎవరికీ సాధ్య పడదు అని. సాధారణ సిద్ధాంతంలో అందరూ కాలానికి వశపడవలసిందే. కాలంలో పుడతారు, కాలంలో పెరుగుతారు, కాలంలోనే శరీరాన్ని విడిచి పెడతారు. అందరూ కాలానికి వశపడి ఉంటారు. కానీ ఎవడు భగవంతుడిచ్చిన జీవితం అనబడే



ఈ శరీరంతో ఉండగలిగిన కాలాన్ని సద్వినియోగం చేసుకుంటాడో వాడు తన శరీరాన్ని విడిచి పెట్టేసిన తరువాత కూడా కీర్తి శరీరుడిగా నిలబడిపోతాడు. ఆయనకి కీర్తే శరీరం అవుతుంది. ఆయన కాలంతో సంబంధం లేకుండా యుగాలు దాటిపోయినా కూడా కొన్ని కోట్ల మందికి ప్రేరణగా అలా నిలబడిపోతాడు. అందుకే మనుష్యుని జీవితంలో అన్నిటికన్నా అత్యంత ప్రధానమైనదిగా చెప్పబడేది కాలం విలువను గుర్తించడం. ఆ కాలాన్ని సద్వినియోగం చేసుకోవడం. ఎవడు కాలం విలువని గుర్తించలేడో ఎవడు కాలాన్ని సద్వినియోగం చేసుకోలేదో వాడు కాలగర్భంలో కలిసిపోతాడు. ఆ జీవితం ఏ విధంగా కూడా ఉపయోగకరం కాదు. తనను తాను ఉద్ధరించుకోవడానికిగానీ, మరొకరిని ఉద్ధరించ డానికిగానీ పనికిరాడు. అందువల్ల అంతా కాలానుగుణంగా నడుచుకుంటూ..మంచి పనులతో కలకాలం నిలిచేలా యశోకీర్తిని సంపాదించుకోవాలి.

# కాలుష్యంతోనే ఉష్ణోగ్రతలు



మార్చి మొదలైందో లేదో అప్పుడే సూర్యుడు ప్రతాపం చూపుతున్నాడు. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. దీంతో మనుషులే కాదు మూగ జీవాలు కూడా ఇబ్బంది పడుతున్నాయి. పలు చోట్ల సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతుండడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఉదయం 9 గంటలు దాటిన తర్వాత బయట అడుగుపెట్టేందుకు జంకుతున్నారు. సాయంత్రం ఎండ తీవ్రత తగ్గిన తర్వాత బయటకు వస్తున్నారు. మిగతా సమయాల్లో అత్యవసరమైతే తప్ప బయటకు రావడం లేదు. గతేడాది మార్చి నెలతో పోల్చితే ఈ ఏడాది ఇదే నెలలో ఎండలు పెరగనున్నాయి. గతేడాది మార్చి నెలలో 36 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదు కాగా ఈసారి పెరిగే అవకాశం వుంది. గ్రామీణ ప్రాంతాల్లో కూలి పనులకు వెళ్లేవారు తెల్లవారుజామున పనికి వెళ్తున్నారు. ఉపాధి పనికి కూడా ఉదయాన్నే వెళ్తున్నారు. పేద, మధ్యతరగతి ప్రజలు అటకెక్కించిన కూలర్లను కిందికి దించుతున్నారు. కొందరు కూలర్లు కొనేందుకు సిద్ధమవుతున్నారు. మరికొందరు ఎసిలు, ఫ్యాన్లు, కూలర్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. మధ్యాహ్నం కూల్‌డ్రింక్ షాపులు, చెరుకురసం, పళ్ల రసాలు, కొబ్బరి బోండాల దుకాణాల వద్ద రద్దీ కనిపిస్తున్నది.

ప్రజలు ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానియాలను ఆశ్రయిస్తున్నారు. ఎండకు తాళలేక చిరు వ్యాపారులు మధ్యాహ్నం కాకముందే ఇళ్లకు చేరుకుంటున్నారు. మార్చిలోనే ఇంత ఉక్కపోతగా ఉంటే మరి ఏప్రిల్, మే నెలలో మన పరిస్థితి ఏంటి? ఈ విధంగా రోజు రోజుకు వడగాల్పు పెరగడానికి కారణం ఏమిటి అని పరిశీలిస్తే భూమిపై రోజురోజుకు అనేక మార్పులు సంభవిస్తున్నాయి. మన దేశం సమశీతోష్ణ పరిస్థితులకు అనుకూలంగా ఉంటుంది. అయితే ఇప్పుడున్న పరిస్థితుల్లో వాతావరణంలో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. దానికి కారణం పర్యావరణ కాలుష్యం. భూమిపై వివిధ రకాల జీవులు, అవి ఏర్పరచుకునే సహజ నమూనాలు ప్రపంచ పర్యావరణం పని చేయడానికి సహాయపడతాయి. కలుషితమైన గాలి, నీరు, క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలాలోహిత కిరణాలు, ఏరో సాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. తీవ్రమైన వేడి, పొడి గాలుల కారణంగా సంభవించే అడవి మంటలు, సముద్రపు ఆమ్లీకరణ, వేడెక్కడం వల్ల బ్లీచ్డ్ పగడాలు, తుఫానులు, సముద్ర మట్టం పెరుగుదల కారణంగా, తీరప్రాంత వరదలు, ఎడారి కరణ కారణంగా వాతావరణంలో మార్పుల వల్ల ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి.

దీని ద్వారా సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలో పెరుగుదల, అలాగే సముద్ర ఉష్ణోగ్రతలు ఎక్కువ లోతులలో పెరగడం, తరచుగా సముద్రపు వేడి తరంగాలు, పిహెచ్ విలువ తగ్గడం, సముద్రం వేడెక్కడం, మంచు పలకలు ద్రవీకరణ చెందడం ఇవన్నీ కూడా పర్యావరణ మార్పుల వల్ల వస్తున్నాయి. రానున్న రోజులలో మన దేశం తీవ్రమైన వడగాల్పులతో ఇబ్బందిపడుతుందని వాతావరణ మార్పులపై అంతర ప్రభుత్వాల సంఘం నివేదిక గత సంవత్సరం హెచ్చరించింది. తాజాగా ప్రపంచ బ్యాంకు సైతం ఇదే విషయంపై అనేక ఆందోళనకర విషయాలను తెలిపింది. వేడిగాలుల వల్ల భారత దేశంలోని ప్రజల ఆయుష్షు తగ్గి, పెద్ద సంఖ్యలో మరణాలు సంభవిస్తాయని తెలిపింది. గత సంవత్సరం దేశ రాజధాని ఢిల్లీలో ఏప్రిల్ నెలలో 46డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదైతే ఈ సంవత్సరం ఎండా కాలంలో ఇది మరింత పెరిగే అవకాశం ఉంది. 1981-1990 మధ్యకాలంలో 413 రోజులు, 2011- 2020 మధ్యకాలంలో 600 రోజులు తీవ్రవడగాల్పులు వీచాయని భారత పర్యావరణ విభాగం వెల్లడించింది. అనగా 1990 నుండి 2019లో భారత్‌లో వడగాల్పుల తీవ్రత 15% పెరిగినట్లు లాన్సెట్ నివేదిక తెలిపింది. ఈ విధంగా ఉష్ణోగ్రతలు పెరగడం వల్ల వడగాలులు వీచి వాటి ప్రభావం అనేక వాటిపై కనిపిస్తుంది.

రైతులు, వివిధ కార్యాలయాల్లో సిబ్బంది పనిచేయలేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది. ఉష్ణోగ్రత పెరుగుదల వల్ల భూమిపై ఉన్న జీవులపై కూడా ప్రభావం చూపుతుంది. కోళ్లపెంపకం, గొర్రెలు, మేకల పెంపకం, చెరువులో పెంచే చేపల పెంపకంలో అనుకున్న స్థాయిలో కన్నా దిగుబడి తగ్గుతుంది. ఇవేకాక పాలిచ్చే జంతువులైన ఆవులు, గేదెల్లో కూడా పాల దిగుబడి తగ్గుతుంది. ఉష్ణ తాపం రవాణా వ్యవస్థపై కూడా ప్రభావం చూపి, ఆహార ధాన్యాల రేట్లు పెరిగి, ప్రజలకు భారమవుతుంది. ఆహార ధాన్యాల నిలువల కోసం, వాటిని శీతలీకరణ గిడ్డంగుల్లో ఉంచడానికి, వాటిని చల్లపరచడానికి ఎసిలు, కూలర్లు, ఫ్యాన్లు అవసరమవుతాయి. తద్వారా కరెంటు బిల్లు కూడా అధికంగా వచ్చి నష్టపోయే అవకాశం వుంది. పర్యావరణంలో ఉష్ణోగ్రతల తగ్గుదల కోసం అనేక చర్యలు చేపట్టాలి. చెట్లను అధికంగా నాటడం, వాటిని రక్షించడం ద్వారా కొంతమేర ఉష్ణోగ్రతను అరికట్టవచ్చు.

ఒక్కొక్క గృహానికి అనేక వాహనాలు వాడడం, ఎసి, రిఫ్రిజిరేటర్లు వాడడం వల్ల, మొబైల్ వాడటం, వాటి టవర్ల నుండి వచ్చే రేడియేషన్ ద్వారా, ఫ్యాక్టరీల నుండి వెలువడే వ్యర్థాలను కాల్చడం ద్వారా, వాతావరణం కలుషితమై భూమిపై కార్బన్‌డయాక్సైడ్, కార్బన్ మోనాక్సైడ్ ఎక్కువగా విడుదలై ఓజోన్‌పై ప్రభావం చూపి, భూమిపై ఉష్ణోగ్రత, వడగాలులు పెరుగుతాయి. వీటిని అరికట్టడానికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను రూపొందించి, క్షేత్రస్థాయిలో పకడ్బందీగా అమలు చేసినట్లయితే భూమిపై ఉష్ణతాపాన్ని అరికట్టవచ్చు. క్షీణించిన నేల, పట్టణ పెరుగుదల అన్నీ కూడా పర్యావరణంపై ప్రభావం చూపిస్తాయి. వాతావరణంలో గ్రీన్‌హౌస్ వాయువులు, అతినీలలోహిత కిరణాలు, ఏరోసాల్స్, ఓజోన్లలో దీర్ఘకాలిక మార్పులను పర్యవేక్షించడం వలన వాతావరణ మార్పులు కనబడుతున్నాయి. వేసవిలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలి. ఉష్ణోగ్రతలకు అనుగుణంగా నీరు తాగాలి. ముఖ్యంగా బిపి, మధుమేహ బాధితులు జాగ్రత్త వహించాలి. ప్రతి ఒక్కరూ రోజుకు ఆరు లీటర్ల నీరు తాగాలి. ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ఎండ తీవ్రత ఉన్నప్పుడు బయటకు రాకూడదు. డీహైడ్రేషన్, విరేచనాలు అయితే నీటిలో ఓఆర్ఎస్ పొడి కలిపి తాగాలి. ఏదైనా అనారోగ్య సమస్య తలెత్తితే సమీపంలోని వైద్యులను సంప్రదించాలి.

# రాజీవ్ స్వగృహకు దక్కని మోక్షం

నిరుపయోగంగా ఉన్న రాజీవ్ స్వగృహ ఇళ్లను తమకు కేటాయించాలని పలు ఉద్యోగ సంఘాలు కోరుతున్నాయి. అలాగే జర్నలిస్ట్ సంఘాలుకూడా ఆసక్తిగా ఉన్నాయి. గతంలో ఇళ్లను కేటాయిస్తామని చెప్పినా అది ఫలించలేదు. దశాబ్దకాలం తర్వాత రాజీవ్ స్వగృహ ప్లాట్లకు కదలిక వచ్చినా ఖమ్మం రాజీవ్ స్వగృహకు మాత్రం మోక్షం లభించలేదు. దీంతో కోట్లాది రూపాయలు భవన సముదాయాలు నిరుపయోగంగా ఉండడంతోపాటు చెత్తా చెదారంతో అసంపూర్తిగా శిథిలమయ్యే పరిస్థితి కనిపిస్తోంది. రాష్ట్రంలో ఇప్పటికే నిర్మాణం పూర్తిచేసుకున్న పలు రాజీవ్ స్వగృహ సముదాయాలను ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు వ్యక్తులకు విడివిడిగా ప్లాట్ల వారీగా విక్రయించేందుకు బహిరంగ వేలం వేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలోనే రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10వేల రాజీవ్

స్వగృహ ప్లాట్లను విక్రయించాలని నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం భావించింది. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఖాళీగా ఉన్న ఇళ్లను పేదలకు అప్పగించాలన్న డిమాండ్ ఉంది. కట్టిన ఇళ్లు, ఖాళీస్థలాలను కూడా వేలంలో అమ్మి సొమ్ములు చేసుకోవాలని గత బిఆర్ఎస్ ప్రభుత్వం యోచించింది. ఖమ్మం రాజీవ్ స్వగృహ ప్లాట్లు వేలం పెడితే పలువురు ఆసక్తి చూపుతున్నా... జిల్లా అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ రాజీవ్‌స్వగృహ సమస్యను పట్టించుకోలేక పోయారు. ప్రభుత్వ సొమ్మే కదా మనకేంటి అన్న ధోరణితో వ్యవహరించారు. దీంతో ఖమ్మం రాజీవ్‌స్వగృహ ప్లాట్ల విషయం ఎటూ తేల్చలేక పోయారు. ఉద్యోగులు, అధికారులు, మధ్యతరగతి వర్గాలకు సైతం పక్కా ఇల్లు కల నెరవేర్చాలని దశాబ్దకాలం క్రితం ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం రాజీవ్ స్వగృహ పథకాన్ని ప్రవేశపెట్టింది. రూ.60కోట్లతో ఖమ్మం జిల్లా పోలేపల్లిలో భవనాలు నిర్మించింది. వివిధ ప్రాంతాల్లోని రాజీవ్ స్వగృహ ప్లాట్లను, ఖాళీస్థలాలను అమ్మేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయికమిటీని కూడా నియమించింది. అయితే ఈ వేలం వేసే జాబితాలో ఖమ్మంలోని రాజీవ్ స్వగృహ సముదాయం లేకపోవడంతో ఈ ప్లాట్లను అమ్ముతారా? లేక అలాగే ఉంచుతారా? అన్నది ప్రశ్నార్థకంగా మారింది. వీటిని నిర్మించి పూర్తిచేసి ఇస్తే తీసుకుంటామని ప్రభుత్వ ఉద్యోగులు,




అధికారులు తమ సంఘాల ద్వారా విన్నవించుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో భద్రాచలం, పాల్వంచ, ఇల్లెందు, మణుగూరు, కొత్తగూడెం ఏజెన్సీ ఏరియాలో ఉండడంతో ఖమ్మంలోనే అందరికీ అపార్టుమెంట్లతోపాటు వ్యక్తిగత ఇళ్లు నిర్మించి ఇస్తామని దరఖాస్తులు తీసుకున్నారు. వేలసంఖ్యలో దరఖాస్తులు వచ్చాయి.

అయితే కొందరు మాత్రమే డిపాజిట్లు చెల్లించారు. రాజీవ్ స్వగృహ ధరలు అధికంగా ఉన్నాయని భావించి వాటిని తీసుకోవడానికి ఇష్ట పడలేదు. క్రమంగా ధరలు పెరగడంతో డబుల్‌బెడ్‌రూంధర ప్రైవేటుగా రూ.20నుంచి 30లక్షలు పలుకుతుంది. దీంతో రాజీవ్ స్వగృహ ఇళ్లపై అందరి దృష్టిపడింది.

ఖమ్మంలో నిరుపయోగంగా ఉంటున్న రాజీవ్‌స్వగృహ అపార్టుమెంట్లు, స్థలం తమకు కేటాయిస్తే డబ్బులు చెల్లిస్తామని తెలంగాణ గెజిటెడ్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగ సంఘాలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టు సంఘాలు కూడా ప్రభుత్వానికి విన్నవించాయి. అయితే ప్రభుత్వం ఈ విషయంలో ఇప్పటివరకు నిర్ణయం తీసుకోలేదు.

# కొండగట్టులో ఏటా తాగునీటి ఎద్దడి



వేసవి వస్తుందంటే ప్రముఖ పుణ్యక్షేత్రం కొండపైన తాగునీటి సమస్య తీవ్రంగా ఉంటోంది. ఏటా సమస్యల ఉన్నా శాశ్వత పరిష్కారం దక్కడం లేదు. గతంలోఅధికారంలో ఉండగా నాటి సిఎం కెసిఆర్ సందర్శించి నిధుల విడుదలకు ప్రకటన చేశారు. కానీ రూపాయి విడుదల కాలేదు..చుక్కనీరు రాలేదు. యేటా హనుమాన్ జయంత్యుత్సవాలకు ట్యాంకర్ల ద్వారా నీరు తెప్పించాల్సిన పరిస్థితి ఉంది. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు కోనేరులో స్నానాలు చేద్దామంటే మురికి నీరు ఉండటంతో తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. రెండవ కోనేరును నిర్మించినా నీరు లేకపోవడంతో నిరుపయోగంగా ఉంది. శాశ్వత పరిష్కారం కోసం సంతల లొద్ది నుంచి నీటిని కొండపైకి తరలించాలని ప్రతిపాదనలు ఉన్నా నిధుల లేమితో వెనుకడుగు వేస్తున్నారు. ఎండాకాలంలోనైతే భక్తులు కొండపై కాలు పెట్టడానికి కూడా వీలు లేకుండాపోతుంది. ఆలయం చుట్టూ షెడ్ల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. మూత్ర శాలలు, స్నానాల గదులు లేకపోవడంతో ఆరుబయటే మల విసర్జనతో పాటు స్నానాలు చేయాల్సిన పరిస్థితి ఉంది. ఎండాకాలంలో ఈ సమస్య మరింత తీవ్రం అవుతోంది. కొండగట్టు అంజన్న దేవాలయంపై ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని ఇక్కడికి వస్తున్న భక్తులు ఆరోపిస్తున్నారు. యేటా భక్తులు పెరుగుతున్నా సౌకర్యాలు మెరుగుపడటం లేదు. యేటా లక్షలాది మంది భక్తులతో కిటకిటలాడే ఆలయం వద్ద భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. తాగునీరు లేకపోవడంతో పాటు బస చేసేందుకు కనీస సౌకర్యాలు లేవు. దీక్షాపరులు నానా అగచాట్లు పడుతుంటారు. భక్తుల సౌకర్యార్థం కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానంలో అభివృద్ధి పనులు చేపట్టాలని ఆలయ అధికారులు రూ.15 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినా బుట్ట దాఖలయ్యాయి. కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధానంలో రూ.100 కోట్లతో మాస్టర్ ప్లాన్ కాగితాలకే పరిమితమైంది. కొండపై వెలసిన ఆంజనేయ స్వామి దేవస్థానానికి దాదాపు 500 ఏళ్ల చరిత్ర ఉంది. నలుమూలల నుంచి భక్తులు వస్తుంటారు. యేటా ఇక్కడ చైత్ర పౌర్ణమి రోజున చిన్న హనుమాన్ జయంతి, పూర్వాభాద్ర నక్షత, వైశాఖ బహుళ దశమి రోజున పెద్ద హనుమాన్ జయంతి వేడుకలు నిర్వహిస్తుంటారు. ఈ రెండు జయంతిలకు కొండగట్టుకు దాదాపు 6 లక్షల మంది దీక్షాపరులు వచ్చి స్వామివారిని దర్శించుకుని మాల విరమణ చేస్తారు. చిన్న హనుమాన్ జయంతి ఐదు రోజుల పాటు జరుగుతుండగా, 3.50 లక్షల మంది దీక్షాపరులు కొండపైకి వస్తుంటారు.

పెద్ద హనుమాన్ జయంతి మూడు రోజుల పాటు జరుగుతుండగా, 2.50 లక్షల మందికి పైగానే భక్తులు వస్తుంటారు. దీనికి తోడు ప్రతి మంగళవారం, శనివారం భక్తుల రద్దీ ఎక్కువగానే ఉంటుంది. శ్రావణ మాసంలో భక్తుల తాకిడి చెప్పనలవి కాదు. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని నాయకులు పేర్కొని ఆరేళ్లు అవుతున్నా ఒక్క రూపాయి కూడా విడుదల చేయలేదు. యేటా ఈ ఆలయానికి రూ.20 కోట్ల మేరకు ఆదాయం వస్తుందని అంచనా. ఆదాయం కూడా భారీగానే వస్తున్నా సర్కారు మాత్రం అభివృద్ధి కోసం నిధులు విడుదల చేయడం లేదు. రూ.100 కోట్లతో కొండపైన అభివృద్ధి పనులు చేపట్టేందుకు గతంలో ప్రతిపాదనలు కూడా తయారు చేశారు. కొండపైన ప్రధాన సమస్య వసతి గృహాలు లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు రాత్రి పూట బస చేసేందుకు ఎలాంటి సౌకర్యాలు లేవు. కొండగట్టుపైకి మరో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టాలని అధికారులు ప్రతిపాదనలు కూడా తయారు చేశారు.

అధికారులు, నాయకులు హడావిడి చేసి ఆరేడు మాసాలవుతున్నా ఇప్పటికీ అతీగతీ లేదు. దీంతో కొండగట్టు అంటేనే భక్తులు భయపడాల్సిన పరిస్థితి వస్తుంది.

## తెలంగాణ ప్రభుత్వం దూదేకుల
# కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి
### దూదేకుల సంఘం రాష్ట్ర నాయకులు మొహినిద్దీన్ భాష



హైదరాబాద్ వెలుతురు మార్చి 13:
గత ప్రభుత్వం మాకు తగిన న్యాయం చేయలేదని మేము దూదేకుల నూర్ భాషా కులం కలిసికట్టుగా అందరం ఊర్లలో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడి గెలిపించుకున్నాం కానీ 16 కార్పొరేషన్లలో మా దూదేకుల కులానికి అన్యాయం జరిగింది. స్వతంత్రం వచ్చినప్పటి నుండి హైదరాబాదులో మా కులానికి ఎలాంటి రాజకీయ లబ్ధి చేకూర్చలేదు ఏ పార్టీ కోటి ఆశలతోనే మా రేవంతన్న నాయకత్వం వర్ధిల్లాలి అని మేము కాంగ్రెస్ పార్టీకి అండగా నిలబడ్డాం మా కులానికి కూడా ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించాలి మాకు మైనార్టీ వాళ్ళతో సమానంగా రాజకీయ గా నామినేట్ పోస్టులలో కూడా తగిన స్థానం కల్పించాలని ముఖ్యమంత్రి గారిని మా కులం మీద కొంచెం దయచేసి మాకు న్యాయం చేస్తారని నమ్మకంతోని దూదేకుల సమాజం ఎదురుచూస్తుంది గ్రేటర్ హైదరాబాద్ టౌన్ ప్రెసిడెంట్. ఎండి. మోహినుద్దీన్ పాషా భాయ్ మీర్పేట్ బాలాపూర్ మండల్.

## మాట నిలబెట్టుకున్న తెలంగాణ
# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు
### రాష్ట్ర ముదిరాజ్ సంఘం తరుపున ప్రత్యేక ధన్యవాదాలు
### ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడంపై అభినందనీయం



పెద్దపెల్లి జిల్లా వెలుతురు మార్చి 13:
ముదిరాజ్ ప్రజల సంతోషకరమైన రోజు ఈ రోజు తెలంగాణ వచ్చినప్పటి నుండి కోటి ఆశలతో ఎదురుచూస్తున్న ముదిరాజ్ ప్రజలకు గొప్ప వరం.
నాయకులు మారుతున్నారు మరియు పార్టీలు మారుతున్నాయి. కానీ ముదిరాజులను పట్టించుకున్న పాపన పోలేదు. ముదిరాజులను కేవలం ఓట్లు వేసే యంత్రాలుగానే వాడుకున్నారు బీసీ వర్గంలో ముదిరాజ్ సామాజిక వర్గమే చాలా పెద్దది దాదాపు 75 లక్షల జనాభా ఉన్న ఇప్పటివరకు ప్రభుత్వం ఎలాంటి సహాయం అందలేదు. స్వాతంత్రం వచ్చిన కానుంచి ఎలాంటి పథకాలకు మరియు రాజకీయ భవిష్యత్తు నోచుకోలేదు. ఇప్పటివరకు మా వర్గాన్ని గుర్తించిన పాపన పోలేదు ముదిరాజ్ లకు ఇప్పటివరకు సరైన గుర్తింపు లేదు ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి గారు . ప్రత్యేక చొరవ తీసుకొని ముదిరాజ్ కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు రాష్ట్ర ముదిరాజ్ సంఘం తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నారు .

# బీసీ కులాల కార్పొరేషన్ల ఏర్పాటును స్వాగతిస్తున్నం...
### అన్ని కులాలకు కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలి
### కార్పొరేషన్లకు పాలకమండలం నియమించాలి
### బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



హైదరాబాద్ వెలుతురు మార్చి 13:
తెలంగాణ రాష్ట్రంలో నిన్న జరిగిన రాష్ట్ర మంత్రిమండలి సమావేశంలో నూతనంగా 8 బీసీ కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు

ఇప్పటికె బీసీ కులాల్లో కొనసాగుతున్న 11 కులాల బీసీ ఫెడరేషన్‌లను రద్దుచేసి వాటి స్థానంలో కార్పొరేషన్‌గా మార్చాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగె ఇదే సమయంలో బీసీలలో కార్పొరేషన్‌లు లెని ఇంకా అనేక వృత్తి కులాలు ఉన్నాయని ఈ వృత్తి కులాలకు కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు


అలాగె గతంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసిన పాలకమండల్లను నియమించకుండా విస్మరించరాని, ప్రస్తుతం ప్రభుత్వం అయినా బీసీ కులాలలో ఉన్నటువంటి కార్పొరేషన్లకు అలాగే బీసీ, ఎంబీసీ కార్పొరేషన్లకు తక్షణమే పాలకమండల్లు నియమించి ప్రతి కార్పొరేషన్ కు వంద కోట్లు రూపాయల బడ్జెట్ను కేటాయించాలని ఆయన విజ్ఞప్తి చేశారు



**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:**
**ఈనెల 16న నాయొక్క వివాహా వేడుకకు రావాల్సిందిగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి వర్యులు బి.ఆర్.యస్ పార్టీ అధినేత గౌ".శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వివాహా పత్రికను అందించి భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ గౌడ్ ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది**









# కరాటే విద్యతో మానసిక ధైర్యం వస్తుంది

## సేఫా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్

**శంకర్‌పల్లి, మార్చి 13 (వెలుతురు) :** నేడు సమాజంలో పెరుగుతున్న అసాంఘిక కార్యరలాపాలను ఎదుర్కోవడానికి, ఆత్మరక్షణకు యువతీ యవకులు కరాటే లాంటి విద్యలను నేర్చుకోవాలని శంకర్ పల్లి సేఫా ఫౌండేషన్ అధ్యక్షుడు నరేష్ కుమార్ పేర్కొన్నారు. ఇటీవల మెదక్ జిల్లా, మనోహర్ బాద్ మండలంలో జరిగిన జాతీయ స్థాయు 2వ కరాటే పోటీలలో బెల్టలు సాధించిన శంకర్ పల్లి ఎల్.బీ.కే. బూడూఖాన్ కరాటే అకాడమీ విధ్యార్థులను బుధవారం సేవాఫండేషన్ అభినందించడం జరిగినది. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు మాట్లాడుతూ లక్ష్మీ, జనార్ధన్, హార్ధిక్ రెడ్డి లు రజత పథకాలను, వర్ణిత్ రెడ్డి బంగారు పథకాలను సాధించడం గర్వకారణమని అన్నారు. కరాటేతో శారీరక ధృఢత్వం లభించి, ఆరోగ్యంగా ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు సీ.జైరాంరెడ్డి, లిటిల్ స్టార్ కరెస్పాండెంట్ సంజిత్ కుమార్, టీచర్లు శ్రీనివాస్, ఆనంద్ లు పాల్గొన్నారు.

# కులాన్ని యూనిట్‌గా తీసుకొని పద్మశాలి కార్పొరేషన్ ప్రకటించడం అభినందనీయం: కందగట్ల స్వామి

**హైదరాబాద్ వెలుతురు మార్చి 13:** కులాన్ని యూనిట్గా తీసుకొని పద్మశాలి కార్పొరేషన్ ప్రకటించడం చాలా సంతోషదాయకమని అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడు కందగంట్ల స్వామి తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి మాచర్ల రామచందర్ రావు ,అఖిల భారత పద్మశాలి సంఘం మహిళా విభాగం జాతీయ అధ్యక్షురాలు వనం దుష్యంతల, భారత పద్మశాలి ఇంజనీర్ విభాగం అధ్యక్షులు పుట్ట పాండురంగయ్య, అఖిలభారత పద్మశాలి యువజన విభాగం జాతీయ ఇంచార్జ్ అవ్వారి భాస్కర్ లు బుధవారం నారాయణగూడ పద్మశాలి భవన్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రంలో 30 లక్షల పైగా జనాభా కలిగి ఉన్న పద్మశాలీలకు కార్పొ రేషన్ ఏర్పాటు చేయడం చాలా



సంతోషదాయకమని దీని ద్వారా వివిధ వృత్తుల్లో, వ్యాపారాల్లో స్థిరపడ్డ పద్మశాలీలు వ్యక్తిగత రుణాలు తీసుకొని వారి అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందన్నారు కావున ప్రభుత్వాలు కార్పొరేషన్ ఏర్పాటుకే పరిమితం కాకుండా కార్పొరేషన్ కి 2500 కోట్ల నిధిని జమ చేయాలని కోరారు ఏ ప్రభుత్వం ఇప్పటివరకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని దీన్ని ఏర్పాటు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు రాష్ట్ర మంత్రివర్గానికి పద్మశాలి సమాజం తరఫున ధన్యవాదాలు తెలుపుతున్నాం ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం మహిళా విభాగం అధ్యక్షురాలు , ప్రధాన కార్యదర్శి గుంటుక రూప, చిన్నకోట్ల స్వప్న, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు పెద్ది జగదీష్, రాపోలు జ్ఞానేశ్వర్, అసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు నల్ల కనకయ్య సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మ్యక మల్లేశం, తెలంగాణ మహిళా విభాగం ట్రెజరర్ విభాగం నోముల రేఖ, అఖిలభారత మీడియా విభాగం చెరుపెల్లి వర్ణ లీల, పూర్ణిమ , పుట్ట రుషికృష్ణ, జెల్ల నరేందర్ తదితరులు పాల్గొన్నారు

# జిల్లా స్థాయి భగవద్గీత శ్లోకాల పోటీల్లో సత్తా చాటిన సంకల్ప్ విద్యాపీఠం విద్యార్థులు

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** వికారాబాద్ పట్టణ మున్సిపల్ పరిధిలోని ఇటీవల ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి భగవద్గీత శ్లోకాల పోటీలా వికారాబాద్ పట్టణంలోని సంకల్ప్ విద్యాపీఠం విద్యార్థులు 7 వ తరగతికి చెందిన తిరుమల్ తనుశ్రీ కి మొదటి బహుమతిగా సైకిల్ ను, అదేవిధంగా 9 వ తరగతికి




చెందిన భువన కృతి, 10 వ తరగతికి చెందిన ప్రణవి రెడ్డి, ద్వితీయ, తృతీయ బహుమతులను సాధించారు. బహుమతులు పొందిన విద్యార్థులను పాఠశాల చైర్మన్ ధనశెట్టి మళిగి , ప్రిన్సిపాల్ ప్రభాకర్ మరియు ఉపాధ్యాయులు అభినందించారు.

# బొక్క బాల్ రెడ్డి ఇంటికి వచ్చిన ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డి

**రాజేంద్రనగర్ (వెలుతురు):** బీజేపీ రాష్ట్ర నాయకుడు బొక్క బాల్ రెడ్డి నివాసానికి కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి వచ్చారు. ఈ సందర్భంగా నియోజికవర్గంలో పార్టీకి సంబంధిచిన విషయాలు బొక్క బాల్ రెడ్డి తో చర్చించడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే ను కలిసిన వారిలో బీజేపీ పార్టీ నాయకులూ డివిజన్ అధ్యక్షులు బాబురావు విట్టల్ కీర్తి శ్రీను గౌనె శ్రీకంత్ రెడ్డి కొంగళ్ల నవీన్ అజయ్ కాంత్ రెడ్డి వాసు రాజమహేష్ పెంట రెడ్డి రాజారమేష్ పార్టీ నాయకులూ కార్యకర్తలను కలవడం జరిగింది.







# నేను మీ పాలకున్ని కాదు సేవకున్ని

## నిండుమనసుతో ఆశీర్వదించండి : మౌలాలిలో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న ఈటల రాజేందర్

**మౌలాలి వెలుతురు మార్చి 13:** జనధన్ అకౌంట్ ఓపెన్ అయ్యాక భారతదేశంలో ప్రతిఒక్కరికి అకౌంట్స్ ఉన్నాయి. చదువురాని అమాయకులు కూడా డిజిటల్ ట్రాన్సాంక్షన్ వాడుతున్నారు. డిజిటల్ పూర్తిగా రావడానికి అమెరికాలో పదేళ్లు పడితే, మనదగ్గర మూడేళ్ళే పట్టింది.
ఇటుకతో కొడితే రాయితో కొడతాం అన్నట్టు పుల్వామా దాడి చేసిన టెర్రరిస్టులపై సర్జికల్ స్ట్రైక్ చేసారు నరేంద్ర మోడీ.
ఆయన వయసు 70 ఏళ్లు అయినా ఆలోచనలు యువకుని మాదిరిగా ఉంటాయి.
రష్యా ఉక్రెయిన్ మధ్య యుద్ధం జరుగుతుంటే యుద్ధాన్ని ఆరు గంటల పాటు ఆపి మన విద్యార్థులను కాపాడిన చరిత్ర మోదీ గారిది. యుద్ధం జరిగేటప్పుడు దాన్ని ఆపిన నాయకుడు ప్రపంచచరిత్రలో ఇంకొకరు లేరు. నావీలో శిక్షపడిన సైనికులను తిరిగి తీసుకొచ్చుకున్నాం. మోదీ గారు వచ్చాక భారత్ జోలికి వస్తే ఖబర్దార్ అనే భయం కలిపించారు.
మోదీ పాలనలో విమానాశ్రయాల సంఖ్య డబుల్ అయ్యింది
అప్పుడు రోజుకు 11 కిలోమీటర్ల నేషనల్ హైవేలు నిర్మిస్తే ఇప్పుడు 28 కిలోమీటర్లు వేస్తున్నారు.
మౌలికవసతుల మీద ఎక్కువ ఖర్చుపెడుతున్న దేశం మనది.
ఒకప్పుడు మేడ్ ఇన్ చైనా, జపాన్ కానీ ఇప్పుడు మేడ్ ఇన్ ఇండియా.
ప్రపంచంలో సెల్ ఫోన్ తయారీలో రెండవ దేశం భారత్.
సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ 600 కోట్లు
కాచిగూడ రైల్వే స్టేషన్ 400 కోట్లు
నాంపల్లి రైల్వే స్టేషన్ 350 కోట్లతో బాగు చేస్తున్నారు.
ఉత్తగా గీకి సున్నాలు వేయడం కాదు వాటి రూపురేఖలే



మారుస్తున్నారు.
500 ఏళ్ల నుండి ఎదురుచూస్తున్న రామమందిరాన్ని కట్టి 140 కోట్ల ప్రజల విశ్వాసాన్ని కాపాడారు.
అరబ్ దేశంలో కూడా గుడి కట్టించిన మహనీయుడు నరేంద్ర మోదీ.
నాజీవితం తెరిచిన పుస్తకం.
నేను రాజకీయనాయకుణ్ణి అని గర్వంగా చెప్తున్న.
రాజకీయనాయకుడు గొప్పగా ఎదిగిన వాడై ఉండాలి. ప్రజల బాధలు తీర్చే వాడై ఉండాలి.
మోదీ గారికి దేశప్రజలే ఆయన కుటుంబం. ఊరికే ఆయన్ను ప్రేమించడం లేదు.
నేను మీ పాలకున్ని కాదు సేవకున్ని అని చేపుకుంటున్నారు.
మున్సిపల్ కార్మికుల కాళ్ళు కడిగిన ప్రధాని ఎవరైనా ఉన్నారా?
వారి స్థాయిని పెంచిన వారు మోడీ.
గోకుల్ చాట్, సాయిబాబా గుడి పేలుళ్లు ఈ పదేళ్లలో లేవు.
వ్యాపారస్తులు కూడా మోదీ గారికే ఓటు వేస్తాం అంటున్నారు.
ప్రశాంతంగా ఉన్నాం అంటున్నారు.
ప్రతిపక్షాల వారు 200 కోట్లను పెట్టేవాళ్లను వెతుకుతున్నారు.
డబ్బులు పట్టుకుని వస్తారు. అప్రమత్తంగా ఉండండి.
మొన్న హుజూరాబాద్ లో నన్ను దొంగదెబ్బ కొట్టి గెలిచారు
కేసీఆర్ డైరెక్షన్లో తడిబట్టలమీద.. చచ్చిపోతాం అని బ్లాక్ మెయిల్ చేసి గెలిచారు.
చెడపకురా చెడేవు అన్నట్టు అయ్యారు.
మల్కాజిగిరి వారు చైతన్యవంతులు నచ్చితే నెత్తికి ఎత్తు కుంటారు. లేదంటే బండకేసి కొడతారు. మంచి ఎందో చెడు ఏందో తెల్సినవాళ్లు.
మోదీ గారు 370 సీట్లను గెలవాలనుకుంటున్నారు, అందులో మల్కాజిగిరి కూడా ఉండాలని నేను మిమ్ముల్ని ఓటు అడగడానికి వచ్చాను.
నిండుమనసుతో ఆశీర్వదించండి.

# టంగటూరులో ముగ్గురు కుమారులను చంపి తాను ఉరి వేసుకున్న తండ్రి కేసును ఛేదించిన పోలీసులు

## డబ్బులు కట్టిన సభ్యులు మరియు విలేఖరుల ఒత్తిడి భరించలేకే రవి చావాలని నిర్ణయం తీసుకున్నాడు

## ప్రెస్ మీట్‌లో వివరాలు వెల్లడించిన పోలీసులు

**శంకర్‌పల్లి మార్చి 13 (వెలుతురు):** రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన మోకిల పోలీస్ స్టేషన్ పరిధి టంగుటూరు గ్రామంలో ముగ్గురు కొడుకులను హత్య చేసి తాను ఆత్మహత్య చేసుకున్న ఘటనలో అసలు కారణాలను పోలీసులు వెల్లడించారు. మృతుడు
నీరటి రవి భార్య శ్రీలత ఇచ్చిన కంప్లైంట్ ఆధారంగా దర్యాప్తు చేసిన పోలీసులు నలుగురి మృతికి కారకులైన వారిని గుర్తించారు. వీరిలో ఐదుగురు విలేఖరులు కాగా . ఒక హోం గార్డు. ఇతరులు ఉన్నారు.
ఏ1 తిరుపతి రావు, ఏ2 మంగలి శ్రీనివాస్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్, ఏ3 కురుమ శ్రీనివాస్ ఈనాడు రిపోర్టర్, ఏ4 వడ్డే మహేష్ నమస్తే తెలంగాణ, ఏ5 సిరిపురం శ్రీనివాస్ రెడ్డి వార్తా పేపర్, ఏ6 సంకే ప్రవీణ్ కుమార్ సాక్షి రిపోర్టర్, ఏ7 ఆలూరు రాజు, ఏ8 మనీలా, ఏ9 రామకృష్ణలని పోలీసులు తెలిపారు. టంగుటూరు గ్రామంలో నీరటి రవి తన ఇంటిలో తన ముగ్గురు కుమారులకు మెడకు తాడుతో ఉరిబిగించి చంపి తాను కూడా తను కొత్తగా నిర్మించుకుంటున్నటువంటి ఫంక్షన్ హాల్ దగ్గర రేకుల షెడ్డులో ఉరివేసుకొని చనిపోయిన విషయం అందరికీ తెలిసిందే. ఈ సంఘటనలో మృతుడి భార్య నీరటి శ్రీలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు కేసు వివరాలను విలేకరుల ప్రెస్ మీట్ లో తెలియజేస్తూ నీరటి రవి జుల్కల్ గ్రామంలోని అగ్రికల్చర్ ఆఫీస్ నందు సూపర్వైజర్ గా పనిచేసే సమయంలో 2022వ సంవత్సరంలో రవి కంపెనీ పని నిమిత్తం గుంటూరుకు వెళ్ళగా అక్కడ రవికి తిరుపతిరావు అనే వ్యక్తి పరిచయం అయి జిఎస్ఎన్ ఫౌండేషన్ మనీ సర్కులేషన్ స్కీం విజయనగరం కి సంబంధించిన దాని గురించి వివరించి రవిని దాంట్లో మెంబర్గా చేర్పించినారు జిఎస్ఎన్ ఫౌండేషన్లో ముందుగా 2000 రూపాయలు పెడితే 45 రోజుల తర్వాత కట్టిన డబ్బులు మొత్తం తిరిగి ఇచ్చి తర్వాత ప్రతినెల 1000 రూపాయల చొప్పున ఆరు నెలల వరకు ఇచ్చేవారు. అట్టి విషయంలో రవి డిసెంబర్ 2022 నుండి తన ఊరి వారితో మరియు తనకు పరిచయం ఉన్న వారితో జిఎస్ఎన్ ఫౌండేషన్ లో పెద్ద మొత్తంలో డబ్బులు కట్టించారు రవి జిఎస్ఎన్ ఫౌండేషన్ తరపున సేకరించిన మొత్తం ను తిరుపతిరావుకు పంపేవారు. తిరుపతిరావు నెల నెల డబ్బులు రవికి పంపగా రవి సభ్యులకు చెల్లించేవాడు ఈ క్రమంలో వ్యాపారం బాగా



నడుస్తున్నందున గత ఎనిమిది నెలల క్రితం రవి తన గ్రామానికి చెందిన నాగళ్ళ శేకర్, సుధాకర్ దగ్గర 39 గంటల భూమిని కొనుగోలు చేసుకుని అందులో తన ముగ్గురు పిల్లల పేరు మీద ఎస్ఎంయు ఫంక్షన్ హాల్ కట్టిస్తున్నాడు అయితే గత మూడు నెలల నుండి జిఎస్ఎన్ ఫౌండేషన్ తరపున తిరుపతిరావు డబ్బులు చెల్లించకపోవడంతో రవిని గ్రామస్తులు మరియు చుట్టుపక్కల గ్రామాల సభ్యులు డబ్బులు గురించి తరచుగా ఒత్తిడి చేయడం ప్రారంభించారు. ఇట్టి విషయం అందరికీ బయట తెలియడంతో శంకర్పల్లి మండలానికి చెందిన శ్రీనివాస్ ఏబీఎన్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్, కడుమూరి శ్రీనివాస్ ఈనాడు రిపోర్టర్, నమస్తే తెలంగాణ రిపోర్టర్ వడ్డే మహేష్, సాక్షి రిపోర్టర్ సానికె ప్రవీణ్ కుమార్, వార్త రిపోర్టర్ సిరిపురం శ్రీనివాస్ రెడ్డి రవిని బెదిరించి నీవు జిఎస్ఎన్ ఫౌండేషన్ పేరు మీద పబ్లిక్ దగ్గర డబ్బులు కట్టించి తిరిగి వారికి ఇవ్వకుండా మోసం చేసినావు అని మరియు ప్రభుత్వ భూమిలో ఫంక్షన్ హాల్ కట్టుచున్నావు అని మేము న్యూస్ పేపర్ లో రాస్తాము అని బెదిరించి దానికి గాను నీవు 20 లక్షల రూపాయలు ఇస్తే మేము న్యూస్ పేపర్లో వ్రాయమని బ్లాక్మెయిల్ చేసి బెదిరించగా మృతుడు నీరటి రవి ఫిబ్రవరి 19 నాడు తన భార్య బంగారు పుస్తెలతాడు మరియు నల్లపూసల దండ తాకట్టుపెట్టి రెండు లక్షల 50 వేల రూపాయలు విలేకరులకు ఇచ్చారు మరియు శంకర్ పల్లి లో ఉండే నాగరాజు అతని భార్య మనీలా కూడా ఇట్టి సంస్థలో డబ్బులు పెట్టినందున వారు కూడా డబ్బుల గురించి రవిని ఎక్కువగా ఒత్తిడి చేయగా రవి తన భార్య పేరు ఉన్న రావులపల్లి గ్రామంలో అంతకుముందే కొన్న రెండు ప్లాట్లకు సంబంధించిన డాక్యుమెంట్లను శంకర్పల్లి లో ఉండే తమ్ములి శివకుమార్ వద్ద తాకట్టుపెట్టి 18 లక్షల రూపాయలు తీసుకొని నాగరాజుకు ఇచ్చినాడు అయినా మిగతా డబ్బుల గురించి




ఆంధ్రజ్యోతి రిపోర్టర్ | ఈనాడు రిపోర్టర్ | వార్తా రిపోర్టర్ | సాక్షి రిపోర్టర్ | నమస్తే తెలంగాణ రిపోర్టర్

విలేకరులు ఒత్తిడి చేయగా రవి వారి బాధలు తట్టుకోలేక చావాలని నిర్ణయించుకొని తాను చస్తే తన పిల్లలు అనాథలు అవుతారని ఈనెల మూడవ తేదీన రాత్రి సమయంలో తన ముగ్గురు కొడుకులకు తాడు బిగించి ఉరివేసి చంపి తాను కూడా తాను కొత్తగా నిర్మించుకున్నటువంటి ఫంక్షన్ హాల్ లోని షెడ్‌లో ఉరివేసుకొని చనిపోయాడు.
ఇందులో భాగంగా ఇద్దరు రిపోర్టర్లు ప్రవీణ్ మరియు శ్రీనివాస్ రెడ్డి మా కస్టడీలో ఉన్నారు, మిగతా రిపోర్టర్లు పరారీలో ఉన్నారు అని పోలీసులు తెలిపారు.

# అర్ధరాత్రి దొంగల హాల్‌చల్ : పట్టుకున్న కాలనీ వాసులు

**మేడిపల్లి: వెలుతురు:** మేడిపల్లి పీఎస్ పరిధిలోని బోడుప్పల్ కార్పొరేషన్ లో దొంగలు హాల్ చల్ చేశారు. అర్ధరాత్రి ఇంట్లోకి చొరబడి దొంగతనానికి ప్రయత్నం చేయడంతో వేంటనే తేరుకున్న కాలనీ వాసులు, ఇంటి యజమానులు సదరు దొంగను పట్టుకుని స్థానిక పోలీసులకు అప్పగించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో బుధవారం నాడు తెల్లవారు జామున చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బోడుప్పల్ కార్పొరేషన్ పరిధిలోని రామలింగం కాలనీ పేజ్ -2లో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాక ప్రకారం రామలింగం కాలనీ ఫేజ్ 2 లో అర్ధరాత్రి దాటిన అనంతరం ఒక వ్యక్తి ఒక ఇంట్లోకి



ప్రవేశించిన అలికిడి రావడంతో అప్రమత్తం అయిన సదరు ఇంటి యాజమాని,కాలనీ వాసులు చాకచక్యంగా దొంగను పట్టుకోవడం జరిగింది. రామలింగం కాలనీలో విదేశి మహిళలు అద్దెకు ఉంటుండంతో అసలు కాలనీలో ఎం జరుగుతుందోనని కాలనీ వాసులు వాపోతున్నారు. గత నాలుగు ఐదు నెలల నుండి కాలనీలో విదేశీ మహిళలు ఓ ఇంట్లో పెంటు హౌస్ లో నివాసం ఉంటున్నారు అప్పటి నుండే కాలనీలో ఎదో జరుగుతుందని అ పెంట్ హౌస్ లోకి పొవాల్సిన వ్యక్తే వేరే ఇంట్లోకి చొరబడినట్లు తెలుస్తుంది. మరీ ఇప్పటికైన స్థానిక పోలీసులు ఇటువంటి సంఘటనలు జరుగకుండా చూడాలని స్థానికులు కోరుకుంటున్నారు.



# ఘనంగా కవిత జన్మదిన వేడుకలు

**కరీంనగర్, వెలుతురు, మార్చి 13:**
నగరం లో భగత్ నగర్ చౌరస్తా వద్ద భారత జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత జన్మదినం సందర్భంగా కరీంనగర్ జిల్లా భారత జాగృతి యువత ఉయ్యాల విష్ణువర్ధన్ గౌడ్ ఆధ్వర్యంలో కేకు కట్ చేసి చిన్నారులకు మిటాయిలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా తాజా మాజీ భారత జాగృతి యువత నాయకులు ఉయ్యాల విష్ణువర్ధన్ గౌడ్, భారత జాగృతి తాజా మాజీ విద్యార్థి విభాగం నాయకులు సత్తు సంతోష్, వంగపల్లి సందీప్ రెడ్డి, బల్మూరి పూర్ణచందర్రావు ,పవన్ చారి, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కవిత్రి శ్రీ కుమ్మరి మొల్ల
# జయంతి వేడుకలు

**వెలుతురు న్యూస్ నారాయణపూర్:**
సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో తొలి తెలుగు మహిళా కవిత్రి శ్రీ కుమ్మరి మొల్ల జయంతి వేడుకలను స్థానిక కుమ్మర సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా



ఎంపీపీ గుత్త ఉమా ప్రేమ్చందర్ రెడ్డి హాజరై వారి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం వారు మాట్లాడుతూ అతిపెద్ద కుటుంబంలో పుట్టినటువంటి మహిళ చిన్నతనంలో కవిత్వ మీద ఆసక్తితో కవిత్వాన్ని నేర్చుకొని రామాయణాన్ని సంస్కృతం నుండి తెలుగు భాషలోకి అనువదించిన మొదటి మహిళా అని వారిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, కుమ్మర సంఘం అధ్యక్షులు చిలువేరు నరసింహ, కుమ్మరి హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు చిలువేరు అంజయ్య ,మాజీ అధ్యక్షులు చిలువేరు అంజయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏపూరి సతీష్, జిల్లా నాయకులు ప్రేమ్ చందర్ రెడ్డి మందుగుల బాలకృష్ణ, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గ్రామ శాఖ అధ్యక్షులు చంద్రారెడ్డి , సంఘం నాయకులు ముత్యాలు, బొడ్డుపల్లి యాదయ్య, చిలువేరు వెంకటేష్, చిలువేరు సైదులు, బొడ్డుపల్లి శేఖర్, చిలువేరు సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

## నాగ దేవత విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న డా.ఉజ్వల్ రెడ్డి, ఎంపీపీ గిరిధర్ రెడ్డి

**జహీరాబాద్, మార్చి, 13 వెలుతురు:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని కైలాసగిరి శివాలయం ఆవరణలో స్థాపించబడిన శ్రీ అష్టోత్తర సహస్ర నాగదేవత మందిరంలో 1008 నాగదేవత విగ్రహాల ప్రతిష్టాపన మహోత్సవ



కార్యక్రమంలో పాల్గొని నాగదేవతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జహీరాబాద్ పార్లమెంట్ నాయకులు డా.ఉజ్వల్ రెడ్డి, జహీరాబాద్ ఎంపీపీ గిరిధర్ రెడ్డి బుధవారం రోజున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, యన్ యస్ యు ఐ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీగా రఘునందన్ రావుని
# భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

**సిద్దిపేట రూరల్, వెలుతురు మార్చ్13:**
మెదక్ ఎంపీ స్థానాన్ని బీజేపీ కైవసం చేసుకుంటుందని సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వాసరి యదమల్లు ధీమా వ్యక్తం చేశారు. నంగునూర్ మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వాసరి యదమల్లు మాట్లాడుతూ మెదక్ పార్లమెంటు పరిధిలో బీజేపీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈనెల 24న బీజేపీ పార్టీ నిర్వహిస్తున్న విజయ సంకల్పయాత్ర కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొని సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రధాని మోదీ చేసిన అభివృద్ధితో ప్రజలు సంతృప్తిగా ఉన్నారని బీజేపీని గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఉద్యమ నాయకులు స్థానికంగా కార్యకర్తలకు వెన్ను దన్నుగా ఉంటు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి లోబడి పని చేస్తున్న మన ఉమ్మడి మెదక్ జిల్లా ముద్దు బిడ్డ మధవనేని రఘునందన్ రావు కి బీజేపీ ఎంపీ అభ్యర్థిగా ప్రకటించినందున పార్టీ అధిష్ఠానానికి మరియు రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు నరేంద్ర మోదీ చేసిన పనులను ప్రజలకు వివరిస్తూ ఓటు ను అడుగుతామని తెలిపారు.



## స్వార్థం, అవకాశవాద రాజకీయాలు చేసే నాయకులను
# ప్రజలు నమ్మొద్దు.. ఓటు వేయొద్దు..

### ఎర్వగూడ గ్రామ బిజెపి మాజి బూత్ అధ్యక్షుడు మహేందర్ గౌడ్

**శంకర్‌పల్లి మార్చి 13 (వెలుతురు):**
గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయాలలో ఉంటూ అవకాశ వాద రాజకీయాలకు తావిస్తూ ప్రస్తుతం చేవెళ్ల ఎంపీ టికెట్ తనకే వస్తుందని ఉద్దేశంతో ఎప్పుడూ చేవెళ్ల నియోజకవర్గం ప్రజల గురించి ఆలోచించని పట్నం సునీత మహేందర్ రెడ్డి ఇప్పుడు శంకర్పల్లి మండలంలోని కూడా గ్రామంలో హెల్త్ క్యాంపు నిర్వహించడం చాలా సిగ్గుచేటైన విషయమని ఎర్రగుడా గ్రామ బిజెపి బూత్ మాజీ అధ్యక్షులు మహేందర్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీలో పదవులు అనుభవించి సుదీర్ఘంగా రాజకీయ ప్రయోజనాలు పొంది. కష్టాల్లో ఉన్నప్పుడు పెంచి, పెద్ద చేసి తమ స్థాయిలను బట్టి ఎన్నో అవకాశాలను కల్పించిన పార్టీని వదిలిపోవడం ఈ రాజకీయ నాయకులకు ఒక ఫ్యాషన్ అయిపోయింది. ఈ ఇలాంటి నాయకులు తమ పొట్టగూటి కోసం, తమ స్వార్థప్రయోజనాలు, లాభాలు పెంచుకోవడం, అనుభవించడం కోసం, బాధ్యతారాహిత్యంగా డబ్బు ఉందని



అహంకారంతో ఈరోజు ఈ పార్టీలో మరోరోజు ఏ పార్టీలో అన్న చందంగా ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నమ్మిన కార్యకర్తలను, ప్రజలను నట్టేట ముంచిపోయే దౌర్భాగ్యులు, కుసంస్కారులు, సంస్కారహీనులు, శవాలపై చిల్లర మరియు బొంగులు ఏరుకొని తినేటోళ్ళు. తక్కెడ లోని కప్పల్లాగా, బొక్క కోసం వెంపర్లాడే కుక్కల్లాగా మరియు గుంటకాడి నక్కల్లాగా తమ అవసరాల కోసం జంపింగ్ జిపాంగ్ చేసే నాయకులతో జాగ్రత్తగా ఉండాల్సి ఉంది నేడు.

ఇలాంటి దొంగ రాజకీయ నాయకులు ప్రజల కోసం ప్రజాసేవ చేయడం కోసం రాజకీయాల్లో వచ్చాము, వస్తున్నామని చెప్తే ఎలా నమ్మడం ప్రజలకు మేలు చేసే పనిలో పార్టీలు మారుతున్నామని చెప్పడం గొప్ప విషయం, గొప్ప ఘనకార్యంగా మారిపోయింది. ఈమధ్య ఇలాంటి దొంగ రాజకీయ నాయకులకు చెప్పులతో కొట్టిన బుద్ధి రాదు ఈసారి ఎన్నికలలో ఓడగొట్టి ఎలాంటి పదవులు రాకుండా శాశ్వతంగా ఇంట్లో కూర్చోబెడితే గాని రాష్ట్రంలో దేశంలో ఇలాంటి ఆయారాం గయారాం నాయకులకు బుద్ధి రాదు. ఇకనైన ప్రజలు ఇలాంటి అవకాశవాద రాజకీయ నాయకులను నమ్మొద్దని కోరారు.

# పిల్లలు మరణాలు జరగకుండా వైద్య సిబ్బంది జాగ్రత్తపడాలి

### జిల్లా వైద్య అధికారి డాక్టర్ పల్వన్ కుమార్

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సమయపాలన పాటించాలి ఆదేశాలు జారీ..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
వికారాబాద్ జిల్లా పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఉన్న సిబ్బంది మరియు డాక్టర్లు ప్రజలకు అందుబాటులో ఉండి ఆరోగ్య పరిస్థితులను ఎల్లవేళల చూడాలన్నారు. డాక్టర్లు చికిత్సను అందించాలని వైద్యం అధికారులు. సూపర్వైజర్లు సిబ్బందితో జిల్లా వైద్య అధికారి పాల్వాన్ కుమార్ సమావేశం లో పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లా పరిధిలోని ఆరోగ్య కేంద్రాలలో ఉండే డాక్టర్లు మరి సిబ్బంది సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.

మాతృ మరణాలుమరియు శిశు మరణాలుగురించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్ వైసర్ లు మరియు ఆశలతో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. గర్భ దారణ నుండి ప్రసవం వరకు ఏలాంటి ప్రమాదకర లక్షణాలు కనిపించిన వెంటనే సంబంధిత వైద్యాధికారి రెఫర్ చేయాలని అవసరం ఐతే పై స్థాయి ఆసుపత్రులకు తీసు కెళ్లాలని సూచించారు.

వైద్యుల సూచన ప్రకారం చికిత్స అందించి తల్లి, బిడ్డల ప్రాణాలు కాపాడడం మన భాద్యత అని డి ఎం హెచ్ ఓ తెలిపారు.

ఒక సంవత్సరం లోపు పిల్లల మరణాలు జరుగకుండా




వైద్యులు మరియు సిబ్బంది జాగ్రత్తలు వహించాలని, పిల్లలం దరికి వ్యాధి నిరోధక టీకాలు తప్పక ఇవ్వాలని ఆదేశించారు.

ఎండ కాలంలో ప్రజలు వడ దెబ్బకు గురి కాకుండా అవగాహన కల్పించాలని, తలపై టోపీ లేదా గొడుగు వంటి వాటిని వాడి ఎండ నుండి రక్షణ పొందాలని, తరుచుగా నీరు త్రాగాలని, మధ్యాహ్నం ఎండలో తిరగరాదని ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు వడ దెబ్బకు గురి కాకుండా జాగ్రత్త పడేలా అవగాహన కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు.

జిల్లా లోని అన్ని పిహెచ్‌సిలు ఎన్ క్యూ ఏ ఎస్ నిబంధనల ప్రకారంఉండాలని మెడికల్ ఆఫీసర్స్‌ను ఆదేశించారు.

మరియు జాతీయ కీటక జనిత వ్యాధుల నివారణకు సిబ్బందికి శిక్షణఇవ్వడం జరిగింది.

# చేవెళ్ల గడ్డా... కాంగ్రెస్ అడ్డా..

### లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యం..!!

### నవాబుపేటలో బిఆర్ఎస్ బిజెపి పార్టీలను బేజారు చేస్తున్న కాంగ్రెస్..

### నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి..!!

**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):**
లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యమని నవాబుపేట్ మండల కాంగ్రెస్ పార్టీవర్కింగ్ ప్రెసిడెంట్ సామ వెంకట్ రెడ్డి పేర్కొన్నారు. నవాబుపేట మండల పరిధిలోని వివిధ గ్రామా లలో ఉన్న సమస్యలను గృహ నిర్మాణాలను శ్యామలంగా ఉండే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని వెంకట్ రెడ్డి తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తప్పకుండా అమలు చేస్తుందని అన్నారుకాంగ్రెస్ శ్రేణుల విస్తృతస్థాయి సమీక్ష సమావేశంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ విజయంకోసం ప్రతీ కార్యకర్త కృషి చేయాలని వివరించారు. నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ



పథకాలను గడప గడపకు తీసుకె ళ్లాలన్నారు. ఈ విషయంలో ఓటర్లను చైతన్య పరచాల్సిన బాధ్యత ఏజెంట్లు తీసుకోవాల న్నారు. చేవెళ్ల ఎంపీ పట్నం సునీత మహేందర్ రెడ్డి కీ అవకాశం వచ్చిన శుభ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి నీ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కంకణం కట్టుకొని ఎంపీగా గెలిపించాని ఆయన అన్నారు.

ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా నవాబుపేట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బి బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మనుసుదన్ రెడ్డి , చిట్టి గీద్ద ఎంపీటీసీ ఎగ్బాన్, కొండల్ యాదవ్, ఆర్కతల ఎంపీటీసీ యాదయ్య మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, నవాబుపేట మహిళా మండలం పార్టీ అధ్యక్షురాలు ప్రభావతి, వడ్డే రాములు , రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ గణపురం ప్రసాద్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు శివప్రసాద్, మండల సీనియర్ నాయకుడు సదానందం, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు రామకృష్ణ,తలారి శేఖర్, పులుమామిడి గ్రామ పార్టీ అధ్యక్షుడు ప్రభాకర్రెడ్డి, సంగమేష్, మాదారం మాజీ సర్పంచ్ రాములు, అర్కతల మాజీ ఉపసర్పంచ్ సంగారెడ్డిమీనన్ మల్లేష్, మాదారం మల్లేశం, గేట్ వనంపల్లి ప్రసాద్, బండి గౌడ్,దాన నర్సింలు, పరమటి గోపాల్ రెడ్డి, అంతి రెడ్డి గారి బుచ్చిరెడ్డి నాయకులు కార్యకర్తలు తదితరులుపాల్గొన్నారు.

# పట్టణంలోని మసీదుల దగ్గర అన్ని సౌకర్యాలు కల్పించాలి..

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభమైన సందర్భంగా వికారాబాద్ పట్టణంలోని మసీదుల దగ్గర పారిశుద్ధ్య నిర్వహణ, వీధి దీపాలు, మంచినీటి సదుపాయం కల్పించాలని ఈరోజు వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్కి తన చాంబర్లో ముస్లిం మైనారిటీ నాయకులు మెమోరండం అందించారు. అందుకు వెంటనే స్పందించిన చైర్ పర్సన్ మంజుల రమేష్ మున్సిపల్ అధికారులతో మాట్లాడి మసీదుల దగ్గర పారిశుద్ధ్య నిర్వహణతో పాటు ఎక్కడైతే వీధి దీపాలు లేవో అక్కడ వెంటనే వీధి దీపాలు ఏర్పాటు చేసి, మంచినీటి సదుపాయం కూడా కల్పించాలని ఆదేశించారు. అడిగిన వెంటనే స్పందించడంతో చైర్ పర్సన్ మైనారిటీ నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

చైర్ పర్సన్ ని కలిసిన వారిలో కో ఆప్షన్ సభ్యులు, ఎర్రవల్లి జాఫర్, వికారాబాద్ నియోజకవర్గం మైనారిటీ చైర్మన్ సర్ఫరాజ్, వికారాబాద్ పట్టణ మైనారిటీ ప్రెసిడెంట్ హాజీ పాషా, వికారాబాద్ పట్టణ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ ఫరూక్, వికారాబాద్ టౌన్ జనరల్ సెక్రెటరీ ముస్తాక్, కొత్తగాడి ఉస్మాన్, జహంగీర్, మహమ్మద్, లాల్ మహమ్మద్, జిలాని, ఖలేద్, మౌలానా, కుట్బుద్దిన్ తదితరులు ఉన్నారు.





## పిల్లలలో సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్‌ఫెయిర్‌లు ఎంతగానో ఉపయోగపడతాయి

### వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్...

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):**
పిల్లలలో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడానికి సైన్స్‌ఫెయిర్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. ఈరోజు వికారాబాద్ పట్టణంలోని స్థానిక వింటేజ్ స్కూల్లోనిర్వహించిన సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి చైర్ పర్సన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఫెయిర్ లను తిలకించి, ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థులతో పాటు, సైన్స్ ఫెయిర్ ను అద్భుతంగా నిర్వహించిన కరస్పాండెంట్ అనిత శ్రీధర్ రెడ్డి నీ కూడా చైర్ పర్సన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ శ్రీదేవి, స్కూల్ కరస్పాండెంట్ అనిత, టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు పామేన జ్యోతి భీమ్ భరత్

**నవాబుపేట్ (వెలుతురు న్యూస్):**
నవాబుపేట్ మండలంలోని చిరిగిద్ద గ్రామంలో ప్రపంచ ప్రఖ్యాత స్వామివారి కల్యాణంలో



పాల్గొనడం తన పూర్వ జన్మ సుకృతం అని జ్యోతి భీమ్ భరత్ తెలిపారు.
ఇంతటి ప్రతిష్ట కలిగిన ఈ ఆలయ అభివృద్ధికి తాము శాయశక్తుల అంకితభావంతో కృషి చేస్తామని హామీ ఇచ్చారు. తన మీద ప్రేమ చూపించిన ఆలయ నిర్వహకులకు గ్రామ ప్రజలకు ప్రత్యేక హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు....ఈ కార్యక్రమం లో మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు మహిళా నాయకులు అభిమానులు పాల్గొన్నారు...

## చేవెళ్ళ బిజెపి పార్లమెంట్ కోర్ కమిటీ మీటింగ్‌లో పాల్గోన్న చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి


**రాజేంద్రనగర్ (వెలుతురు):** చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అధ్యక్షతన చేవెళ్ల బిజెపి పార్లమెంట్ కోర్ కమిటీ మీటింగ్ కోకాపేటలోని కుంకుమ్ కన్వెన్షన్ హాల్లో జరిగింది రాబోయే ఎలక్షన్ లో బిజెపి గెలుపే లక్ష్యంగా ఈ కోర్ కమిటీ మీటింగ్‌లో ప్రధానంగా చర్చించుకున్నారు.



ఈ కార్యక్రమంలో చేవెళ్ళ బీజేపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర రెడ్డి, రంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షుడు బొక్కా నరసింహారెడ్డి ఎమ్మెల్సీ ఏవియన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వికారాబాద్ జిల్లా బిజెపి ప్రెసిడెంట్ మాధవరెడ్డి మాజీ ఎమ్మెల్యే రత్నం తో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

## కె.పి ఫిట్నెస్ క్లబ్‌ను ప్రారంభించిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్

**తుర్కయంజాల్, వెలుతురు:**
తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కేపీ ఫిట్నెస్ క్లబ్ ను భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు బూర నర్సయ్య గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజు 30 నిమిషాలు వ్యాయామం దినచర్యలో అలవాటు చేసుకోవాలని ప్రస్తుత కాలంలో వ్యాయామం



ఫిట్నెస్ ప్రతి ఒక్కరికి ఎంతో అవసరమని, ప్రతి ఒక్కరూ ఎక్సర్సైజ్ అనేది జీవితంలో అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కెపి ఫిట్నెస్ క్లబ్ యజమాని కొండ్రు పురుషోత్తం, బిజెపి రాష్ట్ర ఎన్నికల క్రమశిక్షణ కమిటీ సభ్యులు బోసుపల్లి ప్రతాప్, డీసీసీబి బ్యాంక్ చైర్మన్ కోతకూర్మ సత్తయ్య , టీపీసీసీ కార్యదర్శి కోతకూర్మ శివకుమార్, కౌన్సిలర్ శ్రీలత అనిల్ కుమార్ ,బొక్క గౌతం రెడ్డి. ధనరాజ్ గోగి రెడ్డి లచ్చి రెడ్డి.బొట్టు రమేష్. తుళ్ల నర్సింహ,బండారి విష్ణు.గుర్రం శ్రీనివాస్ రెడ్డి.మల్లెల బాల్‌రాజ్. ప్రేమ్ సాయి. బీఎస్పీ అధ్యక్షుడు వడ్డిగల్ల బాబు బీజేపీ సీనియర్ నేత ఐళ్ల నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

# బూతులకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్

- ఆయనో పెద్ద అవినీతిపరుడు
- వినోద్ కుమార్ వలస పక్షి...
- నేను పక్కా లోకల్...
- బండి సంజయ్ ఏం చేసిండో తెలంగాణ ప్రజలకు తెలుసు
- ప్రజల కోసం పోరాడి కేసీఆర్ ను గజగజ వణికించిన చరిత్ర నాది
- వినోద్ నిజాయితీపరుడైతే రూ.500 కోట్ల భూములను ఎందుకు కొల్లగొట్టినట్లు?
- స్మార్ట్ సిటీ నిధులను దారి మళ్లిస్తే నోరెందుకు మెదపలేదు?
- 106 సార్లు పార్లమెంట్ లో ప్రశ్నలడిగి ఏం సాధించారు?
- రోడ్ల నిర్మాణం కోసం నిధులెందుకు తీసుకురాలేకపోయారు?
- రోడ్ల కోసమే రూ.5 వేల కోట్ల నిధులు తీసుకొచ్చిన
- 6 గ్యారంటీలకు కేబినెట్ ఆమోదించి నిధులెందుకు విడుదల చేయలేదు?
- వంద రోజుల పేరుతో ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్
- రసమయిపై మాట్లాడి నాస్థాయిని తగ్గించుకోలేను
- రసమయి కేసీఆర్‌ను తిడుతూ పాడిన పాటను సభలో ప్రదర్శిస్తే బాగుండేది
- రసమయి రాసలీలలు, భూకబ్జాలు, ఇద్దరు పెళ్లాల యవ్వారంపై పార్టీ నేతలు స్పందిస్తారు
- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు
- మాజీ సీఎం కేసీఆర్, మాజీ ఎంపీ వినోద్ పై నిప్పులు చెరిగిన సంజయ్

**కరీంనగర్ వెలుతురు మార్చి 13:**
రాజకీయాల్లో బూతులకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్ అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ అన్నారు. 10 ఏళ్ల పాలనలో రాష్ట్రాన్ని దోచుకున్న కేసీఆర్ పెద్ద అవినీతిపరుడని, కేంద్ర మంత్రిగా ఉంటూ సహారా, ఈఎస్ఐ కుంభకోణాలకు పాల్పడ్డారని విమర్శించారు. అలాంటి వ్యక్తి నిజాయితీపరుడిగా, బూతులు మాట్లాడలేదన్నట్లుగా చెప్పడం సిగ్గు చేటన్నారు. మాజీ ఎంపీ వినోద్ కుమార్ నిజాయితీపరుడని కేసీఆర్ సర్టిఫికెట్ ఇవ్వడం హాస్యాస్పదమన్నారు. హైదరాబాద్ లో రూ.500 కోట్ల విలువైన భూదాన భూములను స్వాధీనం చేసుకున్న నాయకుడు వినోద్ కుమార్ అని, దీనిపై మీడియాలో కథనాలు వస్తే కేసీఆర్ ఎందుకు నోరు మెదపలేదని ప్రశ్నించారు. స్మార్ట్ సిటీ నిధులను కేంద్రం మంజూరు చేస్తే వాటిని దారి మళ్లించిన చరిత్ర కేసీఆర్ దేనన్నారు. ఆనాడు నిధుల దారి మళ్లింపు వినోద్ ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. వంద రోజుల్లో 6 గ్యారంటీలను అమలు చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నిన్న జరిగిన కేబినెట్ సమావేశంలో ఆ హామీల అమలుపై ఎందుకు చర్చించలేదని, వాటి అమలుకు నిధులెందుకు విడుదల చేయలేదని ప్రశ్నించారు. రసమయి బాలకిషన్ తనపై చేసిన వ్యాఖ్యలపై స్పందించి తన స్థాయిని దిగజార్చుకోలేనని చెప్పిన బండి సంజయ్ రసమయి రాసలీలలు, ఇద్దరు భార్యలు, భూకబ్జాల వ్యవహారంపై తమ పార్టీ నేతలు మాట్లాడాతారని చెప్పారు. కరీంనగర్ లోని మైత్రి హెూటల్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బండి సంజయ్ మాట్లాడుతూ కేసీఆర్ తోపాటు బీఆర్ఎస్ నేతలపై విరుచుకుపడ్డారు..

### ముఖ్యాంశాలు....

- కేసీఆర్ ను తెలంగాణ సమాజం ఛీత్కరించినా బుద్దిరాలేదు.. పచ్చి అబద్దాలు, అభూతకల్పనలతో మళ్లీ ప్రజలను నమ్మించే యత్నం చేస్తున్నారు. బీఆర్ఎస్ కు అభ్యర్థులే కరువయ్యారు. ఆ పార్టీలోని నేతలంతా ఇతర పార్టీలవైపు చూస్తున్నారు... భద్రాచలంలోని 7 మండలాలను ఏపీలో విలీనానికి ఓకే చెప్పిందే కేసీఆర్. అఫ్టాల్ 7 మండలాలు పోతేపోనీ... తెలంగాణ వస్తుంది కదా అన్నదే కేసీఆర్. పాత అంశాలను తోడి సెంటిమెంట్ ను రెచ్చగొట్టేందుకు కేసీఆర్ కు కుట్ర చేస్తున్నారు.
- వినోద్ కుమార్ నిజాయితీపరుడైతే రూ.500 కోట్ల విలువైన భూదాన్ భూముల స్వాధీనంపై కేసీఆర్ నోరెందుకు మెదప లేదు. బోయినిపల్లిలో భూముల కొనుగోలు వ్యవహారంపై ఎందుకు నోరు మెదపలేదు? కేసీఆరే పెద్ద అవినీతిపరుడు... కేంద్ర మంత్రిగా ఈఎస్ఐ, సహార కుంభకోణాల్లో భాగస్వామి. ఇదిగో ఈఎస్ఐ, సహారా స్కాంలపై కేసీఆర్ పాత్రపై మీడియాలో వచ్చిన వార్తలివే. నీ అవినీతి నాటి ప్రధానికి తెలియడంతో నిన్ను రాజీనామా చేయాలని నాడు మన్మోహన్ సింగ్ చెప్పింది నిజం కాదా?. ఆనాడు 2 రోజుల గడువు కోరి కేబినెట్ నుండి బయటకొచ్చి తెలంగాణ కోసం రాజీనామా చేశానని డ్రామాలాడింది నిజం కాదా?
- నీ పాలనలో కరీంనగర్ లో బీఆర్ఎస్ నేతలు చేసిన అరాచకాలు, భూకబ్జాల భాగోతం తెలియదా? నేడు వారి భూభాగోతాలు వెలుగులోకి రావడంతో 6గురు కార్పొరేటర్లను జైలుకు పంపింది నిజం కాదా? స్మార్ట్ సిటీ నిధులు కేసీఆర్ ఇచ్చిండా?... కేంద్రం కదా మంజూరు చేసింది?.



కేంద్రం స్మార్ట్ సిటీ కింద కేంద్రం రూ.196 కోట్లు మంజూరు చేస్తే రాష్ట్రం మ్యాచింగ్ గ్రాంట్ కింద అదనంగా రూ.196 కోట్లు ఆనాడు ఎందుకు విడుదల చేయలేదు? స్మార్ట్ సిటీ నిధులను కేసీఆర్ ప్రభుత్వం దారి మళ్లిస్తే నేనే కేంద్రానికి ఫిర్యాదు చేసిన. వెంటనే కేంద్రం స్మార్ట్ సిటీ నిధులను ఎందుకు డైవర్ట్ చేశారంటూ 2019, 2020 సంవత్సరాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. కేంద్ర ప్రభుత్వం నాడు రాష్ట్రానికి లేఖలు రాసింది నిజంకాదా? ఇదిగో లేఖలు. తక్షణమే ఆ నిధులను జమ చేయకపోతే వడ్డీతోసహా వసూలు చేస్తామని కేంద్రం హెచ్చరించిన మాట వాస్తవం కాదా.

- పార్లమెంట్ స్టాండింగ్ కమిటీలో ఇదే విషయంపై నాటి మున్సిపల్ శాఖ అధికారులను నేనే నిలదీసిన. వారం రోజుల్లో ఆ నిధులను జమ చేయకపోతే చర్యలు తప్పవని హెచ్చరిస్తే రాష్ట్ర ప్రభుత్వం దిగొచ్చి కేంద్ర నిధులను విడుదల చేయడంతోపాటు రాష్ట్ర వాటాను జమ చేసింది నిజం కాదా?
- బండి సంజయ్ పక్కా లోకల్... నాకే మాట్లాడే హక్కుంది. పోటీ చేసే హక్కుంది. అపర మేధావి(వినోద్ కుమార్) వలస పక్షి... కేసీఆర్ కుటుంబానికి దోచిపెట్టడం, దోచుకోవడమే ఆయన పని. లక్ష ఓట్లతో లక్షణంగా ఓడిపోయిన చరిత్ర వినోద్ కుమార్ ది. కేసీఆర్ ముఖాన్ని జనం ఛీత్కరించారు.. వినోద్ ముఖానికి ఓట్లు పడే పరిస్థితి లేదు.
- పార్లమెంట్‌లో 106 సార్లు మాట్లాడి వినోద్ కుమార్ సాధించేదేమిటి?. కరీంనగర్ -వరంగల్, కరీంనగర్-జగిత్యాల, ఎల్కతుర్తి-సిద్దిపేట జాతీయ రహదారి విస్తరణకు నిధులెందుకు తీసుకురాలేదు?. ఆ రోడ్ల విస్తరణ కోసం కేంద్రాన్ని ఒప్పించి దాదాపు రూ.5 వేల కోట్ల నిధులను నేను తీసుకొచ్చిన. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణానికి కూడా నిధులెందుకు తీసుకురాలేకపోయావ్? నేను ఎంపీగా గెలిచిన వెంటనే తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణం ప్రతిపాదనలు పంపితే కేసీఆర్ తొక్కిపెట్టింది నిజం కాదా?
- నేను లోకల్ కాబట్టే కేంద్రంతో మాట్లాడి రాష్ట్రానికి సంబంధించిన నేషనల్ హైవే ఫైల్స్ అన్నీ ఆపించిన.. తీగలగుట్టపల్లి ఆర్వోబీ నిర్మాణ ప్రతిపాదనలకు కేసీఆర్ ఆమోదం తెలిపిన తరువాతే ఫైల్స్ అన్నీ క్లియర్ చేయించిన. ఆ తరువాత కూడా తీగలగుట్టపల్లి ఆర్వోబీకి నిధుల మంజూరులో ఏళ్ల తరబడి బీఆర్ఎస్ ప్రభుత్వం జాప్యం చేసింది నిజం కాదా? పార్లమెంట్ లో మాట్లాడినట్లు గప్పాలు కొడుతున్న వినోద్ శాతవాహన వర్శిటీకి 12బీ హెూదా, ఎస్సారార్ కాలేజీకి అటానమస్ హెూదా ఎందుకు తీసుకురాలేదు?.
- బండి సంజయ్ ఎంపీ అయ్యాక ఎన్ని పోరాటాలు చేసిండో తెలంగాణ ప్రజలను అడుగు వినోద్ కుమార్. మీలెక్క ఏనాడూ కన్పించకుండా పోలే.. కేసీఆర్ లెక్క ఫాంహౌజ్ లో పడుకోలేదు.. మీ లెక్క దోచుకోలేదు. ప్రజల పక్షాన పోరాటాలు చేస్తూ కేసీఆర్ సర్కార్ ను గజగజలాడించిన చరిత్ర బండి సంజయ్ ది. పార్లమెంట్ లో తెలంగాణ బిల్లు పెడితే హాజరుకాకుండా తాగి పండి దొంగ సంతకాలు పెట్టించిన నీచ చరిత్ర కేసీఆర్ ది. పార్లమెంట్ లో ఎంపీగా కేసీఆర్ ఎన్నిసార్లు వెళ్లారో... నేను ఎన్నిసార్లు వెళ్లానో చర్చించే దమ్ముందా?.
- తెలంగాణలో 21 మెడికల్ కాలేజీలకు అనుమతి ఇచ్చిందే కేంద్రం కాదా? కరీంనగర్ లో ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకుండా అడ్డుకున్నది మీరే కదా? కరీంనగర్ లో ఉన్న ప్రైవేట్ మెడికల్ కాలేజీ మీ కుటుంబానిది కాదా? కాళేశ్వరం ప్రాజెక్టు ప్రమాదకరమని నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) నివేదిక ఇచ్చింది నిజం కాదా? అంత పెద్ద సమస్యను చిన్న సమస్యగా చిత్రీకరిస్తారా? రూ.లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్ కు ప్రతీది చిన్న సమస్యగానే కన్పిస్తుంది, కాళేశ్వరం బాధ్యుడైన కేసీఆర్ ను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అరెస్ట్ చేయడం లేదు?
- కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు ఎన్నడూ బూతులు మాట్లాడలేదని పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నడు. కేసీఆర్ బూత పురాణం ఇదిగో...(వీడియో చూపిస్తూ..) రాజకీయాల్లో బూతుకు కేరాఫ్ అడ్రస్ కేసీఆర్. కేసీఆర్ అబద్దాలను, మోసాలను జనం ఇక నమ్మరు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ది మూడో స్థానమే.
- బీఆర్ఎస్ స్థానిక ప్రజాప్రతినిధులు కూడా కేసీఆర్ ను అసహ్యించుకుంటున్నరు. బీఆర్ఎస్ తాజా మాజీ సర్పంచులంతా బీజేపీయే గెలవాలని కోరుకుంటున్నరు. మోదీ ప్రభుత్వం మంజూరు చేసిన ఉపాధి హామీ నిధులను కేసీఆర్ దారి మళ్లించింది నిజం కాదా? పేదలకు అందించే ఉపాధి నిధులను కూడా ఇవ్వకుండా వేధించిన మాట వాస్తవం కాదా? మీకు దమ్ముంటే... గ్రామాల వారీగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఏమిటో వివరించే దమ్ముందా? ఎంపీగా నేనేం చేశానో బుక్ లెట్ ఇంటింటికీ పంపిన... కేసీఆర్ కు కూడా పంపిన.. చదువుకోవాలి.
- నిన్నటి కేబినెట్ మీటింగ్‌లో 6 గ్యారంటీలకు ఆమోదం తెలపకపోవడం సిగ్గుచేటు. 6 గ్యారంటీల అమలుకయ్యే నిధులను ఎందుకు విడుదల చేయలేదు? కేబినెట్ భేటీ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుంది. మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు రూ.2500 ఎందుకు ఇవ్వలేదు. రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఎందుకివ్వలేదు 15 లక్షల మంది కౌలు రైతులకు రైతు భరోసా ఎందుకివ్వడం లేదు?
- ఉజ్వల పథకం లబ్దిదారులకు గ్యాస్ సిలిండర్‌పై కేంద్రం రూ.300 సబ్సిడీ ఇస్తోంది. రాష్ర ప్రభుత్వం ఆ లబ్దిదారులకు అదనంగా రూ.500లు ఎందుకు ఇవ్వడం లేదు? కేంద్ర, రాష్ట్రాల సబ్సిడీ కలిపి సిలిండర్ పై రూ.800 నగదు సబ్సిడీ ఇవ్వాల్సిందే ఎన్నికల కోడ్‌తో 6 గ్యారంటీలపై వంద రోజుల గడువు ముగియబోతోంది. ప్రజలకు ఏం సమాధానం చెబుతారు? 6 గ్యారంటీలపై ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్ కు బీఆర్ఎస్ కు పట్టిన గతే పడుతుంది
- మోదీ ప్రధానిగా లేని భారత్ ను ప్రజలు ఊహించుకోవడం లేదు. తెలంగాణలో 12 నుండి 17 ఎంపీ సీట్లు బీజేపీ కైవసం చేసుకోవడం తథ్యం. సాగునీటి విడుదలలో జాప్యం వల్ల రైతుల పంటలు ఎండిపోతున్నాయి. కొంత మంది సాగునీటి అధికారుల తీరువల్లే రైతులు నష్టపోతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే సాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి
- రసమయి బాలకిషన్ వ్యాఖ్యలపై మాట్లాడి నా స్థాయిని తగ్గించుకోలేను.

కేసీఆర్ కుటుంబాన్ని తూలనాడుతూ, బీఆర్ఎస్‌ను తిడుతూ రసమయి పాడిన పాటను నిన్నటి సభలో ప్లే చేస్తే బాగుండేది? రసమయి రాసలీలలు, ఇద్దరు భార్యల భాగోతం, అవినీతి, అక్రమాలపై మా పార్టీ నేతలు వివరాలు సేకరిస్తున్నారు. రసమయి వ్యవహారంపై మా పార్టీ నేతలు చూసుకుంటారు.

# చేవెళ్ల గడ్డ తెలంగాణ బిడ్డ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అడ్డా..

### మన్మరి గ్రామంలో సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన మాజీఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి

**చేవెళ్ల (వెలుతురు న్యూస్):**
చేవెళ్ల నియోజకవర్గం లోని షాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల ఆధ్వర్యంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రతినిధి చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండల్ మన్మరి గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ ఫౌండేషన్ వారికి విశ్వేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు సహాయ సహకారాలతో ఏర్పాటుచేసిన సామాజిక నీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభించిన ఎక్స్ ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మన్మరి గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి కొబ్బరికాయలు కొట్టి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పించడం ప్రభుత్వాల బాధ్యత అని అన్నారు, ప్రతి గ్రామంలో కమ్యూనిటీ డెవలప్మెంట్ ఫౌండేషన్ వారు సామాజిక నీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని అన్నారు, ఈ ఫౌండేషన్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.






మన్మరి గ్రామంలో ప్రజలు త్రాగునీటికి ఇబ్బంది పడకుండా అతి తక్కువ ధరకు అంటే 200 రూపాయలు చెల్లించి 20 లీటర్ల క్యాన్ తో పాటు వంద రూపాయల రీఛార్జ్ కార్డు అందిస్తున్నారు ఈ కార్డు ద్వారా ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడు ఏటీఎం తరహాలో 20 లీటర్ల నీటిని పొందవచ్చు అని అన్నారు. ఒక్క 20 లీటర్ల క్యాన్ కేవలం 6 రూపాయలు చెల్లించాల్సి వస్తుంది అని అన్నారు

ఈ కార్యక్రమంలో కొండా విశ్వశ్వర్ రెడ్డి ఎక్స్ ఎంపీ ప్రతాప్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ, గోపాల్, మల్లారెడ్డి, సార వెంకటేష్, చంద్ర శేఖర్, వెంకటేష్ గౌడ్, సురేష్ గౌడ్,శంకరయ్య,ముసిలయ్య, నర్సింలు గౌడ్, ప్రవీణ్, శ్రీధర్ కిరణ్ ,మనయ్య ,రాము ,రవీందర్ రెడ్డి ,మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద పేగు క్యాన్సర్ ఎందుకు వస్తుంది?

## ముందే ఎలా గుర్తించాలి? ఏం చెయ్యాలో తెలుసుకోండి

ప్రపంచంలో ఎక్కువ మందిని బలితీసుకుంటున్న రోగాల్లో క్యాన్సర్ ఒకటి. వీటిలో అనేక రకాలు ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మూడో అత్యంత సాధారణ రకం, పెద్ద పేగు (కొలొరెక్టల్) క్యాన్సర్. ప్రపంచ ఆరోగ్య సంస్థ (%ఔ౦ఎఉ%) విడుదల చేసిన నివేదికల ప్రకారం, ఆసియాలో ఇప్పుడు పెద్ద పేగు క్యాన్సర్ రోగుల సంఖ్య ఎక్కువగా పెరుగుతోంది. 2020 నాటి డేటా ప్రకారం, భారతదేశంలోని పురుషుల్లో పెద్ద పేగు క్యాన్సర్ నాలుగో అత్యంత సాధారణ క్యాన్సర్ అని వెల్లడించింది. అందువల్ల పెద్దపేగు క్యాన్సర్ సంకేతాలు, లక్షణాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం. దీనిపై సాధారణ ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రతి సంవత్సరం, మార్చిని కొలొరెక్టల్ క్యాన్సర్ అవేర్‌నెస్ మంత్‌గా జరుపుకుంటారు. కొలొరెక్టల్ క్యాన్సర్ అంటే ఏంటి? ఈ క్యాన్సర్ రోగులు ఏ ఆహార పదార్థాలు తీసుకోవాలి? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? వంటి వివరాలు తెలుసుకుందాం.



**పెద్ద పేగు క్యాన్సర్ ఎందుకు వస్తుంది?**

కొలొరెక్టల్ క్యాన్సర్ గురించి మరిన్ని వివరాలను 'న్యూస్9'కు వివరించారు బెంగళూరు, నాగర్‌భావి, ఫోర్టిస్ హాస్పిటల్, సర్జికల్ ఆంకాలజీ, కన్సల్టెంట్ డాక్టర్ భరత్. 'కొన్ని ఆహార పదార్థాలు ఈ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. కానీ అది ఏకైక కారణం కాదు. రెడ్, ప్రాసెస్డ్ మీట్, షుగర్ డ్రింక్స్, శుద్ధి చేసిన ధాన్యాలు అధికంగా ఉన్న ఆహారాలు పెద్ద పేగులో ఇన్‌ఫ్లమేషన్ పెంచుతాయి. రెడ్ మీట్ ఎక్కువగా తీసుకోవడం, క్యాన్సర్ పెరుగుదలను ప్రోత్సహించే కాంపౌండ్స్‌తో ముడిపడి ఉంటుందని పరిశోధనలు సూచిస్తున్నాయి. అధిక ఆల్కహాల్, పొగాకు వినియోగం కూడా పెద్ద పేగు క్యాన్సర్ రావడానికి ప్రధాన కారకాలు' అని డాక్టర్ భరత్ తెలిపారు.

**పెద్ద పేగు క్యాన్సర్ లక్షణాలు:**

పెద్ద పేగు క్యాన్సర్ ఉన్నవారికి మలద్వారం నుంచి రక్తస్రావం అవుతూ ఉంటుంది. విపరీతమైన మలబద్ధకంగా ఉంటుంది. మరికొన్ని రోజులు విరేచనాలు అవుతాయి. మలం వదులుగా అవుతూ ఉంటుంది. మల విసర్జన చేస్తున్నప్పుడు నొప్పిగా ఉంటుంది. బలహీనత, అలసట, అకారణంగా బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. పొట్ట కింది నొప్పి, పట్టేసినట్లుగా ఉండటం, గ్యాస్ వంటి సమస్యలు ఇబ్బంది పెడుతూ ఉంటాయి. పురీషనాళం నుంచి లేత ఎరుపు రక్తస్రావం, రక్తం కారణంగా మలం ముదురు రంగులో ఉంటాయి. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించడం మేలు. తొలి దశలో ఈ క్యాన్సర్‌ను గుర్తిస్తే.. సులువుగా బయటపడే అవకాశాలు ఉంటాయి.

**పెద్ద పేగు క్యాన్సర్‌ను ఎలా నివారించాలి?**

అమెరికన్ క్యాన్సర్ సొసైటీ ప్రకారం.. కొలొరెక్టల్ క్యాన్సర్‌ను నివారించడానికి కచ్చితమైన మార్గం అంటూ ఏదీ లేదు. అయితే ముందస్తు స్క్రీనింగ్ అసాధారణ కణాలను క్యాన్సర్‌గా ఏర్పడే ముందు గుర్తించగలదు. అంతేకాకుండా, ఈ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి ఇతర మార్గాలు కూడా ఉన్నాయి.

**తీసుకోవాల్సిన ఆహార పదార్థాలు**

**పండ్లు, కూరగాయలు:** ఆహారంలో వివిధ రంగుల పండ్లు, కూరగాయలను చేర్చండి. ఈ ఆహారాలు అవసరమైన పోషకాలు, యాంటీఆక్సిడెంట్లను అందిస్తాయి. మొత్తం ఆరోగ్యానికి తోడ్పడతాయి. కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి.

**తృణధాన్యాలు:** శుద్ధి చేసిన ధాన్యాలకు బదులుగా బ్రౌన్ రైస్, హోల్ వీట్ బ్రెడ్, ఓట్స్ వంటి తృణధాన్యాలు ఎంచుకోండి. తృణధాన్యాల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది. పెద్ద పేగు ఆరోగ్యానికి మేలు చేస్తుంది.

**రెడ్, ప్రాసెస్డ్ మీట్:** రెడ్, ప్రాసెస్డ్ మీట్ తక్కువగా తినండి. గొడ్డు మాంసం, పంది మాంసం, బేకన్, సాసేజ్ వంటి మాంసాల వినియోగాన్ని తగ్గించండి. ఈ మాంసాలు కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి.

**ఆల్కహాల్, ధూమపానం:** ఆల్కహాల్ వినియోగాన్ని మితమైన స్థాయికి పరిమితం చేయండి. అధికంగా తాగడం వల్ల కొలొరెక్టల్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుంది. ధూమపానం మానేయండి. పొగాకు ఉత్పత్తులను నివారించండి. ఎందుకంటే అవి క్యాన్సర్ కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని గణనీయంగా పెంచుతాయి.

ఈ ఆహార పదార్థాలు క్యాన్సర్ రిస్క్ తగ్గించడంలో సహాయపడతాయి. ఆహారం మాత్రమే కారకం కానప్పటికీ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, కొలొరెక్టల్ క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో కీలకమని గుర్తించాలి.

# బెడ్‌షీట్‌ను ఎన్ని రోజులకు మార్చాలి?

## మిమ్మల్ని ఎలా అనారోగ్యానికి గురి చేస్తుంది?



ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. అలాగే చాలా మంది ప్రజలు తమ ఇంటిని శుభ్రంగా ఉంచుకోవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తారు. కానీ అన్ని క్లీనింగ్‌ల మధ్య, మనం తరచుగా విస్మరించే ఒక విషయం ఏమిటంటే మన బెడ్‌పై ఉన్న బెడ్‌షీట్. చాలా మంది ప్రతి 15 రోజులకు అంటే రెండు వారాలకు ఒకసారి మార్చుకుంటారు. కొందరు వ్యక్తులు నెల మొత్తం ఒకే బెడ్‌షీట్‌లో గడుపుతారు. ఇప్పుడు ప్రశ్న ఏమిటంటే వీటిలో ఏది సరైనది? బెట్‌షీట్‌ను మార్చడానికి సరైన సమయం ఏది? ఎన్ని రోజులకు బెట్‌షీట్‌ను మార్చాలి? అలాగే ఆరోగ్యంగా ఉండటానికి ఎలాంటి చర్యలు తీసుకోవాలి..? ఈ విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం.

**బెడ్ షీట్లను ఎన్ని రోజులకు మార్చాలి?**

ప్రతి మూడో రోజు మీ బెడ్‌షీట్‌ను మార్చుకోవాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఇది మీకు సాధ్యం కాకపోతే కనీసం వారానికి ఒకసారి అయినా బెడ్‌షీట్‌ను మార్చాలి. లేకపోతే మీ బెడ్‌షీట్ మిమ్మల్ని అనారోగ్యానికి గురిచేసే బ్యాక్టీరియాకు సంతానోత్పత్తి ప్రదేశంగా మారుతుందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

**బెడ్‌షీట్ మిమ్మల్ని ఎలా అనారోగ్యానికి గురి చేస్తుంది?**

మీ పడక మిమ్మల్ని ఆరోగ్యవంతంగా అలాగే అనారోగ్యానికి గురి చేస్తుంది. ఈ రెండు విషయాలు మీరు మీ మంచాన్ని ఎలా ఉంచుకోవాలనే దానిపై ఆధారపడి ఉంటాయి. అంటే, మీ బెడ్ శుభ్రంగా, పరిశుభ్రంగా ఉంటే, మీ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఎందుకంటే మీ చర్మం, శ్వాసకోశ వ్యవస్థ, మెదడు పూర్తి విశ్రాంతిని పొందుతాయి. మీరు ఇలా చేయకపోతే, అదే బెడ్‌షీట్‌ను ఎక్కువసేపు ఉపయోగించినట్లయితే మీ బెడ్‌లో మురికి పేరుకుపోతుంది. కళ్లకు కనిపించని దుమ్ము అనారోగ్యానికి గురిచేస్తుంది.

**బెడ్‌షీట్లు ఎలా మురికిగా ఉంటాయి?**


మీరు ప్రతిరోజూ మీ బెడ్‌ను దుమ్ము దులిపేస్తారు. ప్రతి వారం వాక్యూమ్ క్లీనర్‌తో శుభ్రం చేస్తారు. అప్పుడు మీ బెడ్‌షీట్ ఒక వారంలో ఎలా మురికిగా ఉంటుంది? ఈ ప్రశ్న మీ మదిలో మెదులుతూ ఉండాలి. అందుకే నిద్రపోతున్నప్పుడు మీ చర్మం మృతకణాలు మీ బెడ్‌షీట్, దిండుపై పడతాయి. అవి దుమ్ము దులిపి కూడా పూర్తిగా శుభ్రం చేయడం ఉండదు. శరీరం నుండి విడుదలయ్యే సెబమ్, ఆయిల్ కూడా బెడ్‌షీట్‌లోకి చేరిపోతుంటుంది. దీనితో పాటు వాతావరణంలో పేరుకుపోయిన ధూళి సూక్ష్మ కణాలు, మీ చెమట అన్నీ కలిసి బెడ్‌షీట్‌ను 7 రోజుల్లో మురికిగా చేస్తాయి. అప్పుడు నిద్రపోతున్నప్పుడు వెలువడిన వాయువుతో పాటు విడుదలయ్యే సూక్ష్మజీవులు కూడా ఈ షీట్‌లో కలిసిపోతాయి. ఈ మూలకాలన్నీ కలిసి మీ బెడ్‌షీట్‌ను బ్యాక్టీరియా పెరుగుదలకు అద్భుతమైన బ్రీడింగ్ గ్రౌండ్‌గా చేస్తాయి.

**మురికి మంచం మీద పడుకోవడం వల్ల వచ్చే వ్యాధులు**

మీరు మీ బెడ్ షీట్లు, దిండు కవర్లను సకాలంలో మార్చకపోతే మీరు చర్మ వ్యాధులు, శ్వాసకోశ వ్యాధుల బారిన పడే అవకాశం ఎక్కువ. ఆస్తమా, అన్ని వేళలా తుమ్ములు, సైనస్ సమస్యలు, పెరుగుతాయి. మొటిమల సమస్య ఒక మొటిమ పాపింగ్ దురద చర్మం ఈ సమస్యలన్నింటినీ నివారించడానికి, మీరు ఏడు రోజులకు ఒకసారి బెడ్‌షీట్‌ను మార్చడం మంచిది. మీరు ప్రతి ఆదివారం మీ బెడ్‌షీట్, పిల్లోకవర్‌ని మార్చాలని నియమం పెడితే అది మీకు సులభం అవుతుందని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

# గుండెపోటు వచ్చే ముందు మన శరీరంలో జరిగేది ఇదే!

రోజు రోజుకు హార్ట్ ఎటాక్‌తో చనిపోయే వారి సంఖ్య పెరిగిపోతుంది. రాత్రి వరకు మాట్లాడి.. పొద్దున లేచేసరికి శవమై ఉంటున్నారు. సరదాగా మాట్లాడుతూనే కుప్పకూలి పోతున్నారు. అందువలన ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని చెబుతున్నారు వైద్యులు. రక్తనాళాల్లో బ్లాక్స్ ఏర్పడటం, రక్తాన్ని గుండె సరిగా సరఫరా చేయలేనప్పుడు గుండె పోటు వచ్చే అవకాశం ఉంటుంది.అందువలన హెల్త్ విషయంలో చాలా కేర్ ఫుల్‌గా ఉండాలంట. గుండె పోటు సంకేతాలను ముందుగానే గుర్తించి వైద్యుడిని సంప్రదించాలి.



అయితే గుండె పోటు వచ్చే ముందు మన శరీరంలో కనిపించే సంకేతాలు ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం.

1. ఎడమ చేతి నొప్పి
2.విపరీతంగా చెమటలు పట్టడం
3.గుండె నుంచి వెన్నువైపుగా నొప్పి కదులుతున్నట్లు అనిపించడం
4.విపరీతమైన అలసట
5.కడుపులో గ్యాస్ పేరుకపోయినట్లు అనిపించడం
6.ఛాతిలో ఒత్తిడి
7. భుజాలు, మెడ భాగంలో నొప్పి
8.పొత్తి కడుపు ఉబ్బరం
9.శరీరం సహకరించకపోవడం

# ఒక్కరోజే రూ.3,900 పడిపోయిన పసిడి ధర.. త్వరపడండి..

పసిడి ప్రియులైన భారతీయులను చాలా కాలంగా పెరుగుతున్న రేట్ల ఆందోళన వెంటాడుతోంది. అంతర్జాతీయంగా వడ్డీ రేట్ల తగ్గింపు ఆశలు బంగారానికి కొత్త రెక్కలు ఇచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఇవి తిరిగి మళ్లీ కుదుటపటం ఊరటను కలిగిస్తోంది. వాస్తవాని నేడు 22 క్యారెట్ల పసిడి ధర 100 గ్రాములకు ధర నిన్నటితో పోల్చితే రూ.3,900 క్షీణతను నమోదు చేసింది. దీంతో అనేక మంది నేడు తగ్గిన రేట్లకు షాపింగ్ చేయాలని యోచిస్తున్నారు. ఈ క్రమంలో దేశంలోని వివిధ నగరాల్లో రిటైల్ తాజా గోల్డ్ రేట్లనుపరిశీలిస్తే.. చెన్నైలో రూ.61,100, ముంబైలో రూ.60,350, దిల్లీలో రూ.60,500, కలకత్తాలో రూ.60,350, బెంగళూరులో రూ.60,350, కేరళలో రూ.60,350, వడోదరలో రూ.60,400, జైపూరులో రూ.60,500, కోయంబత్తూరులో



రూ.61,100, మంగళూరులో రూ.60,350, నాశిక్ లో రూ.60,380, అయోధ్యలో రూ.60,500, గురుగ్రాములో రూ.60,500 వద్ద 10 గ్రాముల ధర కొనసాగుతోంది. ఇదే క్రమంలో 24 క్యారెట్ల గోల్డ్ రేటు నిన్నటితో పోల్చితే 100 గ్రాములకు రూ.4,200 భారీ తగ్గుదలను నమోదు చేసింది. దీంతో నేడు దేశంలోని ప్రముఖ నగరాల్లో తగ్గిన రిటైల్ విక్రయ ధరలను పరిశీలిస్తే.. చెన్నైలో రూ.66,650, ముంబైలో రూ.65,840, దిల్లీలో రూ.65,990, కలకత్తాలో రూ.65,840, బెంగళూరులో రూ.65,840, కేరళలో రూ.65,840, వడోదరలో రూ.65,890, జైపూరులో రూ.65,990, కోయంబత్తూరులో రూ.66,650, మంగళూరులో రూ.65,840, నాశిక్ లో రూ.65,870, అయోధ్యలో రూ.65,990, గురుగ్రాములో రూ.65,990 వద్ద 10 గ్రాముల ధర కొనసాగుతోంది. ఏపీ, తెలంగాణలోని నగరాలైన విజయవాడ, గుంటూరు, తిరుపతి, నెల్లూరు, కాకినాడ, అనంతపురం, కడప, గుంటూరు, విశాఖ, హైదరాబాద్, వరంగల్, నిజాంబాద్, ఖమ్మం, కరీంనగర్ లలో 10 గ్రాముల 22 క్యారెట్ల ధర రూ.60,350గా ఉండగా.. 24 క్యారెట్ల ధర రూ.65,840 వద్ద కొనసాగుతోంది. అలాగే నేటి వెండి రిటైల్ విక్రయ ధరలను తెలుగు రాష్ట్రాల్లో పరిశీలిస్తే.. కేజీకి రూ.900 తగ్గి నేడు రూ.78,500 వద్ద విక్రయించబడుతోంది.

## ముంబై మెట్రోలో రూ.4000కోట్ల వాటాను

# విక్రయించనున్న అనిల్ అంబానీ


ముంబై మెట్రో వన్‌లో అనిల్ అంబానీ కంపెనీ వాటాకు సంబంధించిన ఒప్పందాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. ఈ వారం రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. దీని తరువాత ఇప్పుడు ముంబై మెట్రో వన్‌లో తన వాటాను విక్రయించడానికి అనిల్ అంబానీకి మార్గం క్లియర్ చేయబడింది. దీనితో అతను కూడా ఈ ఒప్పందం నుండి వేల కోట్ల రూపాయలను పొందబోతున్నాడు. ముంబై మెట్రో వన్ అనేది PPP అంటే పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ ప్రాజెక్ట్. PPP ప్రాజెక్ట్‌లు అంటే ప్రభుత్వ, ప్రైవేట్ రంగం రెండూ వాటా కలిగి ఉన్న ప్రాజెక్టులు. ముంబై మెట్రో వన్‌లో ప్రభుత్వ వాటా ముంబై మెట్రోపాలిటన్ రీజియన్ డెవలప్‌మెంట్ అథారిటీ అంటే MMRDA ద్వారా ఉంది. ముంబై మెట్రో వన్‌లో MMRDAకి 26 శాతం వాటా ఉంది. ముంబై మెట్రో వన్‌లో అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కూడా భాగస్వామిగా ఉంది. ముంబై మెట్రో వన్‌లో రిలయన్స్ ఇన్‌ఫ్రా 74 శాతం వాటాను కలిగి ఉంది. ఇప్పుడు ఈ వాటాను కూడా ప్రభుత్వం కొనుగోలు చేయనుంది. ఆ తర్వాత ముంబై మెట్రో వన్ పూర్తిగా ప్రభుత్వ ప్రాజెక్టుగా మారుతుంది. ఈ ప్రాజెక్టులో అనిల్ అంబానీకి చెందిన కంపెనీ వాటా విలువ 4000 కోట్ల రూపాయలుగా అంచనా వేయబడింది. ముంబై మెట్రో వన్ అనేది దేశ



ఆర్థిక రాజధానిగా పేరుగాంచిన ముంబై మొదటి మెట్రో ప్రాజెక్ట్. ఈ ప్రాజెక్ట్ 2007లో బిల్డ్-ఆపరేట్-ట్రాన్స్‌ఫర్ (BOT) మోడల్‌లో ప్రారంభించబడింది. ఇది MMRDA, రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌ల ఉమ్మడి సంస్థ అయిన ముంబై మెట్రో వన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే సంస్థచే నిర్వహించబడుతుంది. ముంబై మెట్రో వన్ ప్రైవేట్ లిమిటెడ్‌లో అనిల్ అంబానీ కంపెనీ వాటా విలువను ప్యానెల్ నివేదికలో రూపొందించారు. రిటైర్డ్ IAS అధికారి, మాజీ చీఫ్ సెక్రటరీ జానీ జోసెఫ్ నేతృత్వంలోని ప్యానెల్ విలువను చేరుకోవడానికి తగ్గింపు నగదు ప్రవాహ నమూనాను ఉపయోగించింది. ఈ విధంగా అనిల్ అంబానీ 74 శాతం వాటా విలువ 4000 కోట్ల రూపాయలుగా లెక్కించబడింది. దీనిని ఈ వారం ప్రారంభంలో మహారాష్ట్రలోని ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వం ఆమోదించింది.

# భారీ నష్టాలను చూసిన స్టాక్ మార్కెట్..

## 13 లక్షల కోట్ల సంపద ఆవిరి



స్టాక్ మార్కెట్లు భారీ నష్టాన్ని చవిచూశాయి. బుధవారం దేశీయంగా భారీ కుదుపుకు గురయ్యాయి. ఒక దశలో సెన్సెక్స్ 1100 పాయింట్లకు పైగా నష్టపోయింది. చివరికి 900 పాయింట్ల నష్టంతో ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 22 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. రిలయన్స్, ఎన్టీపీసీ, ఎల్ అండ్ టీ వంటి షేర్ల అమ్మకాలు సూచీల పతనానికి కారణమయ్యాయి. సెబీ చీఫ్ వ్యాఖ్యల కారణంగా స్మాల్, మిడ్ క్యాప్ షేర్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కోక తప్పలేదు. బీఎస్ఈ స్మాల్ క్యాప్ సూచీ 5 శాతం, మిడ్ క్యాప్ 4 శాతం నష్టపోవడంతో.. మదుపరుల సంపద దాదాపు 13 లక్షల కోట్ల రూపాయలు ఆవిరైంది. వీటి మార్కెట్ విలువ రూ.372 లక్షల కోట్లకు చేరింది. బుధవారం ఉదయం లాభాలతో ప్రారంభమైన సెన్సెక్స్.. 11 గంటల తర్వాతి నుంచి పతనమవుతూ వచ్చింది. ఇంట్రాడేలో 72,515.71 వద్ద కనిష్ట సూచీని తాకి.. చివరికి 906.07 పాయింట్ల నష్టంతో 72,761.89 వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 338 పాయింట్ల నష్టంతో 21,997.70 వద్ద స్థిరపడింది. డాలర్ తో పోలిస్తే.. రూపాయి మారకం విలువ 85.85గా నమోదైంది.

**మార్చి 15 తర్వాత పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లో డబ్బును తీయొచ్చా ? ఈ విషయాలు మీకోసం..**

ఇక సెన్సెక్స్ 30లో ఐసీఐసీఐ బ్యాంక్, ఐటీసీ, కోటక్ మహీంద్రా, నెస్లే ఇండియా షేర్లు మాత్రం లాభపడ్డాయి. ఎన్టీపీసీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటా స్టీల్, టాటా మోటార్స్, జేఎస్ డబ్ల్యూ స్టీల్ మాత్రం నష్టాలను చవిచూశాయి. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్సు బంగారం ధర 2,163 డాలర్ల వద్ద ట్రేడవ్వగా, బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82.98 డాలర్ల వద్ద ట్రేడ్ అయింది. సెబీ చాఫ్ ఇటీవల చేసిన వ్యాఖ్యలను కొన్ని బ్రోకరేజీ సంస్థలు, ఇన్వెస్టర్లు సమర్థించడం స్టాక్స్ అమ్మకాల ఒత్తిడిని పెంచింది. మహదేవ్ బెట్టింగ్ యాప్ కేసును దర్యాప్తు చేస్తున్న ఈడీ.. తాజాగా వేసిన అడుగు కూడా మార్కెట్ల పతానానికి కారణమైంది. దుబాయ్ కు చెందిన హవాలా ఆపరేటర్ హరిశంకర్ టైబర్ వాలా డీ మ్యాట్ ఖాతాల్లో ఉన్న రూ.1100 కోట్లను ఈడీ సీజ్ చేసింది. ఇది కూడా స్టాక్స్ అమ్మకాలపై ఒత్తిడి పెంచింది.



# ఆనందయోగ మార్గమిదే





**భౌతికమైన సంపద ఎంత ఉన్నా అది ప్రాపంచిక సౌఖ్యాలు ఇవ్వగలదు. కానీ ఆనందాన్ని ఇవ్వలేదు. మన అంతరంగంలో జ్ఞానం పీఠం వేసుకొనే దాకా శాంతి లభించదు. ప్రకృతిని జయించానని విర్రవీగుతున్న మానవుడు తన భావోద్వేగాల మీద నియంత్రణ సాధించలేకపోతున్నాడు. వ్యక్తిగత జీవితంలోను, ఇతరులతో కలిసి నివసించే సహజీవనంలోను, ఉద్యోగ వ్యాపారాల్లోను తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నాడు. వీటన్నింటికీ విరుగుడు ధ్యాన, జ్ఞాన మార్గాలే!**

జీవితం ఒక ఆనంద సీమ అని అందరం అనుకుంటూ ఉంటాం. కానీ, చాలా మంది జీవితం ఎందుకంత నిర్లిప్తంగా ఉంటోంది? ఎందుకంటే మన జీవితంలో దేనికి స్థిరత్వం లేదు. ఏదీ శాశ్వతం కాదు. అయితే పరిణామక్రమంలో పరిణితి ఒక ప్రక్రియ. నిరంతరం చైతన్యశీలంగా ఉండటమే ఈ ప్రక్రియకున్న ఏకైక మార్గం. వ్యక్తుల అంతరంగాలు అనునిత్యం కొత్తదనాన్ని సంతరించుకోవాలి. అప్పుడే అవతలి వ్యక్తుల్లోని భిన్నత్వాన్ని, వ్యతిరేక తత్వాన్ని కూడా జీర్ణించుకోగలుగుతారు. కానీ ఆధునిక ప్రపంచంలో ఇది జరగడం లేదు. కొత్తదనాన్ని సంతరించుకోని వారిలో స్వార్థం పెరుగుతూ వెళ్తుంది. సర్వ అశాంతులకూ, సమస్త సంఘర్షణలకూ అదే కారణమవుతుంది. స్వార్థశక్తులకు, మార్పునకు మధ్య జరిగే ఘర్షణ వల్లే అశాంతి ఏర్పడుతుందంటాడు బుద్ధుడు.

### తోటలో పువ్వుల్లా...

ప్రపంచంలో అందరూ ఒకరితో మరొకరికి సంబంధం లేకుండా బతకగలిగితే ఇన్ని సమస్యలు ఉండవు. ఎవరి అభిప్రాయాలు వారివి. కానీ ఒక సంఘంలో నివసిస్తున్నప్పుడు సహజీవనం అనివార్యమవుతుంది. ఇతరుల దృక్పథాల్ని, అభిప్రాయాల్ని గౌరవించాల్సి వస్తుంది. పరమ విరుద్ధమైన ఆలోచనలను కూడా పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తుంది. సాధారణంగా మనతో ఏకీభవించేవారితో కలవటానికే మనం ఇష్టపడతాం. కానీ దాని వల్ల వృద్ధి ఉండదు. అభిప్రాయాల మధ్య ఘర్షణ, ఆలోచనలలో రాపిడీ ఉన్నప్పుడే ఎదుగుదల సాధ్యమవుతుంది. ఇతరుల వాదనలో ఉన్న సత్యాన్ని గ్రహించి, దానిని ఆచరించగలిగితే కొత్త మార్గాలు మన కళ్ల ముందు గోచరమవుతాయి. ఇతరులతో స్నేహంగా ఉండడం అంటే ప్రకృతితో స్నేహంగా, ఉండడమే. శరీరం కాలిపోయేంతటి ఎండలోనూ మనం జీవిస్తాం. దానికి పరమ విరుద్ధంగా ఉండే చలిలోనూ జీవిస్తాం. నిలువెల్లా తడిపి ముద్దచేసే వర్షంలోనూ జీవిస్తాం. వాటిలో మనం దేన్నీ ద్వేషించం. పరమ విభిన్నమైన వాతావరణ పరిస్థితుల్లో జీవించడానికి మనం సిద్ధమైనట్లే విభిన్నమైన వ్యక్తుల మధ్య జీవించడానికి కూడా మనం సిద్ధంగా ఉండాలి. మనం మన శత్రువుల్ని ప్రేమించగలంతటి ఉన్నతులం కాకపోవచ్చు. కానీ, మన ఆరోగ్యం , మన సంతోషం కోసమైనా కనీసం వారిని మన్నించి మరిచిపోవాలి. సాధారణంగా అందరికీ వైరుధ్యం అంటే ఒక వ్యతిరేకత ఉంటుంది. దాని నుంచి దూరంగా జరిగిపోవటానికి ప్రయత్నిస్తారు. కానీ దానిని అర్థం చేసుకుంటే గొప్ప సత్యాలు తెలుస్తాయి.

### దాంపత్యంలో....

పెళ్లిల్లు స్వర్గంలో నిర్ణయిస్తారు అంటారు. కానీ దాంపత్యం సరిగ్గా లేకపోతే ఆ జీవితాలు నరకకూపాలవుతాయి. దంపతుల హృదయాలలో కేవలం స్వార్థం మాత్రమే ఉంటే ఆ బంధం ఎంతో కాలం నిలబడదు. అడుగడుగునా తలెత్తే వైరుధ్యాలను అర్థం చేసుకొని, అసూయ, ఆగ్రహం, అనుమానం వంటి మానసిక స్థితులకు అతీతంగా ఉండటానికి సహనం కావాలి. ఔన్నత్యం మనిషిని దేవుడిగా మారుస్తుంది. హీనత్వం మనిషిని నిర్వీర్యం చేస్తుంది. ఇక్కడ మనం దేవతలంటే ఎవరో కూడా తెలుసుకోవాలి. దేవతలంటే సకల సద్గుణ సంపన్నులు అని కాదు.

ప్రపంచంలో ఎవరూ పరిపూర్ణులు కాదన్న సత్యాన్ని గుర్తించి వ్యవహరించే వారని అర్థం. ఇలాంటి ఔనత్యాన్ని కలిగినప్పుడు దాంపత్యం సజావుగా సాగిపోతుంది.

### మూలాలు పెకిలిస్తేనే...

అవగాహన, సహనం ఈ రెండు గుణాలతో వైరుధ్యాలను అధిగమించవచ్చు. ఇది సాధ్యం కానప్పుడు అశాంతి ప్రబలుతుంది. ప్రస్తుతం మనం అలాంటి పరిస్థితుల్లో ఉన్నాం. మునుపెన్నడూ లేనంతగా మనం శాంతి కోసం వెతుకుతున్నాం. ఇప్పుడు ఏర్పడిన అంశాంతి అంతా భౌతిక సంపద కోసం వెంపర్లాటం వల్ల వచ్చేదే. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో ఎంతో ప్రగతి సాధించిన అగ్రరాజ్యాలు కూడా ఈ సమస్యతోనే బాధపడుతున్నాయి. భౌతికమైన పురోగతి మనిషిని సంతోషపెట్టలేదనే సత్యాన్ని మానవాళి విస్మరించింది. దానికి మూల్యం చెల్లిస్తోంది. జ్ఞానం దాని వల్ల సంక్రమించే నీతి, ఉదాత్తత, ఇవి మాత్రమే శాశ్వతమైనవని గ్రహించిన రోజు శాశ్వతంగా శాంతి ఏర్పడుతుంది. ఆ శాంతి సాధనకు పునాదిగా నిలిచే జ్ఞానాన్ని సముపార్జించటానికి ధ్యానం తోడ్పడుతుంది.

మన దేశంలో సుప్రసిద్ధ బౌద్ధ గురువుల్లో వెన్ దీపాంకర ఒకరు. ఆయన ఒక సారి టిబెట్‌లో దమ్మతత్వం మీద ప్రసంగించటానికి వెళ్లారు. ఆయన తనతో పాటుగా ఒక వంట మనిషిని కూడా తీసుకువెళ్లాడు. ఆ వంట మనిషికి వంట సరిగ్గా రాదు. పైగా పేచీకోరు. అది గమనించిన కొందరు భక్తులు 'మీరు ఎందుకు ఆ వంట మనిషిని భరిస్తున్నారు? అతనిని వెనక్కి పంపేయండి. మీ అవసరాలు మేం చూసుకుంటాం' అని దీపాంకర వద్దకు వచ్చి ప్రశ్నించారు. అప్పుడు దీపాంకరుడు " అతన్ని నేను ఒక నౌకరుగా చూడటం లేదు. ఒక గురువుగా భావిస్తున్నాను. అతని అసమర్థత, పేచీకోరుతనం నాకు ప్రతి రోజూ పాఠాలు నేర్పుతూ ఉంటాయి. నాలో సహనాన్ని, నిబ్బరాన్ని పెంచుతూ ఉంటాయి.." అని సమాధానమిచ్చాడు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవటంలోనే మనిషి అసలైన సమర్థత దాగి ఉంటుంది.

# వృద్ధులకు ఆరోగ్య నియమాలు అవసరం



**పిండి పదార్థాలు, మాంసకృత్తులు, కొవ్వు పదార్థాలు, ఖనిజ లవణాలు, పీచు పదార్థాలు రోగ నిరోధక శక్తికి కావలసిన విటమిన్లను, శరీర పోషణకు కావలసిన పదార్థాలను కలిగిన పదార్థాలే కాకుండా శరీరానికి నూతనోత్సాహాన్నిచ్చే కాఫీ, టీ లాంటివి కూడా ఆహార పదార్థాల జాబితాలోకే వస్తాయి. ఈ విషయంలో వృద్ధులకు మరింత అవగాహన అవసరం అంటున్నారు వైద్యులు..**

పండ్లు, కూరగాయలు, గింజలు, పప్పులు, కందమూలాలు, సుగంధ ద్రవ్యాలు మనకు ప్రకృతి ప్రసాదం. అన్నంతో కూడా ప్రకృతి సిద్ధమైన పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలను ఆహారంగా తీసుకుంటేనే శరీరానికి కావలసిన అన్ని రకాల పోషకాలు అందుతాయి. వయసు పైబడిన తరువాత అనేక కారణాలరీత్యా ఆహార విషయాల్లోనూ కొన్ని నియమాలు పాటించక తప్పదు. వృద్ధులకు విటమిన్‌డి, కాల్షియం, విటమిన్ బి12, పీచు, పొటా షియం వంటి పోషకాల అవసరం ఎక్కువ. అందుకే వాటికి సంబంధించిన అవగాహన ఉంటే ఆ ఆహారాన్ని తీసుకునే వీలుంటుంది.

వయసు పైబడినవాళ్లు ఎప్పుడూ తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలు, ఆకు కూరలు, చేపలు తగినంతగా తీసుకోవటం ద్వారా విటమిన్‌డి, కాల్షియం పొందవచ్చు. ఇవి ఎముక పుష్టికి దోహదం చేస్తాయి.

చేపలు, సముద్ర ఆహారం, తేలికైన మాంసం నుంచి విటమిన్‌బి12 అందుతుంది.

సాధారణంగా వృద్ధాప్యంలో తప్పనిసరిగా వేధించే సమస్య మలబద్ధకం. రోజువారీ ఆహారంలో పండ్లు, కూరగాయలు, ముడి బియ్యం లేదా దంపుడు బియ్యం వంటి పొట్టు తీయని ధాన్యం ఎక్కువగా తీసుకుంటే ఆ బాధ నుంచి తేలిగ్గా బయటపడొచ్చు. ఎందుకంటే వీటన్నింటిలోనూ పీచు అధికంగా ఉంటుంది.

పండ్లు, కూరగాయలు, తక్కువ కొవ్వు ఉన్న పాల పదార్థాలలో వృద్ధులకు అవసరమైన పొటాషియం కూడా ఉంటుంది.

అందరిలాగే వృద్ధులు కూడా నూనె పదార్థాలు, వేపుళ్లు తగ్గించడం మంచిది. ముఖ్యంగా నెయ్యి, డాల్డా వంటి సంతృప్త కొవ్వులు తగ్గించి పొద్దు తిరుగుడు నూనె వంటివి మితంగా తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మంచిది.

# వానాకాలంలో పిల్లలు జాగ్రత్త..!

- ఇపుడిపుడే వర్షాలు ప్రారంభమవుతున్నాయి. వర్షం వస్తే పచ్చదనం పలకరిస్తుంది.. వాతావరణం చల్లబడుతుంది. అయితే ఈ వర్షంతో పాటు రకరకాల వ్యాధులు కూడా పలకరిస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉండే తల్లిదండ్రులు మరీ జాగ్రత్తగా ఉండాలి. వానచినుకుల్లో చిందులేయాలని పిల్లలు తెగ ఆరాటపడతారు. వానలో తడిస్తే మాత్రం జలుబు.. దానివెంటే దగ్గూ, జ్వరం వస్తుంది. ముఖ్యంగా వర్షాకాలంలోనే పిల్లలకి వ్యాధులు అతి సులువుగా వ్యాపిస్తాయి. అందుకే పిల్లల పట్ల తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి.
- వర్షాకాలం అంటే ఇల్లయినా, పరిసరాలైనా సరే చిత్తడితో కూడుకుని ఉంటాయి. ముందుగా వర్షం నీళ్లు ఇంటిచుట్టూ ఎక్కడైనా ఉండే వాటిని తేసేయాలి. అలాగే ఉంచితే మాత్రం ఈగలు, దోమలకి స్వాగతం పలికినట్లే. తద్వారా పిల్లలకి సులువుగా కలరా, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశముంది. అంతేనా అలర్జీలు, ఇన్‌ఫెక్షన్‌లు పిల్లల్ని త్వరగా అటాక్ చేసేది వర్షాకాలంలోనే.



- తడి బట్టలను, తడి టవల్స్‌ను ఇంట్లో ఉంచితే బాక్టీరియా, ఫంగస్ అభివృద్ధి చెందుతుంది. అందుకే వాటిని గాలి తగిలేట్లు ఆరేయాలి.

మృదువైన యాంటీబాక్టీరియా సోప్‌తో కనీసం రోజుకు రెండుసార్లు పిల్లలకి స్నానం చేయించాలి.

- వానాకాలంలో పిల్లలకి మలేరియా వంటి జబ్బులు వచ్చే ప్రమాదముంది. తాగే నీళ్లు కలుషితం కాకుండా చూసుకోవాలి. తాజా ఆహారాన్నే తీసుకోవాలి. వర్షాకాలంలో పిల్లల జీర్ణక్రియ తగ్గుతుంది.
- ఇంటి ఫుడ్‌కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. ఆ ఆహారంలో అల్లం, పసుసు లాంటి యాంటీఆక్సిడెంట్స్ ఉండేట్లు చూసుకోవటం ఉత్తమం. వేడి ఆహారాన్ని మాత్రమే పిల్లలకి పెట్టాలి. పచ్చిగుడ్లు, ఫ్రూట్ సలాడ్, లస్సీ, బటర్‌మిల్క్‌లకు దూరంగా ఉంచాలి.
- ప్యూరిఫైర్డ్ నీళ్లు పిల్లలకి తాగించాలి. లేకుంటే నీటిని కాచి వడబోసి తాగించాలి. దీని వల్ల సాధ్యమైనంత వరకు పిల్లల జోలికి వ్యాధులు దాదాపు రావు.
- ఇంట్లోని కూలర్లు, ఫ్లవర్‌వాజ్‌లను శుభ్రంగా ఉంచాలి. ఏ.సి.లను వానాకాలం వాడకపోవటం మంచిది. ఇక పిల్లల పాదాలను శుభ్రంగా ఉంచాలి. దీంతో పాటు పిల్లల షూస్‌ని క్లీన్‌గా ఉంచాలి.
- వర్షాకాలంలో లైట్ కాటన్, లూజ్ క్లోత్స్‌ని పిల్లలకి వేయాలి. పిల్లలు బయట ఆడుకొని వచ్చాక శుభ్రపరచాలి.
- వానాకాలంలో పిల్లల గోర్లలో చేరుకున్న మట్టిని క్లీన్ చేయాలి. ఎందుకంటే పిల్లలు తరచూ వేళ్లను నోట్లో పెట్టుకోవడం వల్ల కడుపునొప్పి సమస్యలు వస్తాయి... మొత్తానికి వానాకాలం వచ్చే వ్యాధుల బారినుండి పిల్లల్ని కాపాడాలంటే ముందు జాగ్రత్తలే శరణ్యం.

# అమ్మాయిలూ... ఆలస్యం వద్దు

**గడియారంతో పరుగులు పెట్టందే కెరీర్‌లో దూసుకెళ్లడం కష్టమే! కానీ ఆ క్రమంలో బయొలాజికల్ క్లాక్ దెబ్బతింటుందేమో గమనించారా? మరీ ముఖ్యంగా అమ్మాయిలు ఈ విషయంలో అప్రమత్తంగా లేకపోతే... గర్భధారణ, ప్రసవ సమస్యలు తప్పవు!**

మరీ చిన్న వయసులో 14 నుంచి 18 ఏళ్లలోపు గర్భం దాల్చినా కష్టమే! 30 ఏళ్లు దాటిన తర్వాత గర్భం దాల్చినా క్లిష్టమే! పెళ్లీడుకు తగిన వయసు 20 నుంచి 25 ఏళ్లు. ఈ వయసు కంటే ముందు గర్భాశయం పూర్తిగా వికసించి ఉండదు. గర్భం దాల్చడానికి తగినట్టుగా శరీరం ఎదిగి ఉండదు. 20 నుంచి 25 ఏళ్ల వయసులో నాణ్యమైన అండాలు విడుదలవుతాయి. తద్వారా ఆరోగ్యకరమైన బిడ్డ పుట్టే వీలుంటుంది. 25 ఏళ్లు దాటినప్పటి నుంచి అండాల నాణ్యత సన్నగిల్లడం మొదలవుతుంది. కాబట్టి ఆరోగ్యకరమైన పిల్లలు కావాలని కోరుకునేవారు 30 ఏళ్లలోపే బిడ్డకు జన్మనివ్వాలి. వ్యక్తిగత కారణాలరీత్యా గర్భం దాల్చడాన్ని వాయిదా వేయాలనుకుంటే, అండాలను ఎగ్ బ్యాంక్‌లో నిల్వ చేసుకోవాలి. ఆ తరువాత అవసరమైనప్పుడు గర్భం దాల్చవచ్చు.

### ఆరోగ్యకరమైన జీవనశైలి కీలకం

వేళకు నిద్ర, ఆహారం, వ్యాయామం గర్భధారణకు ఉపకరించే అంశాలు. భార్యాభర్తల్లో ఎలాంటి శారీరక అనారోగ్యం లేకపోయినా పిల్లలు కలగకపోవడానికి కొన్ని కారణాలున్నాయి. సమతులాహారం, క్రమం తప్పని వ్యాయామం, రోజుకు 8 గంటల నిద్ర.... వీటిని అనుసరించకపోతే శరీర జీవక్రియలు క్రమం తప్పుతాయి. నెలసరి సమస్యలు తలెత్తుతాయి. అండాల విడుదల అటకెక్కుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు సన్నగిల్లుతాయి. కాబట్టి వేళకు పోషకాహారం తీసుకుంటూ, కంటి నిండా నిద్రపోతూ, రోజుకి కనీసం 30 నిమిషాలపాటు వ్యాయామం చేస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

### బయొలాజికల్ క్లాక్ దెబ్బతిందా?

పగటి వేళను నిద్రకు కేటాయిస్తూ, రాత్రి వేళ డెస్కులకు అతుక్కుపోయి పని చేసే ఉద్యోగినుల బయొలాజికల్ క్లాక్ అస్తవ్యస్తం అవడం సహజం. ఫలితం... నెలసరి స్రావాల్లో హెచ్చుతగ్గులు, తేదీల్లో తారుమార్లు. బయొలాజికల్ క్లాక్ పనితీరు దెబ్బతింటే శరీరంలో హార్మోన్ల విడుదలలోనూ అవకతవకలు చోటు చేసుకుంటాయి. దాంతో నెలసరి క్రమం తప్పుతుంది. దాంతో గర్భం దాల్చే అవకాశాలు తగ్గుతాయి.

గర్భం నిలవకపోవడం, పదే పదే గర్భస్రావం జరగడం నేటి యువతులు ఎదుర్కొంటున్న అతి ప్రధాన సమస్య. ఈ సమస్యను వైద్య పరిభాషలో 'ఎంబ్రియో ఎలర్జీ' అంటారు. ఈ ఎలర్జీ కలిగిన వారి శరీరం అండాన్ని రిజెక్ట్ చేస్తుంది. దాంతో గర్భం దాల్చినా నెలసరి ఆగిపోదు. అండం గర్భాశయంలో నాటుకోకపోవడం మూలంగా గర్భం దాల్చినా, నెలసరి స్రావంతో పాటు పిండం బయటకు వచ్చేస్తుంది. ఇలా జరుగుతున్న విషయం ఎవరంతట వాళ్లు గ్రహించలేనంత సహజంగా జరిపోతూ ఉంటుంది. నెలసరి క్రమం తప్పక వస్తున్నప్పటికి, ఎటువంటి గర్భనిరోధక పద్ధతులూ పాటించకుండా ఏడాదిపాటు కాపురం చేసినా పిల్లలు కలగకపోతే వైద్యుల్ని సంప్రతించి ఎంబ్రియో ఎలర్జీ ఉందేమో నిర్ధరించుకోవాలి.



### గర్భం మధుమేహం

గర్భం దాల్చినప్పుడు మధుమేహం తలెత్తితే దాన్ని 'జెస్టేషనల్ డయాబెటిస్' అంటారు. గర్భం దాల్చే సమయానికే మధుమేహం ఉన్నా, లేకపోయినా ఈ స్థితి ఎవరికైనా తలెత్తవచ్చు. మరీ ముఖ్యంగా తల్లితండ్రులకు మధుమేహం ఉంటే, ఆ యువతులు గర్భం దాల్చినప్పుడు, జెస్టేషనల్ డయాబెటిస్‌కు గురయ్యే అవకాశాలు ఎక్కువ. ఒకసారి ఈ సమస్యకు గురయితే, ఆ మహిళలు జీవితాంతం మధుమేహంతో బాధపడవలసి ఉంటుంది. పుట్టే బిడ్డ కూడా అధిక బరువుతో పుట్టే అవకాశాలుంటాయి.

### అధిక రక్తపోటు ఉంటే?

అధిక రక్తపోటు ఉన్న మహిళలు గర్భం దాల్చినప్పుడు కచ్చితంగా రక్తపోటు పెరుగుతుంది. ఇలాంటి మహిళలు కూడా గర్భం దాల్చింది మొదలు వైద్యులను సంప్రతిస్తూ రక్తపోటును అదుపులో ఉంచుకోవాలి. అలాగే మూత్రపిండాలు, కాలేయం పనితీరులను పరిశీలించుకుంటూ ఉండాలి. అధిక రక్తపోటు ఉండి గర్భం దాల్చిన మహిళలకు మూర్ఛ వ్యాధి వచ్చే అవకాశాలు ఎక్కువ. కాబట్టి వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు చేయించుకుంటూ జాగ్రత్తగా మెలగాలి.

### వరుస గర్భస్రావాలు

గర్భం దాల్చిన మూడు వారాల్లోపే కొందరికి గర్భస్రావం అయిపోతూ ఉంటుంది. ఇలాంటప్పుడు గర్భం దాల్చింది మొదలు వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ, అవసరమైన పరీక్షలు ఎప్పటికప్పుడు చేయించుకుంటూ అప్రమత్తంగా ఉండాలి. థైరాయిడ్ స్రావంలో అవకతవకలు, రక్తంలో చక్కెర స్థాయులు ఎక్కువ ఉండడం, క్రోమోజోమల్ డిజార్డర్లు.... మొదలైన సమస్యలు ఉన్నాయేమో వైద్యులు పరీక్షించి తదనుగుణ చికిత్సను అందిస్తారు. 'యాంటీబాడీ సిండ్రోమ్' వల్ల కూడా అబార్షన్లు కలగవచ్చు. ఈ సమస్యలకు చికిత్సలున్నాయి. కాబట్టి వరుసగా గర్భస్రావం అవుతూ ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వైద్యుల్ని కలవాలి.

# చినుకుల్లో చకచకా!

**వర్షంలో చెప్పులు తడిస్తే చికాకు అనిపిస్తుంది. అలాగని చెప్పులు లేకుండా అడుగు బయట పెట్టలేం. మనకు ఇష్టమైన చెప్పుల్నీ ఈ వర్షాల్లో వేసుకోలేము. ఈ సీజన్‌లో ఎలాంటి చెప్పులు వేసుకోవాలి? పాదాల సంరక్షణ పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి?**

**జెల్లీషూస్:** ఒకప్పటి స్టయిలే ఇది! జెల్లీషూస్‌ను కాలేజీ అమ్మాయిలు మొదలుకొని గృహిణుల వరకు అందరూ ఇష్టపడేవారు. అయితే అప్పట్లో భిన్నమైన రంగుల్లో, స్టయిల్స్‌లో దొరికేవి కావు. ఇప్పుడు మార్కెట్‌లో రోజుకొక డిజైన్‌తో దర్శనమిస్తున్నాయివి. జెల్లీషూస్ వర్షాకాలంలో భలే సౌఖ్యం. ఒకవేళ నీళ్లలో తడిచినా ఫర్లేదు. క్షణాల్లో తేమ ఆరిపోతుంది. షూస్‌కు పైన రంధ్రాలు ఉంటాయి కాబట్టి కాళ్లకు గాలిసోకి.. తేమతో వచ్చే ఇన్‌ఫెక్షన్లు రావు. నీళ్లలో నడిచినా షూస్ పాడవ్వవు.

**గమ్‌బూట్స్:** ఈ సీజన్‌లో ఎప్పుడు వర్షం వస్తుందో ఊహించలేము. ఏ లెదర్ చెప్పులో వేసుకుంటే పాడైపోతాయి. స్లిప్పర్స్ అయితే జారే ప్రమాదం ఉంది. అందుకే గమ్‌బూట్స్ తొడిగితే ఏ సమస్యా ఉండదు. ఇవి మెత్తటి ప్లాస్టిక్, ఫైబర్‌లతో తయారవుతాయి. కాబట్టి నీళ్లలో గంటలకొద్దీ నానినా ఏ ఢోకా ఉండదు. రబ్బరుకు నీటిని పీల్చుకునే గుణం ఉండదు. తెగిపోవడమూ అరుదు. ఇంట్లో ఒక జత గమ్‌బూట్స్ ఉంటే మంచిది. వరుసగా వానలు పట్టుకున్నప్పుడు.. ఇవెంతో ఉపకరిస్తాయి. అందులోను వీటి ధర కూడా చాలా చౌక.

**ఫ్లోటర్స్:** వర్షాకాలంలో కాలేజీ అమ్మాయిలు.. తమకు ఇష్టమైన చెప్పులు వేసుకునే అవకాశం ఉండదు. అలాగని వర్షాకాలంలో రబ్బరు చెప్పులు వేసుకోవడమూ ఇష్టం ఉండదు. అందుకే ట్రెండీ, స్టయిల్స్‌ను కోరుకునే వారు ఫ్లోటర్స్‌ను ఎంచుకోవచ్చు. పాదానికి బెల్టు బిగుతుగా ఉంటుంది కాబట్టి.. వేగంగా నడిచేందుకూ ఇబ్బంది ఉండదు.

**యొ జెలో శాండిల్స్:** ఒక ప్రత్యేకమైన సింథటిక్‌తో తయారుచేసిన చెప్పల్స్ ఇవి. చూసేందుకు అద్భుతమైన



షైనింగ్‌తో కనిపిస్తాయి. వీటిని ఎంచక్కా వర్షాకాలంలో వాడుకోవచ్చు. జెలోశాండిల్స్‌ను వీలైనంత వరకు వేడి తగిలే ప్రాంతంలో ఉంచకూడదు. బ్రష్‌తో పాలిష్ చేయొద్దు. పొడిబట్టతోనే తుడవాలి. వీటిలో హైహీల్స్ చెప్పులు కొనకపోవడమే మేలు. ఒక్కోసారి జారే ప్రమాదం ఉంది. సల్వార్‌కమీజ్, పంజాబ్‌డ్రెస్, జీన్స్‌ప్యాంట్లలోకి జెలో శాండిల్స్ అదుర్స్!

**ఆక్వావేవ్ వాటర్ షూస్:** తొడుక్కోవడం, వదలడం బహు తేలిక. వర్షాకాలంలో సముద్రతీర ప్రాంతాల్లోని బీచ్‌లు లేదంటే నదుల వద్దకు వెళ్లినప్పుడు, స్విమ్మింగ్ పూల్స్ దగ్గరా ఎంతో ఉపకరిస్తాయి. ఈ షూస్‌తో మెత్తటి ఇసుకలోను, తడిమట్టిలోను నడవడం సులభం. షూస్ అడుగుభాగంలోని రబ్బర్ టెక్చర్ వల్ల నడకకు పట్టు లభిస్తుంది. జారిపడే అవకాశమే ఉండదు.

**ఫ్లిప్‌ఫాప్:** మనం రోజు వేసుకునే స్లిప్పర్స్‌లాంటివే ఇవి. మన చెప్పుల స్టాండ్‌లో.. ఫ్లిప్‌ఫాప్ చెప్పులు సైతం ఒక జత తప్పనిసరి. వర్షంలో టక్కున బయటికి వెళ్లాల్సి వస్తే.. వీటిని వేసుకోవచ్చు. ఇంట్లోనూ వాడుకోవచ్చు. కేవలం వర్షాకాలంలోనే కాకుండా అన్ని సీజన్లలోను ఆల్‌ఇన్‌వన్‌లా పనికొస్తాయి.

### ఎలాంటివి వేసుకోకూడదు?

వర్షాకాలంలో కాన్వాస్ షూస్ జోలికి వెళ్లకండి. తడి పట్టుకుంటే ఒక పట్టాన వదలవు. మూడునాలుగుసార్లు వర్షంలో తడిస్తే ఇక పనికిరావు. పడేయాల్సిందే!

ఫార్మల్ షూస్, లెదర్ షూస్‌లను కూడా వాడకపోవడం మేలు. తోలుతో తయారైనవి కాబట్టి నీళ్లకు తడిస్తే త్వరగా దెబ్బతింటాయి. అందులోను దుర్వాసనను వెదజల్లుతాయి. తద్వార ఇన్ఫెక్షన్లు రావొచ్చు.

సాక్స్‌లు లేని షూకు ప్రాధాన్యం ఇవ్వాలి. వర్షంలో సాక్సులు నానిపోయి.. చికాకు తెప్పిస్తాయి. తడి వల్ల కాళ్లు నవ్వులుపెట్టి.. ఎర్రటి నీటి బొబ్బలు వచ్చే ప్రమాదం ఉంది. హైహీల్స్ అస్సలు వేసుకోవద్దు. వర్షంలో రోడ్లు తడిచిపోతాయి. సహజంగానే హైహీల్స్ చెప్పులతో నడకే ఇబ్బంది. అలాంటిది వర్షాల్లో జారే ప్రమాదం లేకపోలేదు.

# శర్వానంద్ కొత్త మూవీ లాంచ్

టాలీవుడ్ యువ హీరో శర్వానంద్ బ్యాక్ టు బ్యాక్ సినిమాల అప్‌డేట్స్‌తో అభిమానులను ఖుషీ చేస్తున్నాడు. ముందుగా ప్రకటించినట్టుగానే నయా అప్‌డేట్‌ను షేర్ చేసింది. ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమైంది. అభిలాష్ రెడ్డి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మాళవికా నాయర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మీ హెల్మెట్లను పట్టుకోండి.. రైడ్ వైల్డ్‌గా ఉండబోతుంది.. అంటూ క్యాప్షన్ ఇచ్చారు. గూస్‌బంప్స్ తెప్పించే అడ్వెంచరస్ రైడ్‌కు సిద్ధంగా ఉండండి.. అంటూ శర్వానంద్ షేర్ చేసిన లుక్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తోంది.

లాంఛింగ్ స్టిల్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ.. సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో శర్వాకు జోడీగా కృతి శెట్టి నటిస్తోంది. శర్వానంద్ మరోవైపు శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వంలో శర్వానంద్ 35 చిత్రంలో నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీకి మనమే టైటిల్ ఫిక్స్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్ ని రిలీజ్ చేశారు. ఇక ఈ పోస్టర్‌లో శర్వానంద్ పక్కనే చిన్న బాబు కనిపిస్తున్నారు. పాపులర్ బ్యానర్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా షూటింగ్ పూర్తయింది. కథానుగుణంగా లండన్, హైదరాబాద్‌లో సినిమాను షూట్ చేశారని ఫిలింనగర్ సర్కిల్ సమాచారం.





# 'వెయ్ దరువెయ్' సాయిరామ్ శంకర్‌కి పెద్ద మాస్ హిట్ కావాలని కోరుకుంటున్నాను


సాయిరామ్ శంకర్, యషా శివకుమార్, హెబ్బా పటేల్ హీరో హీరోయిన్లుగా లక్ష్మీనారాయణ పొత్తూరు సమర్పణలో సాయి తేజ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నవీన్ రెడ్డి దర్శకత్వంలో దేవరాజ్ పోతూరు నిర్మించిన చిత్రం 'వెయ్ దరువెయ్'. మార్చి 15న సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మంగళవారం చిత్ర యూనిట్ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు...ఈ కార్యక్రమంలో బిగ్ టికెట్‌ను పీపుల్స్ స్టార్ ఆర్.నారాయణమూర్తి, దర్శకుడు త్రినాథరావు నక్కిన లాంచ్ చేశారు... ప్రొడ్యూసర్ బెక్కెం వేణుగోపాల్ మాట్లాడుతూ "దర్శకుడు నవీన్ ఈ మూవీ గురించి చెప్పారు. సాయిరామ్ శంకర్ తో సినిమా చేస్తున్నానని చెప్పాను. తను డిస్ట్రిబ్యూటర్ గా నాకు పరిచయం. సినిమాలపై మంచి జడ్జిమెంట్ ఉంది. ఇప్పుడు వెయ్ దరువెయ్ సినిమాతో దర్శకుడిగా మారి పక్కా ప్లానింగ్ తో సినిమా చేశారు. నిర్మాత దేవరాజ్ గారికి అభినందనలు. సాయిరామ్ శంకర్ పట్టుదలతో చేసిన ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి" అన్నారు. ఆర్.నారాయణ మూర్తి మాట్లాడుతూ "ఈ సినిమాలో సాయిరామ్ శంకర్‌గారు ఫికర్ మత్ కరో అనే డైలాగ్ చెబుతుంటారు. పుష్ప సినిమాతో అల్లు అర్జున్ గారు తగ్గేదే లే అని ఎలా అందరితో అనిపించారో.. ఈ వెయ్ దరువెయ్ సినిమాలో సాయిరామ్ అందరినోట ఫికర్ మత్ కరోఅనిపిస్తారని, సినిమా పెద్ద హిట్ అయ్యి, సాయిరామ్‌కి పెద్ద మాస్ హిట్ కావాలని కోరుకుంటున్నాను. దర్శకుడు నవీన్ చాలా మంచి టైటిల్ పెట్టారు. సినిమాకు దర్శకుడు తండ్రి లాంటి వ్యక్తి. నవీన్ సినిమాను అద్భుతంగా తెరకెక్కించారు. సినిమాను 35 రోజుల్లో పూర్తి చేయటం గొప్ప విషయం. నిర్మాత దేవరాజ్ బాగుండాలనే ఉద్దేశంతో ప్రీ ప్రొడక్షన్ వర్క్ బాగా చేసి తక్కువ రోజుల్లో సినిమాను పూర్తి చేసిన నవీన్ గారికి థాంక్స్. నిర్మాత దేవరాజ్ పోతూరుగారికి ఆల్ ది బెస్ట్. కె.జి.యఫ్ తో యష్ ఎంత పెద్ద స్టార్ అయ్యారో, ఈ సినిమాతో హీరోయిన్ యష పెద్ద స్టార్ కావాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాకు భీమ్స్‌గారు అద్భుతమైన సంగీతాన్ని అందించారు. తను ప్రతీ సినిమాకు దుమ్ము రేపుతున్నాడు. తనకు ఈ సందర్భంగా అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న వారిపై వెయ్ దరువెయ్ అని దర్శకుడు అన్నారు. సమాజంలో చైతన్యం నింపేలా మంచి మెసేజ్‌తో సినిమా చేసిన టీమ్‌కి థాంక్స్" అన్నారు.




# కొత్త షూటింగ్ షెడ్యూల్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ యాక్టర్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేని, నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల కాంబినేషన్ లో వస్తున్న 'కుబేరు' చిత్రం ఫస్ట్ లుక్ మహా శివరాత్రికి విడుదలై అద్భుతమైన రెస్పాన్స్ సొంతం చేసుకుంది. ధనుష్ డిఫరెంట్ అవతార్ అందరినీ ఆశ్చర్యపరిచింది. శ్రీ నారాయణ్ దాస్ కె నారంగ్ ఆశీస్సులతో, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ %బ్బూ% (ఆసియన్ గ్రూప్ యూనిట్), అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. తాజాగా టీమ్ బ్యాంకాక్‌లో కొత్త షూటింగ్ షెడ్యూల్‌ను ప్రారంభించింది. నాగార్జునతో పాటు మరికొందరు నటీనటులు పాల్గొంటున్న ఈ షెడ్యూల్‌లో కొన్ని టాకీ, యాక్షన్ పార్ట్‌లు చిత్రీకరించనున్నారు. భారీ స్థాయిలో రూపొందుతున్న ఈ సినిమా ఇంతకు ముందు ఎవరూ చూడని కొన్ని అద్భుతమైన లొకేషన్లలో షూటింగ్ జరుపుకుంటోంది. ఈ సినిమాలో రష్మిక మందన్న కథానాయిక. భారీ అంచనాలున్న ఈ చిత్రం లావిష్ ప్రొడక్షన్, సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతోంది. నేషనల్ అవార్డ్ విన్నర్, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం సమకూర్చగా, నికేత్ బొమ్మి సినిమాటోగ్రఫీని నిర్వహిస్తున్నారు. రామకృష్ణ సబ్బని, మోనికా నిగోత్రే ప్రొడక్షన్ డిజైనర్లు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న..!



విశ్వవిఖ్యాత నవరసనటసార్వభౌముడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలన్న డిమాండ్ ఎప్పటి నుంచో ఉన్న విషయం తెలిసిందే. ఇప్పుడు మోదీ ప్రభుత్వానికి మరోసారి సిఫారసులు అందాయి. సార్వత్రిక ఎన్నికలకు ముందు కేబినెట్ లో మంత్రి వర్గ సమావేశం చివరి రోజైన నేడు 'ఎన్టీఆర్ కు భారతరత్న' గురించి కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంటుందని ఊహాగానాలు సాగుతున్నాయి. ప్రధాని మోదీకి ఇప్పటికే అన్ని వర్గాల నుంచి సిఫారసులు అందాయి. ఆయన ఇదే విషయంపై రాష్ట్రపతికి సిఫారసు చేస్తారని అంతా భావిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికల వేళ, ఆంధ్రప్రదేశ్ ఎన్నికలకు ముందు మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందని తేదేపా వర్గాలు ఆశిస్తున్నాయి. ఇటీవల ఏపీ ఎన్నికల కోసం తెలుగు దేశం పార్టీతో భాజపా జతకట్టిన నేపథ్యంలో ఇప్పుడు ఎన్టీఆర్ కు భారతరత్న మరోసారి విస్తృతంగా తెరపైకి వచ్చింది. ఎన్నికల కోడ్ రాక ముందే, చివరి కేబినెట్ సమావేశంలో మోదీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంటుందని ఊహిస్తున్నారు. ఈరోజు సాయంత్రానికి కేంద్ర కేబినెట్ నిర్ణయం ఏమిటన్నది తేల్తుందని సర్వత్రా ఆసక్తి నెలకొంది. లెజెండరీ నటుడు, ప్రజా నాయకుడు అయిన ఎన్టీఆర్ కు భారతరత్న ఇచ్చేందుకు కేంద్రం కొన్ని దశాబ్ధాలుగా చొరవ చూపలేదని విమర్శలు న్నాయి. ఎన్టీఆర్ కు భారతరత్న ఇవ్వాలని మెగాస్టార్ చిరంజీవి అంతటి వారు బహిరంగ వేదికలపై కోరారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ఎన్టీఆర్ అభిమానులతో పాటు నాయకులు, ప్రముఖులు వేదికలపై ఎన్టీఆర్ భారతరత్న గురించి ప్రస్థావించారు. కేంద్రాన్ని గొంతెత్తి అడిగారు.



# "షరతులు వర్తిస్తాయి"కి క్లీన్ యు సర్టిఫికెట్ జారీ

చైతన్య రావ్, భూమి శెట్టి జంటగా నటించిన "షరతులు వర్తిస్తాయి" సినిమాకు సెన్సార్ ప్రశంసలు దక్కాయి. కుమారస్వామి(అక్షర) దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని స్టార్ లైట్ స్టూడియోస్ బ్యానర్‌పై శ్రీలత – నాగార్జున సామల, శారదా – శ్రీష్ కుమార్ గుండా, విజయ – డాక్టర్ కృష్ణకాంత్ చిత్తజల్లు నిర్మించారు. "షరతులు వర్తిస్తాయి"ఈ నెల 15న థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది.

తాజాగా సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. "షరతులు వర్తిస్తాయి" సినిమాకు సెన్సార్ సభ్యులు క్లీ యు సర్టిఫికెట్ జారీ చేశారు. ఈ సందర్భంగా మానవీయ విలువలు ఉన్న ఒక మంచి సినిమా రూపొందించారంటూ దర్శకుడు కుమారస్వామికి ప్రశంసలు అందజేశారు. ఈ చిత్ర దర్శకుడు కుమారస్వామి కూడా సెన్సార్ బోర్డ్ సభ్యుడు అన్న విషయం తెలియకుండానే బోర్డ్ మెంబర్స్ సినిమాను చూశారు. తర్వాత తమ సభ్యుడే ఇంత గొప్ప సినిమా తీయడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. సెన్సార్ బృందం స్పందిస్తూ – తెలంగాణ సినిమా అనగానే కొన్నాళ్లుగా కనిపిస్తోన్న విపరీతమైన మద్యం సన్నివేశాలు, నిర్లక్ష్యపు ధోరణులకు భిన్నంగా "షరతులు వర్తిస్తాయి"లో ఒక గొప్ప మానవీయ విలువలు చూపించారు. మానవ సంబంధాలతో నిండి ఉన్న ఇలాంటి సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని, తెలంగాణ నేపథ్యంలోనే కనిపించినా.. ఒక యూనిక్ కంటెంట్ ఈ చిత్రంలో ఉంది. అని పేర్కొన్నారు.

# 'ఫైటర్ రాజా' ప్రారంభం

రామ్, మాయా కృష్ణన్ ప్రధాన పాత్రలలో కృష్ణ ప్రసాద్ దర్శకత్వంలో రన్‌వే ఫిల్మ్స్ ప్రొడక్షన్ నెం 2 పూజా కార్యక్రమాలతో గ్రాండ్ గా ప్రారంభమైయింది. దినేష్ యాదవ్, పుష్పక్ జైన్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'ఫైటర్ రాజా' అనే క్యాచి టైటిల్ ఖరారు చేశారు. రామ్, మాయా కృష్ణన్, తనికెళ్ళ భరణి ఇలా ప్రధాన తారాగణంపై గన్స్ తో డిజైన్ చేసిన ఫైటర్ రాజా ఫస్ట్ లుక్ చాలా క్రేజీగా వుంది. టైటిల్ ఫస్ట్ లుక్ లాంచ్ ఈవెంట్ కు 'ఓం భీమ్ బుష్' టీం హీరో శ్రీ విష్ణు, ప్రియదర్శి, రాహుల్ రామకృష్ణ హాజరయ్యారు. ఫస్ట్ లుక్ లాంచింగ్ ఈవెంట్‌లో హీరో శ్రీవిష్ణు మాట్లాడుతూ.. రామ్ అండ్ టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. ఈ సినిమా టీం అందరికీ కూడా మంచి పేరుతీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆల్ ది వెరీ బెస్ట్ ' తెలిపారు. తనికెళ్ళ భరణి మాట్లాడుతూ.. ఇందులో చాలా రోజుల తర్వాత చాలా భిన్నమైన పాత్ర చేస్తున్నాను. దర్శకుడు కృష్ణ ప్రసాద్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. సినిమా తీస్తున్నపుడు తనలో చాలా ప్రతిభ వుందని తెలుసుకున్నాను. ఈ సినిమా చాలా రియలిస్టిక్ గా వుంటుంది. యూత్ ని ఆకట్టుకునే సినిమా అవుతుంది. సినిమా అందరికీ మంచి పేరు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ప్రియదర్శి మాట్లాడుతూ.. ఈ కథ గురించి నాకు తెలుసు. చాలా మంచి కథ. సినిమాలో పనిచేసే స్టంట్ మెన్ కి మంచి ట్రిబ్యుట్



లాంటి కథ. రామ్ కి ఆల్ ది బెస్ట్. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్. పోస్టర్ లో తనికెళ్ళ భరణి గారిని చూసినప్పుడు శివ సినిమా గుర్తుకు వచ్చింది" అన్నారు.

రాహుల్ రామకృష్ణ మాట్లాడుతూ.. రామ్ ఎప్పటినుంచో పరిచయం. ఇప్పుడు ఫైటర్ రాజా రో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. పోస్టర్ చాలా బావుంది. టీం అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్" తెలిపారు.

### దేశ్ పాండే ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో

## విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే

**నంగునూర్ మండలం, వెలుతురు మార్చ్ 13:** దేశ్ పాండే ఫౌండేషన్ వారి అధ్వర్యంలో రాజగోపాలపేట ఉన్నత పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే (స్కిల్ ఇన్ విలేజ్ విద్యార్థుల అన్వేల్ డే) నిర్యహించడం జరిగినది ఈ కార్యక్రమానికి అతిథులుగా(ఎస్ఎస్ఏ) జిల్లా విద్యాధికారి భాస్కర్ ఎంఈఓదేశి రెడ్డి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కనకయ్య ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వినోద మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రాగుల సారయ్య హాజరు కావడం జరిగినది.

అతిథులు మాట్లాడుతూ దేశ్ పాండే ఫౌండేషన్ చేస్తున్న కార్యక్రమాలు ఎంతో మంచి ఫలితాలు






ఇవ్వడం జరుగుతుందని విద్యార్థులకు ఈ స్కిల్ ఇన్ విలేజ్ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల లైఫ్ స్కిల్స్‌తో పాటు ఇంగ్లీష్ గ్రామర్‌ని పిల్లలకి అర్థమయ్యే విధంగా అటల పద్ధతిలో బోధించడం జరుగుతుందని ఇలాంటి కార్యక్రమాలు అన్ని పాఠశాలలో వచ్చే విధంగా ప్రయత్నించాలని తెలపడం జరిగినది.

కార్యక్రమం అనంతరం విద్యార్థులకు సంస్థ వారి సర్టిఫికెట్స్ అందించడం జరిగినది అనంతరం విద్యార్థుల యొక్క ప్రాజెక్టు వర్క్ లను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను తెలుసుకోవడం జరిగినది ఈ కార్యక్రమానికి గ్రామ మాజీ సర్పంచ్ ఏల రాజేందర్ బిఆర్ఏస్ గ్రామ అద్యక్షులు పరమండ్ల మల్లేశం నాయకులు జాజాల చందు కమల్ పాష ఈజార్ రంగు రాజు పాఠశాల ఉపాధ్యాయ బృందం దేశ్ పాండే సంస్థ ప్రతినిధులు గందమాలయాదరిగి, గంగాదరి సంతోష్ కుమార్ (సి. హెచ్), రాంపల్లి నరేష్ ( ఎంటీ), అనంతోజు అనుపమ (సిటీ), సుతారి సాయి కిరణ్ ( సిఏ)మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.

## సిఏఏ అత్యంత ప్రమాదకరం

### దేశానికి అనర్థమన్న కేజ్రీవాల్

**న్యూఢిల్లీ,మార్చి13(వెలుతురు):** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సిఏఏ చట్టాన్ని ఢిల్లీ సీఎం కేజీ్రవాల్ వ్యతిరేకించారు.. బుధవారం ఇండియా కూటమి నేతలో కలిసి నిరసన వ్యక్తం చేశారు. సిఏఏ చాలా ప్రమాదకరమైనదని..శాంతిభద్రతలు దెబ్బతింటాయని..దొంగతనాలు, దోపిడీలు, అత్యాచారాలు పెరుగుతాయని అన్నారు. పాకిస్థాన్,బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ నుంచి మైనార్టీలకు పౌరసత్వం ఇవ్వబడుతుందని వ్రాయబడిందన్నారు. ఇండియా పేద దేశం.. స్వాతంత్ర్యానంతరం కంటే సీఏఏ చట్టం వల్ల వలసలు ఎక్కువ కానున్నాయన్నారు. మరోవైపు ఆప్ ప్రభుత్వ హయాంలో ఢిల్లీలో జరిగిన అభివృద్ధి, మౌళిక వసతుల కల్పన గురించి సీఎం కేజీ్రవాల్ మాట్లాడారు. గత తొమ్మిదేళ్లలో ఢిల్లీలో నీటి పైపులైన్లు గతంలో ఎన్నడూ వేయలేదన్నారు. ఆప్ ప్రభుత్వం వచ్చేనాటికి ఢిల్లీలో 4500 బస్సులు ఉండేవని.. ఇప్పుడు 8వేల బస్సులున్నాయన్నారు. అందరికోసం పనిచేస్తున్నాం. ఆస్పత్రులు మెరుగుపర్చామన్నారు కేజీ్రవాల్. ఢిల్లీలోని ప్రతి గల్లీలో మొహల్లా క్లినిక్ ఏర్పాటు చేశామన్నారు. ఇప్పుడు ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లాల్సిన అవసరం లేదన్నారు సీఎం కేజీ్రవాల్.

## సిఏఏ చట్టం రాజ్యాంగ విరుద్ధం

### మండిపడ్డ బెంగాల్ సిఎం మమతా బెనర్జీ

**కోల్‌కతా,మార్చి13(వెలుతురు):** పౌరసత్వ సవరణ చట్టం-2019 (-సీఏఏను కేంద్రంలోని బీజేపీ సర్కారు నోటిఫై చేయడంపై బెంగాల్ సీఎం మమతా బెనర్జీ నిప్పులు చెరిగారు. సీఏఏ నిబంధనలు అస్పష్టంగా, రాజ్యాంగ విరుద్ధంగా, వివక్షాపూరితంగా ఉన్నాయని మండి పడ్డారు.. సీఏఏ చట్టబద్ధతపై తనకు నమ్మకం లేదని అన్నారు. ఎన్ఆర్సీ అమలుతో సీఏఏ ముడిపడి ఉన్నదని, ప్రజలను నిర్బంధ శిబిరాలకు తీసుకెళ్తారని, రాష్ట్రంలో సీఏఏ అమలును తాను అనుమతించబోనని తెగేసి చెప్పారు. ’సీఏఏ కింద పౌరసత్వం కోసం అప్లై చేసుకొనేటప్పుడు ఆలోచించుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నా. ఇప్పటికే పౌరులుగా ఉన్నవారు మళ్లీ దరఖాస్తు చేసుకుంటే వారు వెంటనే శరణార్థులుగా మారిపోతారు. మళ్లీ కొత్తగా కమిటీ దయతలచి పౌరసత్వం ఇవ్వాల్సి ఉంటుందని మమత పేర్కొన్నారు. ఎవరైతే పౌరసత్వానికి అర్హులు కారో వారిని నిర్బంధ శిబిరాలకు తరలిస్తారని మమతా బెనర్జీ వెల్లడించారు. ఇది పౌరసత్వ హక్కులను లాక్కోవడానికి బీజేపీ పన్నిన పన్నాగమని అభివర్ణించారు. ఈ దేశంనుంచి క్రిస్టియన్లు, ముస్లింలు, నామశూద్రులను వెళ్లగొట్టే కుట్ర జరుగుతున్నదని, బెంగాల్?ను విభజించేందుకు బీజేపీ ప్రయత్నిస్తున్నదని మండిపడ్డారు. దీన్ని తాను జరగనివ్వబోనని స్పష్టం చేశారు. శరణార్థులకు పౌరసత్వం వస్తే తనకు సంతోషమేనని, తిరస్కరించిన వారికి తాను షెల్టర్ ఇస్తానని భరోసా ఇచ్చారు.



## ఏపిలో కాంగ్రెస్ పట్ల పెరుగుతున్న ఆదరణ

### ఏపి కాంగ్రెస్ చీఫ్ షర్మిల వ్యాఖ్య

**న్యూఢిల్లీ,మార్చి13(వెలుతురు):** రానున్న ఎన్నికల్లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ పునరుజ్జీవమే లక్ష్యంగా బుధవారం ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ స్క్రీనింగ్ సమావేశం జరిగింది. దాదాపు 4 గంటలపాటు కొనసాగిన ఈ సమావేశంలో ఎన్నికలకు సంబంధించి కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మధుసూదన్ నేతృత్వంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మాట్లాడుతూ.. ’175 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తుంది. 1500 అప్లికేషన్లు రావడమే కాంగ్రెస్ ఏపీలో ఉందనడానికి నిదర్శనం. అభ్యర్థుల ఎంపిక పారదర్శకంగా జరుగుతుంది. బీజేపీతో చేతులు కలిపి ప్రాంతీయ పార్టీలు నియంతలా తయారవుతున్నాయి. అసెంబ్లీ, లోక్ సభ అభ్యర్థుల మీద సమావేశంలో చర్చ జరిగింది. గత ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క శాతం మాత్రమే ఓట్లు వచ్చాయి. ఈ సారి అలా జరగబోదు. అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో అధికార పార్టీకి గట్టి పోటీ ఇవ్వగలం. సీపీఎం, సీపీఐలతో చర్చలు జరుపుతున్నాం. అందరితో కలిసి ముందుకుపోతాం. ఏపీ విభజన హామీల అమలే టాగట్‌గా ప్రభుత్వాలను ప్రశ్నిస్తాం’ అని షర్మిల పేర్కొన్నారు.

## జిల్లాలో ఎన్నికల నియమ నిబంధనలు అమలులో ఉన్నందున వాల్ రైటింగ్,పోస్టర్లు , ఫ్లెక్సీలు, ఫ్లాగ్‌లు ఉండడానికి వీలు లేదని, మున్సిపాల్టి, మరియు గ్రామ పంచాయతి పరిధిలో అన్నింటిని తొలగించాలి..

### జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి ఐఏఎస్..

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి (వెలుతురు న్యూస్):** బుధవారం టెలి కాన్ఫరెన్సు నిర్వహించి అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లో ఎన్నికల నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే కటిన చర్యలు తీసుకుంటామని , మున్సిపాలిటి మరియు గ్రామ పంచాయతి పరిధి లో వాల్ రైటింగ్,పోస్టర్లు ,ప్లెక్సీ లు, ఫ్లాగ్ లు ఎక్కడ కూడా ఉండరాదని, ఫీల్డ్ సిబ్బంది చే తొలగించాలని అధికారులకు ఆదేశించారు.

సి సి రోడ్ల నిర్మాణ పనులలో పురోగతి బాగుందని, అన్ని మండలా లలో సి సి రోడ్ల నిర్మాణ పనులు ఈ నెల 20 వరకు పూర్తి చేయాలనీ, పూర్తి అయిన వాటికీ ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ అన్నారు. బొమ్రాష్ పెట్ , తాండూర్ , బషీరాబాద్ , కోడంగల్ మండలాల వారిగా ఇప్పటి వరకు



ఎన్ని పనులు పూర్తి అయ్యాయి, ఇంకా ఎన్ని పనులు చేయాల్సి ఉంది , ఇంకా చేయాల్సిన నిర్మాణ పనుల పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

గ్రామా పంచాయతి బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.

ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షెడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి , పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్ టి ఓ జనరేట్ చేయాలనీ, ఉపాధి హామీ కూలీల సంఖ్య పెంచాలని, అనుకున్న అంచనాల మేరకు పనులు పూర్తి అయ్యేలా చూడాలన్నారు.

టెలి కాన్ఫరెన్సు లో డి ఆర్ డి ఎ శ్రీనివాస్ , పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు డి ఇ లు , ఇ ఇ సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.








## లాంగ్ డ్రైవ్ కార్ కథ ఎమయ్యింది..?

### బాధితులు కేసు వాపస్ తీసుకున్నారా?.

### వారు సేఫ్ గానే ఉన్నారా

### ప్రధాన నిందుతునికి ముందస్తు బెయిలా..?.

**మేడిపల్లి, వెలుతురు:** దేశంలోనె సంచలనం సృష్టించిన మేడిపల్లి లాంగ్ డ్రైవ్ కారు యజమాన్యం అరాచకాల కేసు కథ ఎమయ్యింది..? .. బాదితులు కేసు వాపస్ తీసుకున్నారా..?. మరలా వారిని భయపెట్టారా..?, మబ్యపెట్టారా..?, వారు సేఫ్ గానె ఉన్నారా..?, ప్రధాన నిందుతునికి కోర్టు ముందస్తు బేయిల్ మంజూరు చేసిందా..? కేసు వెనుక అసలు కథ ఎమిటి , గత నెలలో మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిదిలో గల లాంగ్ డ్రైవ్ కారు యాజమాన్యం తమ సంస్థలో పనిచేసిన సిబ్బందిని బందించి చిత్రహింసలు పెట్టారని బాదితులు పోలీసుల ముందు మీడియా ముందు వాపోయారు, మేడిపల్లి పోలీసులు యాజమాన్యం మరియు నిందుతుల పై కేసు కూడా నమేదు చెసారు, ప్రధాన నిందితుని పై ఎస్సి ఎస్టి కేసుకూడ నమోదు అయ్యింది.

అందరూ పరారిలో ఉండగా నిందుతులలో కోందరిని పోలీసులు అరెస్ట్ కూడా చెసారు,కాని విశ్వాసనీయ సమాచారం మెరకు ప్రధాన నిందుతుడు దోరకలేదని, అతనికి ముందస్తు బేయిలు మంజూరు అయ్యిందని, బాదితులు కోర్టులో కేసు వాపస్ తీసుకుంటామని తెలిపారని తెలిసింది, లాంగ్ డ్రైవ్ కారు యాజమాన్యం గతంలో కూడ ఇలాంటి అరాచకాలకు పాల్పడ్డారనీ ఇలాంటి వారిపై చట్టం ఎవిదమైన చర్యలు తీసుకుంటుందో వేచిచూడాలి.

## ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి

### ప్రచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి

### నిఘా బృందాలకు అదనపు కలెక్టర్ దిశానిర్దేశం

**రంగారెడ్డి జిల్లా, (వెలుతురు):** ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. రానున్న పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర నిఘా బృందాల అధికారులకు బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఆయా పార్టీలు, అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల్లో నిఘా బృందాలు సమర్ధవంతంగా, నిబద్ధతతో తమ బాధ్యత నిర్వహించాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా



పాటించాలని, అన్ని పార్టీలు, అభ్యర్థుల పట్ల నిబంధనలకు అనుగుణంగా సమదృష్టితో వ్యవహరించాలన్నారు. తమ పట్ల వివక్షను ప్రదర్శించారనే ఫిర్యాదులు రాకుండా పక్కాగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలకు గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. నిఘా బృందాల దృష్టిని మళ్లించేందుకు పలువురు చేసే తప్పుడు ఫిర్యాదుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని, అలాంటి వాటిపై తగిన చర్యలు చేపట్టాలని అన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళిపై నిఘా బృందాలు అనునిత్యం 24 గంటలు నిఘా ఉంచాలని, ఈ మేరకు పూర్తి స్థాయిలో బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. స్టాటిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ తదితర బృందాలకు సమకూర్చిన వాహనాలకు అత్యాధునిక సాంకేతికతతో కూడిన పీ.టీ.జీ కెమెరాలను ఏర్పాటు చేయిస్తున్నామని తెలిపారు. వీటి ద్వారా నిఘా బృందాల పనితీరును కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించడం జరుగుతుందని, నిబంధనలకు అనుగుణంగా సమర్ధవంతంగా విధులు నిర్వహిం చాలని అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సూచించారు. ముఖ్యంగా తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, నగదును జప్తు చేసిన సందర్భాలలో తగు రీతిలో పంచనామా నిర్వహించి తప్పనిసరిగా రశీదులు అందించాలని ఆదేశించారు.



అంతేకాకుండా తగిన ఆధారాలను చూపించి నగదును విడిపించుకునే వెసులుబాటు ఉంది అనే విషయాన్ని వివరించాలని అన్నారు. ఆయా పార్టీలు, అభ్యర్థుల ఎన్నికల వ్యయాన్ని ఎలక్షన్ కమిషన్ జారీ చేసిన రేట్ కార్డును అనుసరిస్తూ లెక్కింపు చేయాలన్నారు.

ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరు అంకితభావంతో కృషి చేయాలని, ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.

ఈ శిక్షణ తరగతుల్లో డిఆర్ఓ సంగీత, ఎన్నికల వ్యయం నోడల్ అధికారి వెంకట్ రెడ్డి, ఎం.సి.సి నోడల్ అధికారి సిపిఓ సౌమ్య, సంబంధిత టీమ్ సభ్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రెండు కారిడార్లలో ఢిల్లీ మెట్రో విస్తరణ

### కేంద్ర కేబినేట్ ఆమోదం

**న్యూఢిల్లీ,మార్చి13(వెలుతురు):** కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ఢిల్లీ మెట్రో విస్తరణకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. రెండు కొత్త మెట్రో కారిడార్లకు ఆమోదం తెలిపినట్టు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ఇందుకోసం కేంద్రం రూ. 8400 కోట్లు కేటాయించనున్నట్టు తెలిపారు. లజ్‌పత్ నగర్ నుంచి సాకేత్ ఉ బ్లాక్ వరకూ మొత్తం 8.4 కిలోమీటర్ల మేర ఈ కారిడార్‌లను నిర్మించనున్నట్టు స్పష్టం చేశారు. ఈ కారిడార్‌లలో మొత్తం 8 స్టేషన్‌లుంటాయని వివరించారు. కేంద్ర కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయం తీసుకున్నాం. కొత్తగా రెండు మెట్రో కారిడార్ల నిర్మాణానికి కేబినెట్ ఆమోదం తెలిపింది.

ఇందుకోసం ప్రభుత్వం రూ.8,400 కోట్లు కేటాయిస్తాం. లజ్‌పత్ నగర్ నుంచి సాకేత్ ఉ బ్లాక్ వరకూ 8.4 కిలోమీటర్ల మేర ఓ కారిడార్ నిర్మించనున్నాం. ఈ కారిడార్‌లో 8 స్టేషన్‌లుంటాయి. ఇక రెండో కారిడార్ ఇందర్‌లోక్ నుంచి ఇంద్రప్రస్థ వరకూ 12.4 కిలోమీటర్ల మేర మెట్రో లైన్ నిర్మాణం చేపట్టనున్నాం. 2029 మార్చి నాటికి ఈ కారిడార్ల నిర్మాణం పూర్తవుతుంది.




Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at **SRI SHANTHI PUBLICCATIONS** H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. **EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609.** Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com